భావపురి

కళాభారతి

భువనవిజయము

కవిసమ్మేళనము

పరీధావి

మధురసంక్రాన్తి



1973

జనవరి 14

ఆస్థానసంఘము

శ్రీ

భావదేవ స్తుతి




శ్రీ భావదేవ మభయప్రద బద్ధహస్తం
శంఖాంబుజోరు మణిరోజ్జ్వల తీక్ష్ణ చక్రం
సోమ ప్రకాశజలజం కటిమధ్యపాణిం
వందే రమా వసుమతీ సహితం సురేశమ్.

— "గౌతమ స్తోత్రములు"

కళాభారతి

[కవి సమ్మేళన భువనవిజయ సారస్వత సంచిక]







ప్రచురణ:


ఆహ్వాన సంఘము

భావపురి

1973

ప్రతులు: 500

ముద్రణ:
శ్రీ లక్ష్మీప్రెస్, బాపట్ల.



కార్యనిర్వాహకవర్గము - కార్యకర్తలు

ప సి డి క ల

—: ఆ హ్వా న స ం ఘ ము :—

అగజాననపద్మార్కం గజాననమహర్నిశం
అనేకదం తం భక్తానాం ఏకదంతముపాస్మహే.

సాహిత్య పరిమళాలు ఘుమాయించని యే సామ్రాజ్యానికయినా చరిత్రలో తగినస్థానం సిద్ధించదు "మంచి కవిత్వం – అబ్బితే మహాసామ్రాజ్య పరిపాలనాధికారంతో పనియేమిటని" – ఒక సంస్కృతపు సామెతగూడా వున్నది.

సారస్వతాన్ని నిర్లక్ష్యంజేసిన జాతి – వాసనలేని కుసుమం మాదిరి రసజ్ఞుల అభిమాన పీఠాన్ని అధిష్ఠించలేక పోవడం తథ్యం.

ఆ దృష్టిని పరమలక్ష్యంగా సంభావించిన ప్రభువులు; వారి పాలనలో బంగారాన్నే పండించారు. పరమానంద మకరందాన్నే నిండించారు.

సారస్వత కల్పవృక్షాల క్రింద సామ్రాజ్య లక్ష్మికి మేలినీడలు కలుగజేసిన చక్రవర్తులలో శ్రీకృష్ణదేవరాయలవారి కాలాన్ని స్వర్ణయుగంగానే సహృదయులు సంస్తుతించారు.

ఆంధ్ర కవితాశారద ప్రబంధ సౌవర్ణ సౌధ ప్రాంగణంలో సానురాగంగా అడుగు బెట్టిందీ యుగంలోనే.

ప్రభుహస్తం భారతీమూర్తుల పాదపంకేరుహాలకు స్వయంగా పసిడిగండ పెండేరాలు తొడిగిందీ సమయంలోనే.

సారస్వతారాధకులధిష్ఠించిన ముత్యాల పల్లకీలు సామ్రాట్టుల భుజముల పై విజయయాత్ర సాగించిందీ తరుణంలోనే.

అన్ని విధాల ఆంధ్ర సరస్వతి నవనవోన్మేషస్థితి నందుకొన్న వేళ – అది. సంగీతం, సాహిత్యం; శిల్పం; చిత్రరచన – దివ్యలావణ్యాన్ని పులుముకొని – నవ్యనాట్య విన్యాసాలనారంభించి – భవ్యవైభవోద్ధతిని పుంజుకొన్న పుణ్యముహూర్తమది.

గుర్తుకు దెచ్చుకొంటే గుండెలు గుబగుబపొంగే ఘట్టాలవి. సర్వదా సంస్మరిస్తూ - జాతి సముత్తేజాన్ని పుణికి పుచ్చుకొనడానికి అవకాశాన్ని ఘటించే అంశాలవి.

సుదీర్ఘసారస్వత చరిత్రలో - మరపునకురాని ఘట్టాలవి.

సహృదయ రసజ్ఞలోకం సర్వదాపులకిత హృదయాలతో సంకీర్తనం చేయదగిన సన్నివేశాలవి.

జాతి భద్రపరచుకొని - మనోమందిరాలలో - సుందర దృశ్యాలు సృష్టించుకొనడానికి వీలయిన యీ రాయల పరిపాలనాకాలాన్ని - వైభవాన్ని - ప్రతిబింబించే అపూర్వ సారస్వత సదస్సు "భువనవిజయ సభ".

అష్ట దిగ్గజకవుల నాదరించి-అమృతతుల్యములైన-ఆంధ్ర సారస్వతపు విందులు అందించి - తాను కవియై; కవిరాజై - రాజకవియై - రాష్ట్ర లక్ష్మీప్రాంగణమున మంగళ తోరణాలు గట్టిన మహాప్రభువు శ్రీకృష్ణదేవరాయలు.

ఆ భువనవిజయ మహాసభా సంరంభాన్ని - ఛాయాచిత్రందీసి - వన్నెలు చిన్నెలుదిద్ది - వర్తమానకాల ప్రజావళిని విజయనగర సామ్రాజ్యకాలానికి - తీసుకొని వెళ్ళి ఆనందింపజేయగల - "భువనవిజయము" అనే వినూతన సారస్వత ప్రక్రియను సృష్టించి తెలుగునేల నాలుగుచెరగుల - శతాధిక ప్రయోగములద్వారా - సారస్వతాభిరుచిని - పెంపొందించిన మహాగౌరవము దర్శనాచార్యులయిన జమ్ములమడక మాధవరామశర్మ గారికి దక్కింది -

శ్రీ శర్మగారు సాగించిన యీ వినూతన సారస్వత వ్యవసాయం - అద్భుతంగా ఆంధ్రవాఙ్మయాభిరుచిని గలిగించే భవ్యదివ్యసస్యాన్ని పండించింది.

ఈ వార్తలు చాలా కాలంనుండి వింటున్నాము. కలలు గంటున్నాము -

తెలుగునాట; సకల విధములైన మహోద్యమాలకు మూలంగా నిలిచి శైవ భక్తినీ; కళాత్మక దివ్యాసక్తినీ; ప్రజల గుండెలలో పండించిన బాపట్లలో యీ వినూతన సారస్వత ప్రక్రియా సౌరభాలు గుబాళించకపోయెనే! అని అనుకుంటూ ఉండేవాళ్ళం.

అనేకరమ్య ప్రయత్నాలకు ఆలంబనంగా నిలిచిన బాపట్ల పట్టణ రసజ్ఞసహృదయ మండలి మా సంకల్పాన్ని సమర్థించింది. మా గుండెలకు బలిమిని పెంచింది. సారస్వత ప్రజ్ఞకలవారు మాత్రమేకాక సారస్వతాభిమానదృష్టి కలవారు నైతం ఎందరో! మా

ఆలోచనను అభినందించారు. ఆచరణలో ఫలప్రదం గావించి యీ కృషిని జయప్రదం గావింపగలమని వాగ్దానం గావించారు.

అభిజ్ఞులు; ప్రాజ్ఞులు; విజ్ఞులు; రసజ్ఞులు, మాన్యులు, సామాన్యులు, అసామాన్యులు - అందరు మాకు కొండంత అండగా నిలిచారు. మా ఊహా మధుర స్వరూపాన్ని - మకర సంక్రాన్తికి మలచుకోవాలని - మహ్మానందడోలికలలో - ఆ మహత్తర పర్వసమయాన - ఓలలాడించాలని - ఆశించాము.

"భువనవిజయ" - సదస్సునకు స్రష్టలు - మహాద్రష్టలు - అయిన శ్రీ మాధవ రామశర్మగారు మా ఆశయాన్ని మధురాశయంగా మార్చి మాకు మహనీయ ప్రమోదాన్ని కూర్చగలమని - వివరించి మమ్ము దీవించారు.

అష్టదిగ్గజ కవులంతా - మా అభ్యర్థనను - సహృదయులై - సరసహృదయంతో - సాహిత్యమయ హృదయంతో సమ్మతించి సంతోషపరచారు.

మధుర సంక్రాన్తి నాటి ఉదయం - కవి సమ్మేళనం - సాయం సమయాన "భువనవిజయ సభ" - నిర్వహణం జరపాలని సంకల్పించాము.

విజయనగర సామ్రాజ్యపు ఠీవికి దీటుగా కళా ప్రౌఢితో కనులను జిగేలుమనిపించే శోభతో "భువనవిజయ" - సభ సిద్ధమైంది. మా ఆహ్వానాన్ని అందుకొని - ఆంధ్రుల జయపతాక వెలయించిన సారస్వత కాంతులను తిలకించాలనే సముత్సుకతతో - సభ్యప్రపంచం నిండుమోదంతో విచ్చేసింది. నేడు మా పసిడి కల పండింది.

——

సంసార విషవృక్షస్య
ద్వేఫలే హ్యమృతోపమే
కావ్యామృత రసాస్వాదః
సజ్జనైః సహసంగతిః

మధుర కవితా విభవుడగు ధూర్జటి కావ్యరస స్ఫూర్తితో; సూరనార్యుని సూక్తి వైచిత్రితో; రామరాజ భూషణుని శ్లేష వాగ్భూషణ సంభాషణలతో; మల్లనార్యుని మంద హాస ఆసుధారాసరస కవితావైభవముతో; రామభద్రుని రామాభ్యుదయ కావ్య నిర్మాణ భద్ర వాక్యములతో; రామకథామృతమును చూరగొని అజరామరమైన కీర్తినార్జించి, భక్తి రసపరివాహమ్మున కేతమెత్తిన సాధ్వీమ తల్లి 'మొల్ల' రామాయణ గానసుధాల హారిందేలిన నాటి భువన విజయము, ఆంధ్ర రసజ్ఞ హృదయ కళాక్షేత్రముల నమృతంపు నోములపంటయై మురువు హరువుల సంతరించుకొని సఫలీకృతమై వెలసినది.

అమరేంద్ర లోకమున రంభాద్యప్సరో గణసేవితుడగు శ్రీకృష్ణ భూకాంతుడు, ఆంధ్రసీమకు విచ్చేసి, దర్శనమిచ్చి, సాహిత్యసామ్రాజ్య పీఠమున మమ్మలరించినందులకు వారికి మా నిరంతర హృదయ పూర్వకాభినందనము లర్పించుచున్నాను.

ఎడనెడ వినబడు ప్రేక్షక జనకరతాళధ్వనులు మిన్నుముట్ట అష్టదిగ్గజకవి సన్మానమును రాజబంధువు సూచింప విజయనగరపురాధీశ్వరుడగు శ్రీకృష్ణ ప్రభువు కనుసన్న అప్పాజీ నిర్వహించెను.

సమయాతీతమును మైమరచి, శ్రీకృష్ణ ప్రాజ్యసాహిత్య సామ్రాజ్య పీఠి చంచజ్జయ కన్యను తిలకించు భావపురీ జన సందోహము, నాటి విజయనగర ఆంధ్రజన సరస కవితా గోష్ఠిందేలి రసపారవశ్యమున నోలలాడిరి.

" యత్నే కృతే యదిన సిధ్యతి కోఽత్ర దోషః "

అన్నాడు మహాకవి కాళిదాసు. ఆ మహాకవిసూక్తివైభవమునకు మన మొల్లఋమును పరిణామముల నర్పింతము.

"సర్వేజనా స్సుఖినోభవంతు"

కోటంరాజు సత్యనారాయణశర్మ,
కార్యదర్శి

— o —

కవిసమ్మేళనము

14 - 1 - 1973 ఉదయము

పాల్గొన్న కవులు

సభాధ్యక్షులు :

'తెనుఁగులెంక' శ్రీ తుమ్మల సీతారామమూర్తి

* *

శ్రీమతి దేశిరాజు భారతీదేవి

శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ

శ్రీ చంద్రమౌళి లక్ష్మీనరసింహారావు

శ్రీ మంతెన సుబ్బరాజు

శ్రీ పాంచాలి

డా॥ కొల్లపాటి గంగాధరరావు

శ్రీ జ్వాలా శాస్త్రి

శ్రీ అవ్వారి

శ్రీ కోటంరాజు సత్యనారాయణశర్మ

శ్రీ మువ్వల కామేశ్వరరావు

శ్రీ నాగదీపక్

శ్రీ నెమ్మాని సీతారామయ్య

శ్రీ కె. వి. సత్యనారాయణాచార్యులు

శ్రీ కొండముది వేంకటాచలపతిరావు

శ్రీ కారుమంచి కృష్ణమూర్తి

శ్రీమాన్ కొ. ఇ. తిరువేంకట రామానుజాచార్యులు

శ్రీ జి. సాంబశివరావు

కవిసమ్మేళనము



కవులు - కార్యకర్తలు

ఆంధ్రాభ్యుదయము

శా॥ ఆ చాళుక్య నృపాలరత్నముల వియ్యంబంది శ్రీ కాకతి
క్ష్మాచక్రేశులలాలనల్ వడసి, కృష్ణప్రాజ్య సామ్రాజ్య వీ
థీచంచజ్జయ కన్యతో సరసగోష్ఠిన్ బ్రొద్దుపోఁబుచ్చు నీ
ప్రాచీనాభ్యుదయమ్ము నెన్నెదముగర్వస్ఫూర్తి తల్లీ! సుతుల్

శా॥ ఆశల్ కౌతుకపూర్ణచంద్రికలు పూయన్, దుర్దినాచ్ఛాదమా
కాశమ్మున్ విడిపోవ, నూతన కళోత్కర్షాప్తిమై మాతృపూ
జాశోభల్ దయివారు నీ శుభదినోత్సాహంబు నీక్షించి, నీ
యాశీర్వాదము లిమ్ము పుత్రకులకంబా! యాంధ్రదేవీమణీ!!

(రాయప్రోలు – 'ఆంధ్రావళి' నుండి)

మనుచరిత్రమునఁ బెద్దన పోతపోసిన
  కృష్ణ రాయనిల సత్కీర్తి సగము
ముక్కుతిమ్మన తెల్గు భూఖండమున నాటు
  పారిజాతమహీజ పరిమళంబు

పరరాజపుత్ర కంబము పొంతనిలిపిన
  మగనిపేరిట సుధామల సరస్సు
ఆంధ్రభోజుని కరంబభ్యుద్ధరింపగా
  గులికినవ్విన్న రౌంటి తెలుఁగువాణి

కాలధూర్తాంగనా వక్త్ర గహ్వరమున
నణగిపోవునె! భువనముప్ప్రలితమైన
వార్తకంబును, మరణ మెప్పటికి లేదు
ఆంధ్రరాజుల లీలా విహారములకు.

(జి. జాషువ)

ఆచక్రవాళంబు నాంధ్ర జాతియశము
　　　మధురసౌరభ్యముల్ మలయుగాత
నిగుడెక్క నేల నాలుగు చెఱంగులయందుఁ
　　　వెలుఁగు రాచఱికంబు వెలయుఁగాత
లక్ష్మీ సరస్వతీలలనా నివాసమై
　　　యాంధ్రదేశమ్ము పేరందుఁగాత
విశ్వమోహన కళావీథియై త్రైలింగ
　　　శిల్ప విన్యాసంబు చెలఁగుఁగాత
రసికలోకమ్మునకు విందులొసగి పొసఁగి
దేశకవితాలతాంగి వర్ధిల్లుఁగాత
తెనుఁగుజనయిత్రి పచ్చతోరణముతోడ
నిత్యకళ్యాణరాణియై నెగడుఁగాత!

(తుమ్మల – ‘రాష్ట్రగానము’ నుండి)

కమ్రనివాస బలా ఘన
సౌమ్యమనది రక్తి భక్తి జోడించి తదీ
యమ్మగు నైపుణి వడయుఁడు
సమ్మానము లందుకొనుఁడు సభలన్ దెనుఁగుల్!

(తుమ్మల – పైరపంట నుండి)

కవిసమ్మేళనము



అధ్యక్షులు:-

'తెనుఁగులెంక' శ్రీ తుమ్మల సీతారామమూర్తి గారు

పరీధావి సంక్రాంతి కవిసమ్మేళనము

బాపట్ల (14-1-1973)

అధ్యక్షులు

శ్రీ తుమ్మల సీతారామమూర్తిగారి

అభిభాషణము

బ్రహ్మానందమునకు సబ్రహ్మచారి యనదగినది సాహిత్యానందము. రమణీయమైన వర్ణనచేతను, ఉదాత్తమైన సందేశముచేతను, శుచితాబంధురమైన పద ప్రయోగముచేతను సాహిత్యము శ్రోతలను రంజించి యితరచింతాదూరులను గావించును. ఆదికవి వాల్మీకిమహర్షి తన రామాయణమున

నాహం జానామి కేయూరే
నాహం జానామి కుండలే
నూపురే త్వభిజానామి
నిత్యం పాదాభివందనాత్

అని లక్ష్మణునిచే పలికించెను. శ్రీరాముఁడితనిముంగడ సీతాదేవినగల నునిచి "సోదరా! యీనగలు మీవదినెగారి వగు నందునా" యన్నపుడు లక్ష్మణుఁడు "అన్నా యీనంది కడియముల నే నెఱుఁగను. ఈకమ్మల నే నెఱుఁగను. కాని అనుదినమును వదినెగారి పాదములకు నమస్కరించుటవలన ఆమె అందియలనుమాత్రము లెస్సగా గుర్తించు చున్నాను." అనెను.

అహో! లోకోత్తరమగు కవిత. భారతీయసంస్కృతికి దర్పణ మనఁదగిన కవిత. మఱఁది యగువాఁడు వదినెపట్ల నెట్లు మెలఁగవలయునో చెప్పకచెప్పుచున్న కవిత. సందేశాది సకలగుణములతో నిండినకవిత. పండినకవిత. రసజ్ఞులయాత్మలకు పారవశ్యము నొదవించుకవిత. ఇట్టికవితచేఁ గల్గునానందమే బ్రహ్మానందమునకు సబ్రహ్మచారి.

మధురాతిమధురమగు నేఁటి సంక్రాంతిపర్వమున భావపురవాస్తవ్యులు కవి సమ్మేళనము నేర్పఱుచుట సముచిత మయ్యు విస్మయావహము.

ఓమ్

అమ్మ

మకర సంక్రాంతి

శ్రీమతి దేశిరాజు భారతీదేవి

సరిక్రొత్తముగ్గుల సౌభాగ్యమింటింట
తులకించి పలువిధంబుల జెలంగ
బాలబాలికలు సంబరమున నాటల
పాటల బొమ్మలపైకి దీయ
బీదసాదలును ప్రసాదంబు కొదలేక
కడుపార దినగల్గు కాంక్షసేయ
వడివడిగా కూలిపడుచులు కొడవళ్ల
చేబూనినడచుచు చేలకరుగ
పడినకష్టములకు తగుఫలముచేరె
నంచు, కర్షకబృందంబు హర్షమంద
జగమువడకించు చలికిక స్వస్తిదెలుప
కడగి యేతెంచె మకర సంక్రాంతి దినము.

౨

బలియుండే బలిచక్రవర్తి తనపూర్వ ప్రాజ్యరాజ్యావనీ
తలముంజూడగవచ్చు నంచతనికిన్ సత్సాంప్రదాయస్థితుల్
వెలయన్ స్వాగతమిచ్చు నాతురతమై వీధుల్గృహంబుల్ పసుల్
కలయన్ భూరి యలంకృతుల్ నెఱపగా గాంక్షింతురీ యుర్విలో.

3

గోవుల వృషభాల కొమ్ములకుంకుమ
పసుపునురాచి పెంపెసగు వారు
కూతులనల్లుర ప్రీతిమై రావించి
వెలగల వస్త్రముల్ బెట్టువారు

సంక్రాంతి పురుషుని సద్భక్తి సేవించి
చెలగిని వేదన జేయువారు
భోగిమంటల వేసి పొంగళ్లు భుజియించి
కోడిపందెంబుల గూర్చువారు

తత్తదనుకూలమగు వేడ్కలత్తమిల్ల
జానపదులెల్ల మురియుచు సంబరముల
పండుగలలోన బొమ్మలపండు వధిక
మనుచు నుత్సాహమున మోదమందుచుంద్రు.

౪

పెట్టెలలోనబూజుపడి పెంపరి నిల్చిన మట్టిబొమ్మల
ట్టిట్టు పెకల్చి దీసి రజమింతయు నూడిచి, వానిసోయగం
బుట్టిపడంగజేసి లలితోన్నత పీఠములంద మర్చుచున్
పట్టెదరారతుల్ సతులు, పల్లెము లన్నవ దీపకాంతులన్.

౫

ఆసన్న మరణులైనట్టి వృద్ధులు తమి
నెద్దాని రాకవీక్షించుచుంద్రు
బహు విధరుజలచే బాధనందెడు రోగు
లారోగ్యమునకెద్ది యాససేతు
రన్నవస్త్రములకై యలమట పడువార
లేపండుగకు నుత్సహించుచుంద్రు
ఆబాల గోపాల మందరు తమకోర్కె
లీడేరెనని మదినెంతురెపుడు

నట్టి సకలప్రమోదాల నడరజేయు
పుణ్యాసంక్రాంతమైన సంక్రాంతికంటె
గౌరవముగాంచు పండువుగలదె యెందు?
నట్టిసంక్రాంతి పండువు నభినుతింతు.

—

ఆవేదన

కనుపర్తి వరలక్ష్మమ్మ

సాధుభావంబు ప్రజలలో సన్నగిలియె
భేదభావాళి - ప్రజలలో - పెచ్చరిల్లె
దుష్టదౌర్జన్య - మార్గంబు - లిష్టమయ్యె
అణచుటెట్టులు ద్వేషంబులడగుటెట్లు ?

౨

బడులుబందయ్యె చదువులునుడిగిపోయె
యానసౌకర్యములుగూడ నాగిపోయె
రాకపోకలు సేయంగరానివయ్యె
ఏమిచేయంగవలయునో! యెఱుకపడదు.

తెనుగునేలను జన్మించి తెలుగుభాష
మాటలాడెడివారెల్ల మదినితలప
తెలుగువారేల కాకుంద్రా! తెలియరాదె
యెదనుమెదలెడి ద్వేషంబు లెడకుద్రోచి.

౩

ఆంధ్రమన్నను తెలుగన్న నరసిచూడ
ఒక్కటే యర్థమగుగాదె నిక్కమరయ !
నీరమన్నను జలమన్న వేరెయగునె?
రెండుపేరులు నీటికే యుండినంత.

౪

ఆంధ్రశబ్దము ప్రౌఢమైయలరియుంట
నాంధ్రశబ్దంపువాడుక యధికమయ్యె
అంతమాత్రంబుచేతనే యడగునోటు ?
తియ్యనైన తెలుగునుడి తీయదనము.

మాటలాడుచునుండెడి మాటలొకటి
చదువుకొనుచునుండెడి చదువులొకటి
వ్రాయుచుండెడి యక్షరవ్రాత మొకటి
చేనగలదు భేదం బాంధ్ర తెలుగులందు ?

౮

అన్యప్రాంతాలవసియించు నాంధ్రులెల్ల
తెలుగుసమితుల నెలకొల్పి యెలమిమీద
ఐకమత్యంబుతోడను నలరుచుండ
భేదములు తెల్గునాటను పెంచనగునె ?

౯

మూసినదిపొంగి వరదలముంచునాడు
అలరజాకార్ల క్రూరతనలచునాడు
తీరప్రాంతానగద తాము చేరినారు ?
నాటిసాయంబుమరచుట న్యాయమగునె ?

౯

పొఱపులనునవి మొదలలోపుట్టెనేని ?
తోడతోడనే పూర్తిగాత్రుంచకున్న
పెరిగిపోవునుసుమి మనమెఱుగకుండ
మొక్కమానైన లొంగునే యెక్కడైన ?

౧౦

ఆంధ్ర తెలగాణ భేదంబులన్ని యెడల
అంతకంతకు ప్రబలమైయలచుచుంట
ఇప్పరీధావి వత్సరంబింతకంటె
సంతసంబీనిదయ్యె సంక్రాంతిమనకు.

—o—

మధుర సంక్రాంతి

శ్రీ చంద్రమౌళి లక్ష్మీనరసింహారావు

నెలపట్టినంతనే నెలతలందఱుకూడ
వేకువనే లేచి వేడ్కమీర
సౌధంబులకుముందు సమ్మార్జనల్ జేసి
కలయంపిజల్లుచు చలిభరించి
రమణీయముగ క్రొత్తరంగవల్లులదిద్ది
అతివలందఱుకూడ హర్షమెసగ
గోమయోపేతమా గొబ్బిళులంబెట్టి
గుమ్మడిపూవులన్ గూర్చుచుండ
బంతిచేమంతులందాల్చి భాగ్యలక్ష్మి
కళలు తళుక్రొత్తరేకులు కదలబార
వాడవాడలదిరిగి రయ్యార మొలుక
మధురసంక్రాంతి జనుదెంచెమనలగావ.

హరిరంగాయని అక్షయపాత్రతో
హరిదాసు పారవశ్యానపాడ
చంకజోలెనుదాల్చి శంఖమూదుచువచ్చి
శంకరా! మహాదేవ! శంభోయనుచు
గణగణగణయంచు గంటవాయించుచు
లింగా! హరా! యన జంగమయ్య
గంగిరెద్దులదెచ్చి ఘనముగానాడించి
సన్నాయిపాడగా చాలసేపు.
భోగిమంటలు తిలకించుబుద్ధివొడమ
ఊరివారెల్లజేరిరి ఉత్సుకతను
పిన్నపెద్దలు పురుషులు ప్రియమెసంగ
కాచుకొనినంత చలిదీరెకాపులకును.

పంటధాన్యంబెల్ల యింటింటికిఁ జేర
పాతరల్ పురులెన్నొ పరిఢవిల్లె
ఆంద్రతోఁగూడిన అల్లుంద్రు చనుదెంచె
అత్తవారింట్లకు క్రొత్తవారు
పచ్చనితోరణాల్ భాసురంబుగగట్టి
అభ్యంగనంబుల నాచరించి
క్రొత్తబట్టలుగట్టి గొప్పగాబల్కుచు
తృప్తిగాభుజియింప నాప్తులెల్ల.
పేరిమదలిరార బిడ్డలపీడదొలగి
ఆయురైశ్వర్యములతోడ నతిశయిల్ల
రేగుపండ్లనుదెప్పించి భోగిరాజు
తలలబోసిరి తల్లులు తనవిదీర.

అబలలందఱుగూడి యుప్పుడేనిలబెట్టి
సంక్రాంతిపురుషుని సన్నుతించి
శుభ్రంబుగాదుల్పి చుట్టుబొమ్మలబెట్టి
పాటలన్ బాడుచు పడతులెల్ల
ముదముతోఁ పూజించి ముత్తైదువులబిల్చి
పండ్లుతాంబూలాలు పెంచిపెట్టి
కర్పూరహారతుల్ కలకంఠులిచ్చుచు
గంధధూపములిచ్చి గణుతికెక్క
పప్పుకూరలు భక్ష్యముల్ పాయసంబు
పానకంబును వడపప్పు పనసతొనలు
అర్పణంబులుజేసిరి అతులభక్తి
నారికేళంబులఁకూడ నారులెల్ల.

౨

పౌష్యమాసంబులో శుక్లపక్షమందు
దిశలు వెలుగొందునట్లుగా దశమి తిథిని
మందవారపురోజున మాపుజాము
భరణినక్షత్ర చాతుర్థపాదమందు.

దాశరథి

సుకరమహామాకెప్డు మకరరాశియటంచు
సూర్యుండుజేరగా శుభములొసగ
పాతాళముననున్న బలివదాన్యుడువచ్చె
బాపురేనేడు నాభాగ్యమంచు
పుణ్యకార్యంబులన్ పూనిచేయగనెంచి
తొందరపడసాగె ముందెజనులు
ఉత్తమంబైనది ఉత్తరాయణమాట
పితరులకెంతయో ప్రీతికరము.

కాన వంశాభివృద్ధినిగాంచగోరి
తనరబూడిద గుమ్మడిదానములను
పుణ్యలోకాలప్రాప్తులు ధన్యులగుదు
రనుచు నర్పింతురిసుతులెల్ల రర్థులకును.

౨

మూడురోజులతదుపరి ముఖ్యమనుచు
మేళతాళంబులెన్నియో లీలమ్రోగ
పేరటాండ్రెల్లరును జేరి వెంటరాగ
ఓలలాడింత్రు బొమ్మలవారియందు.

లక్ష్మీం తనోతి మకరోదిత భాస్కరోఽయ
మాస్థీం చిరాత్సహజశౌర్య పరాక్రమాఢ్యామ్ ।
అద్యోత్తరాయణపథి చాక్రమణ ప్రవృత్తా
మత్యస్త శాస్త్ర రుచిరస్మిత వీక్షణైస్సః ॥

శ్రీమాన్ కో. ఇ. తిరువేంకట రామానుజాచార్యులు

సప్తార్జని

శ్రీ మంతెన సుబ్బరాజు

సతతసేవాపరిశ్రమ వ్రతముదాల్చి
సుప్రభాతమ్మునకుతోడు జోడనంగ
తట్ట, చీపిరి, చంకనబెట్టి తల్లి !
దొడ్డిగుమ్మముకడ మాకుదోచెదీవు.

౨

సూర్యకిరణప్రభావ విస్ఫూర్తివలన
అంధకారంబుతొలగిన యట్లుదేవి
భవదుదారకరకమల స్పర్శమహిమ
పుడమిమాలిన్యరహితమై పొలుపుమీరు.

3

తనదుపసిబిడ్డల మలమూత్రములనెత్తి
పూతచరితయయ్యె ప్రజకుమాతృదేవి
సర్వజనులకు తత్పరిచర్యజేయు
నీకుపోలికయెవ్వరు లోకమాత!

౪

భూభవన వస్తువాహన భూషణాది.
భాగ్యభోగములందు వైరాగ్యమొంది
లోకకల్యాణమునకయి పాకీవృత్తి
స్వీకరించుట అమ్మరో! నీకెచెల్లె.

౫

ప్రవిమలరత్నంబు పంకసంకలితమగా
కడలిగర్భమునుండి వెడలినట్లు
విలువకుమేరయగా లలితసువర్ణంబు
కఠినశిలలయందు గలిగినట్లు

హాలాహలముపుట్టినట్టి అచ్చోటనే
అమృతంబు ఉత్పన్నమైనయట్లు
కంటకావృతమైన కారుగుమ్మలనుండి
దివ్యగంధము బయల్ దేరినట్లు

స్వార్థపూరిత మానవసంఘమందు
అవతరింతురు త్వాదృశత్యాగధనులు
మానవీయ పవిత్రసేవానిరతులు
సృష్టిచిత్రమదేమని చెప్పవచ్చు ?

నీదుపరమపావన మహానీయసేవ
కేమి యీనామములిచ్చిన ఋణముదీరు ?
హృదయమునుగోసి తెచ్చితి నిదిగో అంబ!
స్వీకరింపుము దీనినిప్రియమెసంగ.

తొల్లిసదల్ప కిప్పటిపథుల్ నిరసింపక ప్రాతక్రొత్త లం
దుల్లముజేర్చి సవ్యకవితోచిత మార్గములన్ గమించు మా
కొల్లని దేమికద్దు? విపదోజ్జ్వలకావ్య కథానకమ్ము లం
దలరి పాలుగాని కవితాసవమానెద మెలపేశలన్.

కవిబ్రహ్మ ఏటుకూరి

ఏదో ఒకపనిచేసినకారణంగా ఒకడు అధికుడు - మరియొక రకమైన పనిచేస్తున్నాడు కనుక వాడెవడో అధముడు అనేభావం అర్థమైనదికాదు. ''

జగద్గురుబోధలునుండి

సంక్రాంతి

శ్రీ పాంచాలి

తెలవార తెరగట్టి తొలిప్రొద్దుకనరాక
తలబ్రాలుపోసింది తరులమీద
బంతిచేమంతితో మంతనాలాడింది
వింతగా యీనెపై గెంతుతోంది
తలిరాకుమీదుగా తరలింది పొరలింది
విరికన్నె దొన్నెలో విడిదిదీర
వరిమోడు చిగురుపై నలపెత్తివాలింది
మంచిముత్తెపువన్నె మించిపోవ
వన్నెవన్నెలుచిలికితా చెన్నుమీరి
కన్నుపండువసేయు సంక్రాంతినాడు
చిన్నిహేమంతబిందువే యిన్నినేర్వ
కన్నెలాడెడిపండుగ నెన్ననగునె !

౨

భోగిమంటలు వేసి ఆగడాలనుచేసి
ఆంధ్రరాష్ట్రపుమాట అడిగిరనుచు
భోగిపళ్ళనుపోయు పోలికలో నెంచి
తలలరేగులవోలె ధరనురాల్చె
ఆంధ్రతెలుగులిక అంటియుండగలేరు
మారాష్ట్రమంచని మాటపలుక
బంతిచామంతులా ఇంతింతబాలుర
తూటాలతోగొట్టి మాటుపెట్టి
తపనతీరని ప్రభుత తాతన్నుమరచె
ఆంధ్రులిండ్లలో యింకేమిఅందమున్న
ఓ పరీధావి సంక్రాంతి ఓపలేని
చూపుచూడగ వస్తివా నాపసాని.

—o—

మధుర సంక్రాంతి

డా॥ కొత్తపాటి గంగాధరరావు

సమస్యలతోరణంలో
సతమతమౌతున్న ప్రజానీకానికి
శాంతినిచేకూర్చటానికి విచ్చేసిన
ఓ మకర సంక్రాంతీ!

వేకువజామునే
వైతాళిక గీతాన్ని వినిపిస్తున్న హరిదాసుగళము
నీకుపలుకుతున్నది సుస్వాగతం—
ముంగిళ్లలో వేసుకున్న
రంగు రంగుల వల్లికలే
నీకు
మేమువేసిన సింహాసనం

ఆకాశం కురిపిస్తున్న మంచుబిందువులే
మేమునీకు అందిస్తున్న పన్నీటిజల్లులు
మాలోగిలిలో అడుగు పెట్టి
మా బాధల నవతలకు నెట్టి
మాకు ఆనందాన్ని చేకూర్చు
అడుగడుగునా తాండవిస్తున్న
అన్యాయాలనన్నింటినీ హతమార్చు
ఇదే మేము కోరుకునేది
ఈ చిన్నగీతమే
మేమునీకు అర్పించే అక్షరహారతి.

రుధిర సంక్రాంతి

శ్రీ జ్వాలా శాస్త్రి

ఇవియేమి? హిమకణమ్ములు
అవమానితమైన ఆంధ్రి అశ్రుకణమ్ముల్
దివినున్న ఆంధ్రనాయక
ప్రవికంపిత దుఃఖ బాష్ప ప్రశ్నార్థకముల్

గోమయవిరచిత కందుక
సీమారమణీయ దృక్ విశేషమ్ములుగా
నామనసున దోచుటలే
దేమిది? క్షతగాత్ర శకల దేశమ్మగుటన్?

పౌష్యలక్ష్మి నేడు, పౌరుష లక్ష్మియై
మనిసి మనిసి మధ్య మంటలేపి
దహనకాండలోని దౌర్జన్యలీలయై
భోగిమంటయగుచు సాగివచ్చె

౪

ఎన్ని యిడుములబడి యింతయిల్లు నిచ్చి
భావితరముల సౌభాగ్య పథము నెంచి
పదిలపరచితి మనుకొని మదిని తలచి
పెత్తనమ్మును మనపైన పెట్టినారో?

౫

అన్నదమ్ములన్న ఆత్మీయతలు చచ్చి
వెన్నుతట్టి నెట్టివేయునాడు
అన్నపానములలో అసమానతల పెంచి
తరుమునాడు వెళ్ళదన్నునాడు

స్వగృహమ్మునందు స్వాతంత్ర్యమన్నది
లేనినాడు యింకరానినాడు
తెరలుగట్టి మైత్రి తెగద్రెంచు నీనాడు
కనుమ పండుగేమి శాంతినిచ్చు?

౭

ఉమ్మడి జీవనమెట్టుల
సమ్మతమూ స్వేచ్ఛలేని సందర్భమునన్
నమ్మకములేని నేస్తము
వమ్మగునని బసవరాజు వచ్చుచు నరచెన్

అతివాదులు మితవాదులు
చితివాదులు నగుచునిండ్ల చితిపెట్టుకొనన్
గతిమాలి పోయె దేశము
మితిమించిన ఉగ్రవాద మిచ్చునె శాంతిన్

రైళ్లనాపి వేసి బళ్లను బడగొట్టి
పౌరుషమ్ము జూపె బాలుడంత
గొబ్బిళులను ఆడుకొమరిత చేతిలో
తెలుగు టెక్కెమెంతో తెగువనిచ్చె

౧౦

తెలుగువారితలలు తెగిపోయె నెన్నెన్నొ
తెలుగురుధిరమెంతో తెట్టెగట్టె
తిలలతర్పణాలు దివినున్న పితరుల
తనుపగలవె! యిట్టి తరుణమందు.

స్వాగతం ! సంక్రాంతి

శ్రీ అవ్వారి

కొక్కొరో ! కో ! యంచుకూయంగ తొలికోడి
నిద్రమేల్కొనె వేగ నిఖిలజగతి
చలిబాధతొలగింప తెలిమంచు తెరవిచ్చె
భుగభుగల్ వెలయించె భోగిమంట
ముద్దరాలు రచించెముంగిటన్ ముత్యాల
పొంగారుశృంగార రంగవల్లి
కొమరుగాతలలూపె గొబ్బిళ్లపైపూలు
తొంగిచూడగ ద్వారతోరణాలు
పోసిబాలసువాసినుల్ భోగిపండ్లు
నోచుకొనుచుండ బొమ్మలనోముచూడ
ఆప్తిదీవింపరావమ్మ అవనిజనుల
వరద! పరిధావి సర్వసౌభాగ్యలక్ష్మి!

హరిలో హరి ! – యంచు హరిదాసుపాడెలే
దానధర్మగుణాళి తలలనెత్త
గంగిరెద్దాడెలే గడపముంగరనిల్చి
సంపదల్ప్రాప్తింప సముచితముగ
మంగళారావముల్ మదికింపుగామ్రోగె
శుభములెప్పును కల్గసొంపుమీర
కోడిపుంజుచెలంగె కొదమసింగముపోలి
యుక్తివర్ధిల వీరయువతసతము ;
జయమునూచింప జంగము శంఖునాద
జాతికేదారమున సుఖశాంతులనెషి
ధాన్యరాసులు పండంగ తరలిరమ్ము
స్వాగతమ్ము ! సంక్రాంతి ! సుస్వాగతమ్ము !

కలుగ గృహములందు కలకాలమునుకల్మి
జగతి – పేర్మినొందు చందముగను
ప్రజలయందు బల్మి భావాలలోకూర్మి
ఎలమిసింపరమ్మ యిలను నెపుడు.

శాంతిశిఖరముపయి సంతటన్ స్వేచ్ఛమై
జయపతాక మెగుర – జాతిమురియ –
క్రాంతులెల్లతోలగు – భాతిగారావమ్మ !
సంతసముగ మకర సంక్రమణమ !

దక్షిణాయనమ్ము తనవెంటకొనిపోవ
ద్వేషదోషరోష విషయములను –
ఒదవచేయుగాత ! ఉత్తరాయణమిక
సర్వకామ్యదమగు సంక్రమణము ! !

-0—

యంత్రములు వచ్చి మనశక్తి నాహరించె
నింజనులు వచ్చి మనచేవ గుంజుకొనియెఁ
గలిమి పోవచ్చు రావచ్చుఁ గాని మేని
బలిమి పోయిన వచ్చునా? బ్రహ్మకైన.

శ్రీ తుమ్మలవారి 'పైరపంట' నుండి

సంక్రాంతి లక్ష్మి

శ్రీ కోటంరాజు సత్యనారాయణశర్మ

ఉత్తరాయణ పుణ్యమహోదయమ్ము
మకరసంక్రాంతి జనవరిమాసమందు
పదియునాల్గవనాడు తప్పకనువచ్చు
గణితసత్యంబు భారతకవికుమార !

2

కర్షకాళికి పంటకళ్లముల్ నిండంగ
పాడిమొదవులెల్ల పాలుగురియ
శీతలవాయువుల్ భూతలంబునవీవ
నవరాగరక్తిమల్ నాట్యమాడ
"రంగరంగా" యంచుచెంగావి ధరియించి
తాంబూరఁబూని సాతాని వెడల
గొబ్బితట్టుచు తెల్గు బిబ్బోకవతులెల్ల
పలువిధంబులగు ముగ్గులనమర్చ.

నవ్యశోభల నానందనర్తనముల
హాయిపచరించు పుష్యమాసాఖ్యయనగ
మించుహేమంతమునుఁగూడి మంచుతోడ
కదలివచ్చెను మకరసంక్రాంతిలక్ష్మి.

3

భానము చెంగలింప ఋజువర్తననేర నివారివల్లనాం.
ధ్రావని కొల్లగొట్టబడి హైదరబాదున మోసపోయి గో
పావహమైదురంతవి పదంబుధి మున్గినమమ్మహో! పగీ
ధావి విధాయకా! బహువిధాల శుభంబులొసంగి ప్రోవుమా.

ఆలుబిడ్డలమఱచి గృహాలువిడచి
ప్రముఖ గేస్తులు; విద్యార్థి సోదరులును;
దేశసేవల నుపవాసదీక్షగొనిరి
శాంతిఘుటియింపుమమ్మ ! సంక్రాంతిలక్ష్మి !

—o-

పుట్టింటికేగంగ 'బులపాట' పడుసతి
పులికించి వలపింప దలచు మగడు
రానున్నయల్లునికే నూత్నవస్త్రమ్ము
లిష్టమ్ములగునని యెంచుమామ
అనుగు గూతురికి నచ్చిన పిండివంటల
నాలోచనము సల్పునట్టి తల్లి
బావలపొగరు సప్పుడుదింప కొంటెగా
భావించి మురిసెడి బావమరిది.

పొంచివయ్యమ్ము గుండెల భద్రదీప్తి
వెల్లివిరియుచుండగ నేవిధాల
కలలు గనుచున్న స్వర్ణ సంక్రమణభవ్య
పర్వవేళం నానందమూర్తి బాల.

" మురళి " నుండి.

ఈ సంక్రాంతికి...?

శ్రీ మువ్వల కామేశ్వరరావు

ఈ సంక్రాంతికి
ఈ పరీధావి సంక్రాంతికి
ప్రబలింది
పలువిధాల అశాంతి
గాంధీజీ శాస్త్రీజీ
ఆశించిన శాంతి; దాంతి;
గాలించిన గాని మహిని
మచ్చుకైన కనిపించక
మథనపడుతు వచ్చింది
మన ముందర నిలిచింది
నాయకుల కాఠిన్యం
బలిగొనగా జనవాక్యం
సత్యాసత్యముల మధ్య
సతమత మవుతున్న జాతి
నీతినలిగి పోతుంటే
దడ దడమను గుండెతోటి
తడబడతూ వచ్చింది
తత్తరపడి పోతోంది
మృతవీరుల
మాతల హృదయావేదన
దిక్కు మొక్కు లేకుండా
పోయిన పేదల రోదన
గుండెతొలచి వేస్తుంటే
చెరువులైన కనులతోటి
బావురంటు వచ్చింది
భరించలేక పోతోంది

అటు వంటప్పుడు–

ఆ వేదనలూ రోదనలూ
మంగళరవములు కావు
దహనకాండలు; భోగిమంటలూ –
రక్తపు చేరులు; రంగవల్లులూ – కాలేవు.

కాబట్టి–

ఈ సంక్రాంతికి సుఖంగా
వంటకాలు తినగలమా?
క్రొత్త దుస్తులను ధరించి
ప్రశాంతంగా వుండగలమా?

సారపుధర్మమున్ విమలసత్యము పాపముచేత బొంకుచే
పారము పొందలేక చెడబారినదైన యవస్థ - దక్షులె
వ్వారలుపేక్ష సేసిరదివారలచేటగుగాని ధర్మ వి
స్తారకమయ్యు సత్య శుభదాయకమయ్యునదైవ ముండెడున్.

మహాకవి తిక్కన

తెనుగోడా! మొనగాడా!

'శ్రీ నాగ దీపక్'

తెనుగోడా! మొనగాడా॥
కాలసర్పం కాటు వేయనున్నది
కారుచీకటిమాటు చేయనున్నది
లెమ్ము లెమ్ము లేలెమ్ము తెనుగోడా!
        బధిర శాపం తొలగించగ
        రుధిరదీపం వెలగించగ
రమ్ము రారమ్ము మొనగాడా॥

ముద్రష్టపు ముల్కి ముడుపు విదలించగ
మూర్ఖుల కల్కి దడుపు విదలించగ
లెమ్ము లెమ్ము లేలెమ్ము తెనుగోడా!

అమరజీవుల ఆత్మ శాంతించగ
ఆంధ్రరత్నముల ఆశ ఫలియించగ
ఉక్కు కాకానుల వాక్కు వాస్తవం కాగ
నక్కజిత్తుల నాయకుల నాలుకలు ఖండించగ
లెమ్ము లెమ్ము లేలెమ్ము తెనుగోడా!
పోరాటపు ఘనరథాన్ని సాగించగ
ఆరాటపు జనమనోరథాన్ని సాధించగ
రమ్ము రమ్ము రారమ్ము మొనగాడా॥

బధిర శాపం తొలగించగ
రుధిరదీపం వెలిగించగ
ఆంధ్రరాష్ట్రం వెలయించగ
లెమ్ము లెమ్ము లేలెమ్ము తెనుగోడా!
రమ్ము రమ్ము రారమ్ము మొనగాడా॥

సంక్రాంతి

శ్రీ నెమ్మాని సీతారామయ్య

రమణులు తీర్చిన రంగవల్లుల సౌరు
ఆశాలతల భంగి నలరుచుండ
కోమలు లర్పించు కుంకు మంబుల సొంపు
పల్లవ భ్రాంతిని పరిఢవింప
కాంతా సమర్పిత ఘనపుష్ప జాలంబు
లతకుఁ బూచినపూల వితముఁదోప
పడతు లర్పించెడి పసుపుకుంకుమ గొబ్బి
పసిడికాంతులఁ జల్లు పండసంగ
నేత్రపర్వమై కనుపట్టె నేడుమాడు
హృదయసీమల వర్తించి హృద్యరీతి
నిత్యసౌఖ్యదాయినివిగా నేలుమమ్ము।
స్వాగతము నీకు సంక్రాంతి! సాగిరమ్ము!!

౨

పండుగుమ్మడిపండ్ల బంగారు కలశాల
అర్ఘ్యపాద్యాదుల నందఁజేయ
అల్లిబిల్లిగనల్లు వల్లికా విసరమ్ము
ఆసనంబునకునై యమరఁజేయ
క్రొత్త పుప్పొడి నిండు గుమ్మడిపూవులు
గంధపుగిన్నెల కరణిఁజేయ
నీహార కర్పూర నీరాజనంబివ్వ
పచ్చని ఆకుల పళ్లెరముల
ప్రకృతికాంత నీయాగమన ఫలముకోరి
విశ్వప్రాంగణమందున వేచియుండె
పౌష్యసంక్రాంతి కన్నులపండువగుచు
కదలిరావమ్మ సిరులిచ్చుకల్పవల్లి!!

ఆవేదన

శ్రీ కె. వి. సత్యనారాయణాచార్యులు

నందనంలా మురిపిస్తుందనుకొన్న బ్రతుకు
నరకంలా మారిపోతున్నప్పుడు
కన్నులలో దాచుకొన్న కలలన్నీ
కడలి అలలుగా కరిగిపోతున్నప్పుడు
దివ్వెలా వెలుగుతుందనుకొన్న భవిష్యత్తు
తిమిరంలా భయపెడుతున్నప్పుడు
ఊరికే నిలబడలేను !
ఉప్పెనలా విరుచుకుపడలేను ! !

వంచన వేడికి తట్టుకోలేని మంచితనం
మంచులా కరిగిపోతున్నప్పుడు
ఆశించిన అరుణోదయం అలముకొన్న చీకట్లకు జంకి
అంతర్ధానమౌతున్నప్పుడు
గువ్వలా ఎగురుతుందనుకొన్న స్వేచ్ఛ
గూటిలోనే ఒదిగిపోతున్నప్పుడు
పువ్వులా నవ్వలేను !
పున్నమిలా వెలగలేను ! !

సగటుమనిషి పెదవులపై చిగురిస్తుందనుకొన్న నవ్వు
సగంలోనే ఆగిపోతున్నప్పుడు
కులమతాల కుమ్ములాటలలో కలతపడిన మానవత్వం
కొనఊపిరి తీసుకొంటున్నప్పుడు
వెలుగు పుంతలామారవలసిన అంతరంగం
చిరుగులబొంతలా చివికిపోతున్నప్పుడు
వేడుకను చూడలేను !
వెన్నలా కరగలేను !

పదవికోసం పెదవికోసం ప్రాకులాడే
పెద్దమనుషుల చేతుల్లో నిద్దరపోతున్న న్యాయం
నిటారుగా నిలబడలేనప్పుడు
సమ్మెలకూ సత్యాగ్రహాలకూ అమ్ముడుబోయిన రాజకీయం
అగస్త్యభ్రాతలా ఆవలిస్తున్నప్పుడు
మాటలతో తప్పుకోలేను!
మనిషినని ఒప్పుకోలేను!!

ఒక్కటిగా ఉందామనుకొన్న ఆశ
ముక్కలుగా పగిలిపోతున్నప్పుడు
మమతను పంచుకొంటాడనుకొన్న సోదరుడు
మాత్సర్యాన్ని పెంచుకొంటున్నప్పుడు
అమృతాన్ని అందుకొందామనుకొన్న వేళ
హాలాహలం ఆవిర్భవిస్తున్నప్పుడు
ఆశయాల్ని నిందించలేను!
ఆశీస్సుల్ని అందించలేను!!

కరెన్సీకి అమ్ముడుబోతున్న కవిత్వంలో
కదిలించేశక్తి కరువైపోతున్నప్పుడు
చెక్కులమీది మక్కువతో పలుకుతున్న చిలకపలుకుల్లో
భట్రాజు పొగడ్తలే వినిపిస్తున్నప్పుడు
సహస్రనామాలతో చేస్తున్న సాహిత్యారాధన
సన్మానాల సంతర్పణగా మారిపోతున్నప్పుడు
కవిత్వాన్ని చెప్పలేను!
గళాన్ని విప్పలేను!!

శాంతికేతనాన్ని ఆవిష్కరించు

శ్రీ కొండముది వేంకటాచలపతిరావు

పాడలేను సంక్రాంతీ ! స్వాగతగీతిక
పల్కలేను నీపొగడిక
ప్రతిపండుగకన్నా మెండుగా, నిండుగా
పేదకుకూడ అండగా ఆగమించే పౌష్యాంగనా !

మధురమంజుల మంజీరశింజితంలాంటి కవితాగళంతో
క్రమభావాలకలగీతికా మంగళతోరణాల నాప్రాంగణానికి
విచ్చేయమని నీకుఘనంగా గతంలో స్వాగతంపల్కిన నేను
పాడలేను స్వాగతగీతిక
పల్కలేను నీపొగడిక

దేశంలో ఏమూలాలేని ముల్కీ అల్కరేపింది
ఉన్నతోన్నత న్యాయస్థానం ఇచ్చిన అన్యాయమైన తీర్పు
మూలంగా కల్కరేగింది
విశాలాంధ్రస్థలిలో సోదరుల విభేదాల
విషాద జలదాల గంభీరగర్జలు విలయతాండవం
చేస్తున్నయ్
అల్లకల్లోలిత తరంగాల అంతరంగాల
ఆంధ్ర ప్రజావాహినీవెల్లువ ఉసిగా ఉవ్వెత్తున
ఎగసిపడుతోంది

వేకువ తొలికోడి కంఠకుహరంలో
ఆంధ్రాంబిక అకుంఠితదీక్షా దక్షమ్ములైన పౌరుషోక్తులు
ప్రతిధ్వనిస్తున్నాయ్
భోగిమంటల జ్వలిత జ్వాలికల సెగల పొగల్లో
దగాపడిన ఆంధ్రుని ఉచ్ఛ్వాస నిశ్వాసాలు
ప్రతిబింబిస్తున్నయ్

ముంగిటదిద్దిన రంగవల్లికలపై చల్లిన సింధూర పరాగం
ఆంధ్రుని నరనరాల్లో ధారావాహికగా ప్రవహించే
అకలంక కవోష్ణ రక్తారుణిమను తలంపిస్తున్నది
తంబుర శృతిచేసే దాసరిగొంతుక
మానవోచిత హక్కులకై విప్లవగీతిక విన్పిస్తున్నది
ఆత్మగౌరవ రక్షణకై ఆంధ్రజనని అంకతలాన్ని
మరింత పునీతంచేసిన

ఆత్మీయులైన అమరవీరుల ఆత్మలు శాంతిని
కాంక్షిస్తున్నయ్
ఎటుచూచినా అడుగడుగున; అణువణువున
ఈ విపరిణామం సాక్షాత్కరిస్తున్నది.

అందుకే ఈ స్థితిలో......
పాడలేను మధురంగా
పల్కలేను మృదువుగా

కానీ......
అత్యున్నత శిఖరాగ్రాన్నధివసించిన మా మానవుడు
అంతర్గతంగా సింహావలోకనంచేసుకుంటే
నిజాన్ని అంటుపట్టించుకో లేకపోడు
నైజాన్ని కొంతదిద్దుకోలేకపోడు
ప్రజాప్రభుత్వమని పేరు
పదవీదాహాల తీరు

మనిషిని మనిషి కసిమసంగే మమత
మనసు మనసునమ్మలేని మానవత
అంతర్యంలో నల్లమాలిన వర్ణాభిమానాల తెరలు
అవసరాన్నిబట్టి పురివిప్పే కరుడుగట్టిన
నివురుగప్పిన స్వార్థాలపొరలు
ఇట్టివి! ఎన్నో ... ... ఎన్నెన్నో
మా మానసమంగనంలోదాగిన నిధి నిక్షేపాలు

వీసిమాటుననే ఈకలతలు
వీనిచాటుననే ఈ వెతలు
ఆనవాయితీగానచ్చే ఆగామీ !
మానవతా శ్రేయస్కామీ !
ఈ ఉత్తరాయణ పుణ్యక్షణంలో
మా మనస్తత్వానికి యోగ్యమైనమార్పును ప్రసాదించు
అందరికీ ఆమోద యోగ్యంగా
సత్వరంగా సముచితంగా
శాశ్వత పరిష్కారాన్నందించు
శాంతికేతనాన్ని ఆవిష్కరించు
మళ్లీ ఏటేటా నాచేత
మధురంగా, ఘనంగా స్వాగతం పల్కించు.

జాతికినెగ్గువచ్చునని సల్పగరాదు నయంబు; జాతికై
యాతడు స్వప్రయోజనమునాగి పెనంగుట నీతి; జాతి పెం
పేతనపెంపుగానెదసహించుట వాని కవశ్యకృత్య; మీ
రీతియె శాంతిమూలము ధరిత్రికి దారకమీసరాగమే.

శ్రీ తుమ్మలవారి 'పైరపంట' నుండి

సంక్రాంతి

శ్రీ కారుమంచి కృష్ణమూర్తి

వచ్చింది వచ్చింది సంక్రాంతి
తెచ్చింది తెచ్చింది యెంతో కాంతి

సాలుసాలంతా కష్టించి
ఆలుమగలంతా చెమటోడ్చి
ఉన్నధనమంతా వెచ్చించి
ధాన్యరాసులు సృష్టించగ ॥వచ్చింది॥

కన్నెలు కోడితో మేలుకొని
పసిడిఛాయల పరికిణీలతో
వన్నెల గొబ్బెమ్మలతో
రకరకాల రంగవల్లులుదీర్చగ ॥వచ్చింది॥

జనపచేల వరుసలతో
బంతిపూల పసిమితో
మిరపతోట మెరుపుతో
చూపరుల కచ్చెరువుతో ॥వచ్చింది॥

సాతాని రాగాలలో
పల్లెవాని పదాలలో
గోమాత అంబాలలో
ఆలకించువాని కానందాలలో ॥వచ్చింది॥

జంగమయ్యల దీవెనలతో
బుడబుక్కల అంబజగదంబలతో
కాటిపాపని కనికట్టుపనులతో
పగటి వేషగాని పరిహాసాలతో ॥వచ్చింది॥

ఆరుబయట యెరుకలసింగి నాదాలు
వీధివాకిట డూడూ బసవన్నలు
గ్రామమధ్య మేళతాళాలు
ఊరిబయట సాముగరిడీలు ॥వచ్చింది॥

వీరిగాడి పేరిగాడి కోడిపందాలు
ఉన్నవారి లేనివారి కోడెపరుగు పందాలు
పరువమున్నవారి పరుషవచనాలు
పల్లెవాసులకివే పలుసరదాలు ॥వచ్చింది॥

సందెవేళల్లో
సందుమూలల్లో
వీధి భాగోతం
అందేవారికి వినోదం ॥వచ్చింది॥

తుహినబిందువు ముత్యమై మహితసర్ప
గంగిరెద్దులునందులై చెంగలించ
ధాన్యరాశుల బంగారు దారిమీద
కదలివచ్చెను నేడు సంక్రాన్తి లక్ష్మి.

శ్రీ కె. వి. సత్యనారాయణాచార్యులు

భావ సంక్రాన్తి

శ్రీమాన్ కొ. ఇ. తిరువేంకట రామానుజాచార్యులు

చాపరవి నేటిదినమున సాహసియయి
మకర ముఖమునఁ జిక్కిన మానికముగ
మకర సంక్రాంత పాదమా మత్తగజము
నాఁగ వెలుగొందె నాంధ్రుల నైజదీప్తి.

దక్షిణాయన పథమెల్ల దాటి దాటి
ఉత్తరాయణ పథమున కున్ముఖముగఁ
బయన మగుచున్న భాస్కరు పటిమతోడ
నాంధ్ర సాహస ముత్తర మలము కొనియె.

మన రాష్ట్రోద్యమ మొక్క యీ మకరమై
మర్యాదఁ బాటించునో
ఘన సుస్వాగత పూర్ణ కుంభ గతి సౌ
ఖ్య శ్రీలఁ జెల్వారునో
దిన మొక్కొక్క విధాన రాసుల పయిన్
దీండ్రించు సేనాళి జూ
చినఁ బ్రొద్దన్నది యుత్తరాయణ మనే
జేపట్టునా యెప్పుడున్?

రాష్ట్ర గానముఁ బాడిన రాజకవుల
రాష్ట్ర వాంఛయె మనకొక్క రమ్యపథము
గాఁగ సాక్షాత్కరింప నిక్కాలమందె
ఐక్యవాదుల కవితలే యణఁగిపోయె.

భావ సంక్రాన్తి యీ పృథగ్భావ శాన్తి
మకర సంక్రాన్తి సన్మనో ముకుర కాన్తి
ఆంధ్ర సంక్రాన్తి సకల దిశాన్తశాన్తి
దాన్తి దేశీయ భక్త సిద్ధాన్త పంక్తి.

సంక్రాంతి లక్ష్మి

శ్రీ జి. సాంబశివరావు

దీవింపుమను వారి దీవింప నెత్తిన
హస్తచాలనములే యభినయములు
కటిభూషణంబున క్వణనపరంపర
తాళ మృదంగ వాద్యములనంగ
చరణ నూపురములు సరిగమల్ పాడంగ
నడకచూడ భరతనాట్యమనగ
సంగీత సాహిత్య సౌందర్యరూపమై
కదలింది నేడు సంక్రాంతి లక్ష్మి

పట్టు పుట్టంబు తిలకంపు బొట్టు దాల్చి
డంబు మీరిన నేత్రాంజనంబు తీర్చి
యనవి జనులను బ్రోవంగ నాదరించు
వైభవాస్పద సంక్రాంతి వాసరముల

భువిలో నెల్లెడ మాన్యులై వెలయు వాగ్భూషాంధ్ర వాగీంద్రులే
కవిసమ్మేళన మాచరింపవలయున్ కాలానుగుణ్యంబుగా
కవితాగానము చేయగా వలయు సత్కావ్యంబులన్ వ్రాయుచున్
చవులూరన్ ప్రజమానసంబు లలరన్ సంక్రాంతి పర్వంబులన్

అలవైకుంఠపురాన భర్మమణి సౌధాగ్రాన విష్ణుండు శీ
తల పాషాణచయంబుపై వరలు సుత్రామాదులున్ గొల్వ కో
మల మందార మృదూక్తులంబలుకుచున్ మందంబుగా నవ్వు కాం
తులు మిమ్మేలుత ధారుణీస్థలిని సంతోషంబు నిండారగన్

భక్తహృదంతరాళమున భవ్యవిహారుడు నాగభూషణా
యుక్తుడు, బేసి నేత్రుడు కుయుక్తి జనావళి నాశకారుడున్
రక్తి విరక్తికారు డుపురారి హరుండును జ్యేష్ఠసూనుడున్
శక్తి ధరుండు దారగుణ సాంద్రకుమారుడు, మిమ్ముబ్రోచుతన్

శ్రీయుతవారి వర్ధిల్లి, నివసించిన, మున్నటి ఆంధ్రభోజుదా
రాయలనాటి సంపదలు రాణ్ణగరీ పరిఘాది వప్రముల్,
దాసులుగాక రాలగతి, దాయపు తత్పరిపాల కావృతి
స్థాయిగనున్న కావ్యరససాగరముల్, కృతి భర్త కీర్తులున్.

కీ శే. చాగంటి విశ్వపతిశాస్త్రిగారు
సాహితీ మిత్రమండలి, మారుటేరు.

క్రొత్త సంక్రాంతి

శ్రీ తుమ్మల సీతారామమూర్తి

ఏఁటి కొక్కసారి యేతెంచు సంక్రాంతి
యుగయుగాలనుండి యున్న కాంతి;
యెన్నినాళ్లు దీని మన్నించు లోకమ్ము
ప్రాఁతవడియె దీని ప్రాభవంబు.

పూఁట కొక్కసారి పొడతెంచు సంక్రాంతి
కెదురుసూచుచున్న దీ జగంబు;
ఇనకరాళివోలె నింటింట వెలయు సం
క్రాంతి వలయు లోకశాంతి కిపుడు.

లోభము నశించి భయము విలుప్తమై స
మస్త హృదయాంతరములఁ బ్రేమప్రవాహ
వీచికామాలికలు పొంగు వేళ నొదవుఁ
గ్రొత్త సంక్రాంతి యిది శుభోదాత్త మగుచు.

బాపూ వలచిన పండువు
పాపంబులనెల్లఁ దూల్చు పండువు భావే
శ్రీపదయాత్రా తపమున
రూపెత్తెడి పండు విది నిరూఢం బగుచున్.

భోగిమంటలందు గోఁగుఁబుల్లలఁ గాదు
కామరోషములను గాల్పవలయుఁ
గ్రొత్తపబ్బమందుఁ గోడిపుంజులఁ గాదు
దురభిమానములను ద్రుంపవలయు.

నూఱుమతము లైదునూర్లకులమ్ములు
వేయితెగలు రెండువేలనడత
లైదువేలబాస లార్వేలవేసాలు
లేనిపండు విది ఫలింపవలయు.

బిచ్చగాఁడులేని మ్రుచ్చులేని కటారి
లేని దొరతనమ్ములేని చేని
గట్టులేని గోడకరలేని పొలమేర
లేనిపండు విది ఫలింపవలయు.

చూరునీళ్లచోటు మూరెఁడా జేనెఁడా
తీర్పుసెప్పఁ డనుచు దెసలుపట్టి
కోర్టువెచ్చమునకుఁ గొంప నమ్మెడి మూర్ఖ
లేనిపండు విది ఫలింపవలయు.

మేడప్రక్క గుడిసె, మేలిమిబంగారు
పట్టువలువసరసఁ బ్రాఁతగోఁచి
తనివిచెంత నింత తఱుగని కన్నీరు
లేనిపండు విది ఫలింపవలయు.

కుక్కలను గదల్చి మ్రుక్కిడిపందుల
మందలించి కడుపుమంట లార్ప
నెంగిలాకు నాకు నేనాదిమూఁకలు
లేనిపండు విది ఫలింపవలయు.

రాష్ట్రవాణి

పిన్నలలో నాయకుఁ డు
త్పన్నుఁడు కావలయు నాంధ్రపౌరుషరోచి
శ్ఛన్నుఁడు ధర్మరమాసం
పన్నుఁడు రావలయు జాతి బలపడవలయున్.



చిల్లిగవ్వ లేని సిరిమీఁద రుచి లేని
మనుజుఁ డెక్కవలయు మంత్రిపీఠ;
మతఁడు తోఁటకూర మెతుకుతో బ్రతికెనా
ప్రజకు బుద్ధివచ్చి ప్రగతి హెచ్చు.



మన కాంధ్రత్వము ప్రాణము,
తనువుసుమీ! భారతీయధర్మము, యీన
న్మనుజాభ్యుదయప్రవణత
యనుజా! విను వజ్రకవచమై దిట వొసఁగున్.

— తుమ్మల

భువనవిజయము

14 - 1 - 1973 సాయంత్రము

భువనవిజయము — పాల్గొన్నవారు

శ్రీకృష్ణదేవరాయలు:- శ్రీ పి. జగదీశ్వరరావు

ప్రిన్సిపాల్, వి. ఆర్. యస్. అండ్ వై. ఆర్. యన్. కళాశాల, చీరాల

రాజబంధువు:- శ్రీ కె. పి. యస్. కృష్ణభగవాన్

ప్రిన్సిపాల్, యస్. బి. యస్. సంస్కృత కళాశాల, పొన్నూరు

మహామంత్రి తిమ్మరుసు:-

'దర్శనాచార్య' శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ, గుంటూరు

పెద్దన:- శ్రీ నాగళ్ళ గురుప్రసాదరావు

ఆంధ్రశాఖాధ్యక్షులు, జ. కె. సి. కళాశాల, గుంటూరు

నందితిమ్మన:- 'కరుణశ్రీ' జంధ్యాల పాపయ్యశాస్త్రి, గుంటూరు

రామభద్రకవి:- పండిత శ్రీ ధనకుధరం వెంకటాచార్యులు, గుంటూరు

ధూర్జటి:- శ్రీ వావిలాల సోమయాజులు

ఆంధ్రోపన్యాసకులు, హిందూకళాశాల, గుంటూరు

రామరాజభూషణకవి:- 'కళాప్రపూర్ణ' శ్రీ కొండవీటి వెంకటకవి

ఉపన్యాసకులు, యస్. బి. యస్. సంస్కృత కళాశాల, పొన్నూరు

మాదయగారి మల్లన:- శ్రీ బొడ్డులూరి నారాయణరావు

ఆంధ్రోపాధ్యాయులు, జడ్. పి. హైస్కూలు, పొన్నూరు

తెనాలిరామకృష్ణకవి:- డాక్టర్ బొడ్డుపల్లి పురుషోత్తం

పి. జి. సెంటర్, గుంటూరు

సూరనకవి:- శ్రీమాన్ బృందావనం రంగాచార్యులు

ఆంధ్రోపాధ్యాయులు, వై. ఆర్. హైస్కూలు, పరుచూరు

మొల్ల:- 'ఆంధ్ర సరస్వతి' శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ, బాపట్ల

వైతాళికులు:- శ్రీ ఆర్. వి. సుబ్బారావు

ఏజంటు, ఆంధ్రాబ్యాంక్, బాపట్ల

శ్రీ కె. వి. సత్యనారాయణాచార్యులు

లెక్చరర్, ఆర్ట్సు కాలేజ్, బాపట్ల

రాజనర్తకులు:- కుమారి గొడవర్తి సుధ, కుమారి పి. రమ

నృత్యవిద్యా గురువు:- శ్రీ మహంకాళి శ్రీమన్నారాయణ

సభావేదిక:- ఎ. బి. యం. ఉన్నతపాఠశాల, బాపట్ల

వేదికాలంకరణ:- మల్లెల కోటేశ్వరరావు అండ్ పార్టీ, ఈపురుపాలెం

శతానందము

శ్రీ సహృదయుల భావసంభారముతోనున్న - ఈనాటి యీ బాపట్ల నగరం చిరకాలముగా భావపురము. ఈనాడు విశేషించి - భావకపురము. అంతర్లీనమై గుప్త గూఢముగనున్న సాహిత్యచేతన భావకపురములో - ఆంతరము, ఏదో హేతువుగా సముల్లాసము పొందినది.

బహిరుపాధులు దీనిలో అపేక్షితములుగావు. భావపురములోని భావకులు తమ హృదయమునే భావపురముగా చేసుకొనిన ప్రౌఢ సుందర భావకులు. ఒకస్థలము - ఒక నిదిగాదు. ఎచటనున్నవాడేని భావకుడై యే స్థలమునుగాని తనదిచేసికొనగలడు. భావనా పరిపాకముగల వారలకు, కావ్యామృతములచే హృదయమునకు ప్రమదము సంపాదించుకొన్న వారలకు, సర్వము - ఆత్మీయతా ముద్రకలదియగును. ఇట్టి ముద్రాముద్రిత భావ సముద్రులు పరీధావి సంక్రాన్తిలో భావసంక్రాన్తి సంపాదించుటకు శ్రీ భువన విజయ మహాసభ నేర్పరచిరి.

ఈ భువన విజయ మహాసభా స్వరూప గౌరవము తత్సమయ సహృదయుల హృదయములను భువనవిజయ మహాసభా భవనములుగా చేసినది. అని వినుట దీనిలో భాగభాగ్యభాజనులయిన వారలకందరకు - సారస్వత సంవిద్భోగమును సంపాదించును.

ఈ సభ - ఈపేరిటి సభ - ఈ దృశములైన సభలు - ఆంధ్రమండలములలో ఎన్నియో జరిగినవి. సభాన్తరము - అందరు విద్యావృద్ధులై సారస్వత తేజస్వితగలవారై విద్యాధికులే అయినారు. ఆ మహాభావము - ఈ పట్టణములోని సభా సంధాతలు భావ విధాతలై అందరకును ఆపాదించినారు. నేను, నేనుగా - భువన విజయ సభలనెన్నింటినో! నిర్వహించితిని. ఇంతటి - శ్రీ, ధీ, గీస్సంవేదనములతో నితరములు జరుగలేదని నేనే యెట్లందును? ఇందుచేరిన వారందరు రచనాదక్షులు. వారలకు సముచిత రచనా సామగ్రినిచ్చి - సర్వమిచ్చి - స్వసంవాదమిచ్చినారు. వ్యాసంగ నిరతులైనవారు - ఈ దృశమునే అపేక్షింతురు. అది సర్వ సంపూర్ణముగ - ఈ సభలో కన్పించినది

ఈ ముద్రణము భావపురిలోని భావకుల భావ ముద్రణము ఇట్టి విశిష్టతను అందరు - అందుకొనవలెనని లోకానందులందరు శతానందులై పలుకుదురు. అస్తు

గుంటూరు — జమ్ములమడక మాధవరామశర్మ

31-3-73

-: సు స్వా గ త మం :-

ఆహ్వాన సంఘాధ్యక్షులు


కంభంమెట్టు మధుసూదనరావు

మహాశయులారా ! స్వాగతము ! సుస్వాగతము !

ఈనాడు మాకెంతో ఆనందంగా ఉన్నది.

అనేకమంది పెద్దలవలన సారస్వత వైభవాన్ని గురించియు - భువన విజయ ప్రశస్తిని గురించియు వింటూవచ్చాము. ఈ సాహిత్య సభ శ్రీకృష్ణదేవరాయలవారి కాలంనుండి జరుగుతూ వచ్చినది. ఇట్టిసభ జరపాలని చాలకాలంనుండి అనుకొంటూ వచ్చాము. అది నేటికి వీలుపడింది - పరీధావి మకర సంక్రాంతికి - మధుర సంక్రాంతికి యీ సభ జరపాలని యీ మహాత్ములందరినీ ఆహ్వానించాము. వారు దయతో అంగీకరించి మమ్మల్ని ఆశీర్వదించడానికి వచ్చారు. ఈరోజు ఉదయం ఇరువదిమంది కవులతో కవి సమ్మేళనము జరుపబడింది. ఇప్పుడు భువనవిజయ మహాసభ జరుగబోతున్నది. ఇది బాపట్లచేసుకొన్న మహాపుణ్యము - ఈ సందర్భంలో మహాకవులకందరికీ రసజ్ఞులైన మీకందరికీ మా సుస్వాగతము.

మీరంతా యీ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా మా ఆహ్వాన సంఘము పక్షాన కోరుచున్నాను.



కవి పండిత పరిచయము

శ్రీ ప్రతాప వేంకటసుబ్రహ్మణ్యం, M.A.,
తెలుగు లెక్చరరు, చీరాల కాలేజి.

భువనవిజయ మహాసభా ప్రారంభంలో వైదిక ప్రార్థనానంతరం సభా కార్య క్రమములో పాల్గొన వచ్చిన రసజ్ఞ సదస్యలోకానికి ఆహ్వాన సంఘం పక్షాన హృదయ పూర్వక స్వాగతం పలుకుచున్నాను. ఇప్పుడు కవి పండితుల వ్యక్తిగత పరిచయం వినిపిస్తాను.

శ్రీ కృ ష్ణ దే వ రా య లు

శ్రీ పి. జగదీశ్వరరావుగారు, M.A.LL.B., వీరు చీరాల వి. ఆర్. యస్. అండ్ వై. ఆర్. యన్. కళాశాల అధ్యక్షులు. ఆంధ్ర విశ్వకళాపరిషత్తు సిండికేటు సభ్యులు. ఆంధ్ర ఆంగ్ల భాషలలో పండితపామర రంజకంగా ఉపన్యసింపగల దక్షులు. ఆత్మవిశ్వాసము గల కార్యశూరులు. సారస్వతపు విలువలను సమాదరించి సమీక్ష చేయు సహృదయులు. విద్యార్థి హృదయమందిరాల్లో చెక్కుచెదరని స్థానాన్ని సమార్జించుకొన్న ఆదర్శ అధ్యాపకులు.

'ఆధునిక ప్రభుత్వాలు-భారతీయ రాజ్యాంగము' 'దేశబంధు-చిత్తరంజన్ దాసు' మున్నగు గ్రంథముల రచయిత. అనేక సాహిత్య గ్రంథాలను పరిశీలించి చక్కని అభి ప్రాయము లిచ్చిన సరసులు...

రా జ బం ధు వు

శ్రీ పి. కృష్ణభగవాన్‌గారు, M.A., వీరు పొన్నూరు శ్రీ భావనారాయణస్వామి సంస్కృత కళాశాలాధ్యక్షులు. చక్కని ప్రతిభావ్యుత్పత్తులు గల పండితులు. 'ఉపన్యాస కోకిల' మున్నగు బిరుదములను పొందిన గంభీరోపన్యాసకులు. కమ్మ తెమ్మెరలు వీస్తుంటే గుమ్మగుమ్మన నెత్తావులు పిసాళించే మల్లెలు చల్లినట్లు పలికి శ్రోతల ఉల్లములను పల్లవింపజేసే సల్లలితవచో విలాసులు. పలుకుల్లోనే కాక రచనల్లోకూడ మాధుర్యంతో పాటు మార్గవాన్ని కూడ చవిచూపించే మనీషులు.

మహామంత్రి తిమ్మరుసు

శ్రీ జమ్ములమడక మాధవరామశర్మగారు, వీరి జన్మస్థానం కోడితాడిపఱ్ఱు. విద్యాభ్యాసం విజయనగరంలో. సర్వగురు సమాహార స్వరూపులు శ్రీ రాయుడు శాస్త్రిల వారి శిష్యులు. శ్రీ కళ్యాణానంద భారతీస్వామివారు, వీరికి దీక్షాదేశికులు. వీరు మంత్రి విద్యా శ్రద్ధాళువులుకూడ.

భువనవిజయ సభాకార్యక్రమానికి శ్రీకారముచుట్టినవారు వీరే. సహస్రాధిక సాహిత్య సభానిర్వహణంచేసి లలిత లలిత గీర్వాణ వాణితో తీయతీయని తెలుగు పలుకులతో యావద్భారతదేశాన్ని పులకింపజేసిన మహోపన్యాసకులు.

అదీన్యులై నవ్యభవ్యకావ్య సృష్టిచేసి నవరస వృష్టికురిపించి రసికలోకానికి తుష్టిని కూర్చినవారు. నవరస గంగాధరం, నాట్యవేదం, ధ్వనిసారం, కళ్యాణభారతి, ఔచిత్య విచార చర్చ మున్నగు అలంకార గ్రంథాలు రచించారు.

దర్శనాచార్య, మహోపాధ్యాయ, భారతీతీర్థ మున్నగు బిరుదులుకలిగి సంస్కృతాంధ్ర సాహిత్యరంగములలో అప్రధృష్యమూ అనభిగమ్యమూ అయిన స్థానాన్ని సమార్జించుకొన్నవారు.

అధీతి బోధాచరణ ప్రచారములతో రససింధువులై రసజ్ఞలోకబంధువులై అనేక భువనవిజయ సభల్లో మహామంత్రి తిమ్మరుసుగా వ్యవహరించి లబ్ధప్రతిష్ఠులైనవారు శ్రీ శర్మగారు. ఎట్టి సన్నివేశమునైనా సరస వాక్కులతో శ్రోతలకు కన్నుల కట్టినట్లు పలుకు వీరి యుపజ్ఞ నాన్యతస్సాధ్యము. భద్రాద్రిపై సీతారాముల కళ్యాణ సమయంలో వీరుచేసే ప్రత్యక్ష వ్యాఖ్యానం గణనీయం.

అల్లసాని పెద్దన

శ్రీ నాగళ్ళ గురుప్రసాదరావుగారు, వీరు మద్రాసు విశ్వవిద్యాలయ M.A., పట్టభద్రులు. గుంటూరు జె. కె. సి. కళాశాలలో ఆంధ్రశాఖాధ్యక్షులు. సునిశిత మేధస్సుతో కావ్యవిమర్శ చేయగలవారు. ఆకాశవాణిలో 'రసమయి' కార్యక్రమాల్లోను పుస్తక సమీక్షల్లోను పాల్గొను సాహిత్యవ్రతులు.

వీరు తెలుఁగులెంక, కళాప్రపూర్ణ శ్రీ తుమ్మల సీతారామమూర్తిగారి రచనలపై సమగ్ర పరిశోధనంచేసి సిద్ధాంత వ్యాసాన్ని వ్రాస్తున్నారు. భారతివంటి సారస్వత సంచికల్లో అనేక సాహిత్య వ్యాసాలు వ్రాస్తున్నవారు.

నంది తిమ్మన

కవణశ్రీ బిరుదాంచితులు శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు. వీరు కప్పా శ్రీ ఆంజనేయశాస్త్రిగారి అంతేవాసులు. హిందీభాషాకోవిదులు. ధీమంతులు. కావ్యకళా శ్రీమంతులు. గుంటూరు ఎ. సి. కాలేజీలో తెలుగు ఉపన్యాసకులు.

వీరు భారతరాజధాని ఢిల్లీలో జరిగిన జాతీయ కవిసమ్మేళనంలో పాల్గొన్నవారు. మెత్తని పదాలతో సుతిమెత్తని భావాలను సర్వజన చిత్తాకర్షకంగా చెప్పటం వీరికి వెన్నతో బెట్టిన విద్య.

వీరి జిలిబిలి పలుకుల 'తెలుగు బాల' లక్షప్రతులు అమ్ముడుబోయినది. వీరి కలం, ఘంటసాల కంఠం కలిసి రసజగత్తును వశపరుచుకున్నాయి. కరుణామూర్తి బుద్ధుడు వీరి సారస్వతంలో నిలిచినవాలోకాన్ని ప్రసాదించాడు. రచనలో వీరి భావనలు విలక్షణాలు. రెండు దశాబ్దాల కాలంలో పదిహాపు నలుబదియైదు ముద్రణలు పొందే ఘనత వీరి ఉదయశ్రీ కావ్యానికే చెల్లింది.

రామకృష్ణకవి

డాక్టరు బొడ్డపల్లి పురుషోత్తం, M. A., Ph. D., గారు. వీరు గుంటూరు పోష్టు గ్రాడ్యుయేటు కేంద్రంలో ఆంధ్రాధ్యాపకులుగా నున్నారు. మధుర గంభీర కంఠ స్వనంతో సందర్భోచితంగా ఉపన్యసించి సభ్య హృదయకమలాలను వికసింపజేయగల విజ్ఞులు.

ఆంధ్రవ్యాకరణ పరిశోధనగావించి తెలుగు వ్యాకరణ వికాసం రెండు సంపుటలుగా రచించి ఆంధ్రవిశ్వవిద్యాలయంవారిచే డాక్టరేటు పట్టమునందిన ప్రాజ్ఞులు. వీరిప్రసంగాలకు చమత్కారం జీవగఱ్ఱ.

కాళిదాసకవిత, మహోదయం, సత్యంశివంసుందరంవంటి గ్రంథాలు రచించారు. సహేతుకంగా గుణదోష విమర్శచేస్తున్న సహృదయ విమర్శకులు. సరస రచనలతో గంభీరోపన్యాసాలతో పేరుగాంచినవారు. తోచిన భావాలను దాచక చెప్పేవారు వీరు.

రామరాజభూషణుడు

శ్రీ కొండవీటి వెంకటకవిగారు. వీరు సంస్కృతములోను, ఆంధ్రములోను విద్వత్కవులు. తొలుత పితృపాదులకడను, అనంతరం శ్రీ దువ్వూరి వెంకటరమణశాస్త్రి

ప్రభృతుల వద్దను విద్యాభ్యాసంచేసినవారు. రమారమి రెండు దశాబ్దాలనుండి పొన్నూరు ప్రాచ్యకళాశాలలో ఉపన్యాసకులుగా నున్నారు.

'కవిరాజ' బిరుదమునంది ఆంధ్రవిశ్వకళా పరిషత్తువారిచే 'కళాప్రపూర్ణ' గౌరవము నందారు, నెహ్రూజీవితం రచించు పార్లమెంటులో సన్మానం పొందారు.

'కర్షకా'! 'హితబోధ' దివ్యస్మృతులు, 'రాజర్షి' మున్నగు గ్రంథాలు రచించారు. మక్కీకి మక్కీగా తెలుగుచేయక తిక్కన మార్గంలో పయనించినవారు. వసుచరిత్రను వ్యాఖ్యానించుటకు పూనుకొన్న విద్వద్వరేణ్యులు. బైబులును భాషాంతరీకరణం చేసినవారు.

రాష్ట్రప్రభుత్వ అవార్డునంది కనకాభిషేక గౌరవం, గండపెండేరం పొందిన కవీంద్రులు. వివిధభువన విజయాల్లో పాల్గొని విజయ దుందుభి మ్రోగించిన సరసులు.

ధూర్జటి

శ్రీ వావిలాల సోమయాజులుగారు M. A., వీరు గుంటూరు హిందూ కళాశాలలో ఆంధ్రాధ్యాపకులు. చక్కని వ్యుత్పత్తి, చిక్కని ప్రతిభగల పండితులకోవకు చెందినవారు.

నాయకురాలు, కుమార ధూర్జటి, మున్నగునవి వీరి కృతులు. మణిప్రవాళంలాంటి వ్యాసాలు వ్రాశారు, హిందీ భాషనుండి 'కామాయని' గ్రంథాన్ని అనువదించారు. కళాశాల స్థాయిలో ఆంధ్రాన్ని అభ్యసించే విద్యార్థిలోకం హృదయాంతరాల్లో శాశ్వతస్థానం సంపాదించుకున్న పండితులు. మెత్తని రచనలతోబాటు మెత్తని మాటలతో ఆంధ్ర సాహిత్యోద్యానంలో చక్కని బాటలు నిర్మించినవారు.

మల్లన

శ్రీ బొడ్డులూరి నారాయణరావుగారు. వీరు నిడుబ్రోలు ఉన్నతపాఠశాల్లో ప్రధానాంధ్ర పండితులు. భావస్ఫూర్తితో గద్యం పద్యం చదివి విద్యార్థిలోకంలో ఉత్సాహాన్నీ ఉల్లాసాన్నీ రేకెత్తించే ఆదర్శ అధ్యాపకులు.

వీరు సజీవ రచనచేయగల యువకవులు. శాంతిపథం, మహారథికర్ణ ప్రభృతి రచనలుచేశారు. అనేక సాహిత్య సభల్లో పాల్గొని అఖండ సన్మానగౌరవం పొందారు. నిరాడంబరులై రసవంతములైన రచనలుచేయు వీరు చక్కని భావుకులు.

రామభద్రకవి

పండిత శ్రీ ధనకుధరం వెంకటాచార్యులుగారు. వీరు సంస్కృతాంధ్ర భాషా కోవిదులు. ఉత్తమకవులు. భల్లట శతకం, ఖలీల్ జిబ్రాన్ కథలు మున్నగునవి వీరి రచనలు. రామాయణాన్ని రచించినవారు.

ఆంధ్రదేశంలోని పలు సారస్వత సమావేశాల్లో పాల్గొని గౌరవం పొందిన వారు. కవిగా ఉపన్యాసకులుగా రాణించినవారు.

సూరన

శ్రీమాన్ బృందావనం రంగాచార్యులుగారు. వీరు హితమిత భాషణులు. సుకవితా భూషణులు. స్వగ్రామము వీర్నపాలెము పితృచరణులు స్వర్గీయ తాండవ కృష్ణమాచార్యులుగారి కడసాహిత్యాభ్యాసం చేశారు. తెనాలి సంస్కృత కళాశాలలో 'భాషాప్రవీణ' చదివి ఆంధ్రవిశ్వకళాపరిషత్తువారి సువర్ణపతకం పొందిన మేధావులు. వీరు పరుచూరు యార్లగడ్డ రామన్నోన్నత పాఠశాలలో ప్రధానాంధ్ర పండితులు.

వీరు విద్యార్థిదశలోనే 'మనోరమ' పత్రికా సంపాదకులై అధ్యాపకుల హృదయాలను చూరగొన్నారు. ఆకాశవాణి కవితాసమావేశాల్లో పాల్గొంటూ, బహువిధ సారస్వత సమావేశాలలో ప్రముఖపాత్ర నిర్వహిస్తూ పేరుగాంచినవారు. తిరుమల తిరుపతి దేవస్థానములవారు వీరి 'అన్నమాచార్య' 'దివ్యదీక్ష' ప్రచురించారు.

మురళి, పోతన, పుణ్యామూర్తులు, అప్పాజి, గుహుడు మున్నగునవి వీరి రచనలు. వీరి 'గుహుడు' కావ్యం ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో ప్రాచ్య భాషా పరీక్షలకు పాఠ్యగ్రంథంగా ఎన్నికయింది. సరససాహిత్య సభానిర్వహణ ధూర్వహులైన వీరి గంభీర గళం ఆంధ్రజాతికే ఒకవరం.

మొల్ల

శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మగారు. వీరు సంస్కృతాంధ్రాలలో చక్కని విద్వత్కవయిత్రీమణులు. వేలకొలది సాహిత్యసభలకు అగ్రసనాధిపత్యం వహించటమేకాక అనేక విద్వత్పరిషత్తులలో పన్నీటిజల్లు పడేవిధంగా ఉపన్యసిస్తున్న విదుషీమణులు.

'ఆంధ్రసరస్వతి' బిరుదమునంది అఖిలభారత కవయిత్రుల చరిత్రను రచించిన వీరు ఆకాశవాణి కార్యక్రమాలలో అనేక సాహిత్యప్రసంగాలు చేశారు.

'శ్రీ కన్యకాపరమేశ్వరీ సుప్రభాతం' మున్నగు రచనలెన్నో చేశారు. రష్యా, జర్మనీ, చెకొస్లొవేకియా మున్నగు విదేశాలు పర్యటించి వచ్చారు. అనేక సాహిత్య సభలలో సన్మానాలు అందుకొన్నవారు.

వీరు తమవంటి విదుషీమణులను తయారుచేయగలరని ఆశింపవచ్చును. ఇట్టి సరసకవయిత్రుల మనుగడ తెలుగుజాతికే గర్వకారణం.

ఇ తి శ మ్.

కపులకంటె తుహిన కర్పూర నిభకీర్తి
తెచ్చిరెవరు నీకు తెలుగుతల్లి
సాహితీ తరంగ సంగీత రసధుని
దేశభాషలందు తెలుగు లెస్స.



పరీధావి మకర సంక్రాన్తి

భువన విజయ మహాసభ — 14-1-73



ఎడమనుంచి కుడికి: 1. రామకృష్ణకవి: డా॥ బొడ్డుపల్లి పురుషోత్తం 2. రామరాజభూషణుడు: 'కళాప్రపూర్ణ' శ్రీ కొండవీటి వెంకటకవి 3. రామభద్రకవి: 'పండిత' శ్రీ ధనకుధరం వెంకటాచార్యులు 4. పెద్దన: శ్రీ నాగళ్ళ గురుప్రసాదరావు 5. మొల్ల: 'ఆంధ్ర సరస్వతి' శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ 6. రాజబంధువు: శ్రీ కె. కృష్ణభగవానులు 7. శ్రీకృష్ణదేవరాయలు: శ్రీ పి. జగదీశ్వరరావు 8. తిమ్మకుసు: 'దర్శనాచార్య' బ్రహ్మశ్రీ జమ్మలమడక మాధవరామశర్మ 9. తిమ్మన: 'కరుణశ్రీ' శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి 10. ధూర్జటి: శ్రీ వావిలాల సోమయాజులు 11. మల్లన: శ్రీ బొడ్డులూరి నారాయణరావు 12. సూరన; శ్రీమాన్ బృందావనం రంగాచార్యులు 13. రాజనర్తకులు: చి॥ గోడవర్తి సుధ అండ్ పి. రమ, బాపట్ల.

నిల్చున్నవారు: 1. శ్రీ కంభంమెట్టు మధుసూదనరావు (అధ్యక్షులు) 2. శ్రీ కోటంరాజు సత్యనారాయణశర్మ (కార్యదర్శి) 3. శ్రీ ఊటుకూరు గోపాలరావు (ఇనకంటాక్సు ఆఫీసరు) 4. శ్రీ ఉప్పలూరి రఘురామయ్య 5. శ్రీ కె. లక్ష్మీనారాయణశర్మ (కరస్పాండెంటు)

భువనవిజయము

[సర్వాంగ సుందరంగా సమలంకృతమైయున్న శ్రీకృష్ణదేవరాయలవారి భువనవిజయ సభలో - మహామాత్యులు తిమ్మరుసుగారు ప్రవేశించారు.]

(స్వాగత పద్యము)

వైతాళిక :

అపుడేరంగదవయ్యః తిమ్మరుసమాత్యాః సింహపీఠమ్ము నీ
పరిషన్మధ్యమమందుగూర్చె విబుధవ్రాతమ్ము నీరాకకై
పరిపూతాత్ములు సభ్యులీపురజనుల్ భావమ్ములుప్పొంగగా
చిరపుణ్యమ్ముగనెంచి నిల్చిరిట గాంక్షింపంగ విద్వన్మణీ ॥

తిమ్మరుసు :- (సదస్యులనుద్దేశించి)

సదస్యాః మహానయం సంతోష సమ
యః యత్ సహృదయానాం అత్ర
సమావేశః సమజని.

ఈ విద్యానగరంలో - విజయనగరంలో ఆంధ్ర సామ్రాజ్య మహావైభవం గల్గిన యీ ప్రాంతంలో - మీరంతా యిక్కడ సమావేశంకావడం; రాయలవారి అభినందనం మీ పరమార్థంగా భావించియే.

మాధవ విద్యారణ్యులతపః స్థలమైన యీ విద్యానగరం - హరిహరరాయల బుక్కరాయల శక్తిభక్తి యుక్తిఫలమైన మహావిద్యానగరం. ఈవిద్యానగరం శ్రీ విద్యానగరం.

_ విద్యారణ్యులు; శ్రీ విద్యా ఉపాసనం చేశారు. శ్రీ చక్రప్రతిష్ఠచేసిన వారు. మాధవ విద్యారణ్య సోదరుడు సాయణుడు వేదభాష్యమును - ఈ నగరమున నే ప్రవేశన మొనరించెను. ఇదొక విధమైన సాంస్కృతిక విద్యాప్రకాశ నగరం. భారతీయ సంస్కృతికి రక్షాకేంద్రమైన మహానగరం. శ్రీనాధ ప్రతిభా సామ్రాజ్యం నేటికీ యీ పట్టణంలో వెలసి ఉన్నది.

సారస్వత సమైక్య సంధాన సమర్థమైన యీ విద్యానగరం - దేశ విదేశముల వారందరికి చక్కని పరిస్పందనం సంపాదింపగలది.

శ్రీకృష్ణదేవరాయల యశః ప్రతిష్ఠానం అయినది. ఈ మహానగరం -

ఈ మంటపం భువనవిజయ సభామంటపం. జైత్రయాత్రలో విజయం సంపాదించి ఆ చిహ్నంగా ఈ భువనవిజయ సభామంటపం నిర్మితమైనది. ఇది సారస్వత విజయ చిహ్నముగ వెలసినది. ఇట్టిది భువనవిజయ సభాభవన భువనేశ్వరము. స్త్రీ వచన ప్రామాణ్యమున నాగమనాయకుడు అనాయకుడు కాగ, స్వాతంత్ర్యము ప్రకటించుకొనగ- విశ్వనాథనాయక విక్రమమును ప్రదర్శింపజేసి రాయలవారు సర్వవిజయము సాధించి ఈ భువనవిజయ భవనమునకు వైభవమును ప్రకటించినారు. సారస్వత విజయసిద్ధి ఈ నగరములోనున్నది. రాయల నీతి, శక్తి, సాహిత్య ప్రతిష్ఠలిందున్నవి.

భువనవిజయ సభాభవనములో సహృదయ తత్త్వమునకు ప్రకాశమున్నది. ప్రతివర్ష వసంతసమయములో భువన రమ్యతను గుర్తించినవారు హేమంత సంక్రాంతిని నవసంక్రాంతిని చేసినారు. అష్టదిగ్గజ ప్రతిష్ఠితమైన సభాభవనము - అష్టదిగభి వ్యాప్తికలదైనది. ఈ భవనరక్ష సర్వభువనరక్ష. ఇచటి దిగ్గజ ప్రతిభువులైన కవులు కవితాసవితలు. అరుగో విచ్చేయుచున్నారు. వారే మహాకవి పెద్దన్నగారు. వైతాళికులు వారికి స్వాగత వాక్యాలు పలుకాలి.

వైతాళిక :

దయచేయంగదవయ్య ! పెద్దన కవీంద్రా ! ఆంధ్రగీర్వాణ వా
జ్మయ సంబంధ, మహాప్రబంధ రచనామాధుర్యధుర్యా ! మనూ
దయగాథా కమనీయకావ్య మధురద్రాక్షాగుళుచ్ఛప్పుష్మలన్
నయసంపన్న ! మహాకవిప్రవర ! ప్రజ్ఞావార్ధి ! విద్వన్మణీ !

అమ్మాయిలూ! పెద్దన్నగారికి పుష్పం; గంధం, మాల, తాంబూలం అందివ్వండి. పెద్దన్నగారు మీరిటు దయచేయాలి.

పూతమెరుంగులు, పసరుపూస బెడంగులు చూపునట్టి వాకైతలు కైతలు కాదనగల కవితాపితామహుడు. ఆ పితామహుడు విశ్వస్రష్ట, ఈ పితామహుడు కావ్యస్రష్ట. పెద్దన్న హితుడు, చతురవచోనిధి, నానావిధ పురాణధర్మ మర్మజ్ఞుడు. ఆంధ్రభోజుడైన రాయల శృంగార ప్రకాశభావుడు. విప్లవానంతర సమయంలో యోగ్యమైన వ్యవస్థ నేర్పరచినవారు. స్వారోచిషమను సంభవ వైభవవిధాత. ధర్మశృంగారం, అర్థశృంగారం, కామశృంగారం, మోక్షశృంగారం సర్వవిధాల నిరూపణంచేసిన మహాకవి. రాయలవారి ధర్మవైభవానికి వారు వ్యాఖ్యాత. అసాధారణ ప్రబంధ ప్రబంధ.

అదుగో నంది తిమ్మన్న! అదుగో ముక్కు తిమ్మన్న! వైతాళికా! నంది తిమ్మన్నగారికి స్వాగతము పలుకు.

వైతాళిక :

దయచేయంగదవయ్య తిమ్మన కవీంద్రా! నీవచోవైఖరిన్
దయచేయంగదవయ్య! రాయల సభాగారమ్ము, సత్యావధూ
ప్రియ శృంగార రసార్ద్రమంజుల పదశ్రీ పారిజాతమ్ములన్
దయచేయంగదవయ్య! మాట మకరందస్యంద బృందావనా!

ఆయన శివజ్యోతి. అంతరంగ కవితావిలాసుడు. అంతఃపుర కవితా శ్రీవిలాసుడు. మధురమంజుల సుకుమారసుభగవచస్తపస్వి. పారిజాత పరిమళ ప్రసారదక్షుడు నవ శృంగార రచనాప్రౌఢుడు. దాంపత్య ధర్మప్రతిష్ఠాపనకు పురోహితుడు. పుణ్యకవ్రత ప్రభావమున పుణ్యజనభావ పరివర్తనమాపాదించు మహాకవి. ఉమామహేశ్వరులు, అదితికశ్యపులు, శచీపురందరులు పుణ్యకవ్రత మాచరించి వైభవమీయగా దివినున్న వైభవమును భువికి తెచ్చిన మహామనీషి. జలజాతాసన వాసవాది సురపూజా భాజనమైన కావ్యమునకు కవయిత. పారిజాతాపహరణమున ముక్కుకలవారలకు పరిమళము ప్రసాదించిన ప్రసన్నకవి. ప్రతిపాద్యసముచితముగ కవితా ప్రబంధమిచ్చిన పారిజాత కవీ! దయచేయండి! బాలికలూ! నంది తిమ్మన్నగారికి గంధపుష్పార్చనం జరపండి!

అదుగో అయ్యలరాజు రామభద్రకవి! వైతాళికా! ఏది నీవచనం!

వైతాళిక

దయసేయంగదె! రామభద్రకవిచంద్రా! జానకీమానసా
శ్రయ శృంగార రసావతారమగు శ్రీరామున్ ప్రశంసింపుమా!
జయమౌ కానకకన్న సంతతికి, శ్రీసాద్గుణ్య సంభావితో
దయ! రామాభ్యుదయ ప్రబంధకలనాతాత్పర్య భవ్యాకృతీ!

అయ్యలరాజు రామభద్రకవి. కవితాభ్యుదయ సంపన్నమయిన రామాభ్యుదయ కావ్యమిచ్చినకవి. ప్రకరణైకదేశరమ్యత్వమున ప్రబంధ రమ్యతను ప్రదర్శించి శ్లేషఘటనమున భావఘటనమిచ్చి సుందరరచనా వైభవముతో హనుమత్కాండమిచ్చినకవి. పురుషార్థఘటనము కవితా సంఘటనము సమరసముచేసి వ్యుత్పత్తిని ప్రీతిని అందించి ప్రబంధ పరిపాకమిచ్చిన ప్రౌఢకవి. రామపరబ్రహ్మమును కావ్యగర్భమున నిబంధించి సహోపాస్య మొనరించినవాడు. శాంతముఖ్యమైన తన ప్రబంధమునందు

మోక్షప్రధానమయిన తన గ్రంథమునందు, రామనాయకమయిన తన కావ్యమునందు సర్వరస సంబంధమును, సర్వపురుషార్థబంధమును నాయక ప్రతినాయక అనునాయక గంధమును కలియగలిపి అసాధారణ దివ్యప్రబంధమును రచియించిన మహాప్రబంధ, రఘువంశచ్ఛాయలుచూచి ప్రవరసేనుని సేతుబంధముచూచి కుమారదాసుని జానకీహరణముచూచి తన కావ్యము తులతూచి, సరిచూచి, ఉపజీవ్య కావ్యమగునట్లుగా నిర్మించిన భవ్యకవి, భద్రకవి, రామభద్రకవి. రామభద్రకవీ! మీ కావ్య ప్రశస్తికి ప్రశస్తకవితచాలు. శృంగార ప్రసక్తి అక్కరలేదు. లోకమేల గుర్తింపదు? గుర్తుకల వారు గుర్తింతురు. దయచేయంగదవయ్యా! రామభద్రకవీ! అమ్మాయిలూ! మీరు కవిపూజ యొనర్పుడు. ఇటు దయచేయుడు.

అదుగో ధూర్జటి కవీశ్వరులు! వైతాళికా! నీవు కందం విప్పాలి!

వైతాళిక :

దయచేయంగదవయ్య ధూర్జటి కవీంద్రా! శైవ సిద్ధాంత ని
ర్ణయ నిష్ణాతమహావిహాయస విహారా! కాళహస్తీశ్వరా
శ్రయ మాహాత్మ్య కథావిధానరమణీ బింబాధరా స్వాదనో
దయమాధుర్య! మనోజ్ఞకావ్యఘటనా ధారాళ హేరాళధీ!

ఆతడు ధూర్జటి కవి. శ్రీ చక్రార్చనమున, శ్రీ విద్యావిలాసమున, శ్రీదేవీ వరివస్యా విశేషమున విశేషము సంపాదించిన విశిష్టకవి. క్షేత్రదేవ, తీర్థ సామరస్యము కూర్చిన సమరస కవి. శ్రీలకు, కాళములకు, హస్తులకు శివపారమ్యమిచ్చి, పామర తిన్నని సాదరనిష్ఠనుచూపి, ద్విజాదుల పారమ్యము నిర్దేశించి కవితాపారమ్యమును ప్రదర్శించిన కవితాధూర్వహుడు ధూర్జటికవి. సాహంకార నత్కారకవికి, నిరహంకారతను సంపాదింపచేసిన కవీనాంకవి. కన్యాద్వయమును బ్రహ్మవాదినిగా, బ్రహ్మచారిణిగా మలచిన మాన్యకవి. శైవనిష్ఠనుచూపి మంత్రిమహత్తను ప్రదర్శించి, అద్దరిమేలు, యిద్దరికీడు లేని రచననిచ్చి ఆదర్శపాత్రుడైనకవి. సరస్వతీపుత్రిల దుర్గతి, వశిష్ట విశిష్టత, బ్రహ్మ పరాయణత, లోపాముద్రా అగస్త్యుల నిష్ఠ, బ్రహ్మ సరస్వతీ సంభాషణము, ప్రదర్శించి, శివదర్శనమున దర్శనసంపత్తిని కల్గుటను కల్గించినకవి. సర్వకథలకు ఏకార్థ సమన్వయము సంపాదించిన పరమార్థవిదుడు. అతులిత మాధురీమహిమ ధూర్జటిపలుకులకు ఏలకలిగెనో! అనుసందేహము లేకుండునట్లు స్వకీయ తేజః పరిస్ఫురణముతో ధూర్జటి విచ్చేయుచున్నాడు. కన్యాద్వయీ! ఆ శివదేవుని అర్చింతురుకదా:-

అదుగో రామరాజభూషణకవి! వైతాళికా! ఏదీ నీసూక్తి వినిపించు!

వైతాళిక :

> దయచేయంగదె ! భట్టుమూర్తి కవిచంద్రా ! శ్లేషకావ్య క్రియా
> జయభేరీ రవరాగ రంజిత కళాసామ్రాజ్య ధుర్యా ! రసా
> శ్రయమానీగిరికాపమాలియొడిలో సంగీత సాహిత్యముల్
> లయతాళంబుల, రాగమాలికల నాలాపించు లీలాగతిన్.

ఈతడుకవి. ఈతడు భూషణకవి. రాజభూషణకవి, రామరాజ భూషణకవి. కవియైన కవి. మూర్తమయిన కవిత. ఈతడు మూర్తికవి. చతుర్విధ కవితా నిపుణుడై సరస్వతీదేవి సన్నిధిలో రెండుకడవల పాలుత్రాగి సంగీత సాహిత్య సామరస్యము సంధానించుకొనిన సరసవిరస కవి. వీణావాదనానుకూలములైన పద్యరచనము లొనరించి మంజువాణీ విలాస సంపదలు పదపదమునకూర్చి శ్రుతిమనోరమ్యములైన కవితలుచెప్పిన ప్రౌఢసుందరకవి. వనీవిహారములో, పుష్పాపచయములో, జలకేళిలో, కామదేవ పూజలో నానావిధములైన ప్రకరణ సన్నివేశములలో రమ్యతను, రస్యతను, నిబిడమొనర్చిన విలక్షణ విశిష్టకవి. సముచిత వీరభావోత్తేజనము నాయకునకుచూపి సముజ్జ్వల శృంగార భూషారమ్యత, రమ్యరమణులకు నిరూపించి కావ్యశాస్త్రీయ విశేషములను కలియకలిపినకవి. ఈతడే నరసభూపాలీయ లక్షణము రచించెనట. తన వసుచరిత్రలో లక్ష్యవిశిష్టత విశిష్టముగానున్నది. అయత్నసిద్ధమైన శ్లేషఘటనాపటుత్వము, శాస్త్రీయములైన నానావిశేషముల వ్యుత్పాదకాంశముల సంఘటనము విశిష్టత సంపాదించునట్లుగా విలక్షణ ప్రబంధము నిర్మించిన కవి. హరిశ్చంద్రుని, నలుని భిన్నకాలమువారిని ఒక ఉపాఖ్యానములో నిబంధించు నేర్పు, కూర్పు, చేర్పుకలిగిన భూషణకవి. అచేతనములకు చేతనత్వము సంపాదించి సజీవ కావ్యమును నిర్మించెను. అచేతనములను చేతనములకుపయోగించునట్లు చేయువారు కలరు. అచేతనములకు చేతనములుపకరించునట్లు చేయుటలో చేయితిరిగిన కవిభూషణ కవి. రాజభూషణకవి మీరు కావ్యమెప్పుడో రచించితిరి. ఇప్పట్ల వ్యాఖ్యానముగూడ రచించినచో బాగుండునని లోకము తలచుచున్నది. వైతాళికా ! వారికి స్వాగతము పలుకుము. అమ్మాయిలూ ! మీరు గిరికలవలెనున్నారు పూజింపుడు.

– అదుగో మా మాదయ్యగారి మల్లన్న, మల్లన్న మాకు సంబంధించిన వ్యక్తి. దూరపు చుట్టము కానలె. వైతాళికా! ఏది మా మల్లన్నకు స్వాగతము పలుకుము.

వైతాళిక:

> ప్రజవేపేరిడ శబ్దగౌరవమునర్థ స్ఫూర్తులుద్భాసిలన్
> నిజకావ్యంబున నూత్నకల్పనల నిర్ఛిద్ర ప్రభావంబునన్
> భజనీయంబుగ గూర్చితీవు. సుకవీంద్రప్రస్తుత్యతంజెందితే!
> విజయం చేయుగదయ్యా! మల్లన కవీ! విజ్ఞానవారాన్నిధీ!

ఈ వరిష్ణువు నేమనిచెప్పుదును ? రాజశేఖర విలాసము రచించెను. బాణ భట్టారకుని కాదంబరిలోని చిలుకను తాను తెచ్చుకొని చిలుకపలుకులు పలుకక శుకాలాప మొనరించెను. ఒకానొక రాజశేఖర శుకమై నిరూపణజేసినాడు. నాగరికమైన సంస్కృతి, ఆరణ్యాకమైన సంస్కృతి, ఆసుర సంస్కృతి, అప్సర స్సంస్కృతి, సర్వసంస్కృతులు దేవీచరణ సంస్కృతి వాసితిములై నప్పుడే సంస్కృతి యనదగిన సంస్కృతి కలుగునని సంస్కృత హృదయులనుండి మానుండి గ్రహించిన సంస్కృత హృదయుడగు మల్లన్న కల్యాణ కవితలు రచించినాడు. తెలుగునాట కల్యాణ విలాస సంపదలుండు రీతిని పద్యకవితాసుందరముగా కల్యాణ పద్యలో ప్రవేశపెట్టినాడు. దేవీ అనుగ్రహము పొంది విభిన్నస్వభావులు ఏకలక్ష్యము అను సంధానించుట మన మల్లన్న కావ్యములోనున్నది. మల్లన్నా! నీ విటురిమ్ము. పిల్లలూ! మల్లన్నకు మల్లెపూలతో అర్చనలు కావింపుడు.

అరుగో తెనాలి రామకృష్ణకవి! వైతాళికా! నీ విప్పుడు కంఠము ఎత్తాలి.

వైతాళిక:

దయచేయంగదె! రామకృష్ణ కవిచంద్రా! పాండురంగప్రియా
శ్రీయ, భాగ్యోదయ! సత్యలోకసుమనస్సౌగంధికారామ! నీ
నయగారంబుల ప్రౌఢితో గలిపి విన్నాణంబు జూపింపుమా!
రయమారన్ చనుదెంచుచో నిగమశర్మన్ సుంత కన్నుంపుమా!

లోకము-వాడలలో, వీధులలో, కథలుచెప్పి నవ్వించిన రామలింగని విన్నది. తనపేరు పలికినచో ఏడు కథలు చెప్పుకొన్న కాని! నేనూరకొనను అని రామలింగడేమో! అనినట్లు లోకమనుకొనుచున్నది. తెనాలిపేరు చూచి ఆ రామలింగడే యింతటివాడై రామకృష్ణకవియైనాడని లోకమనుకొనవచ్చును. ఆ మాటకేమి? తెనాలి రామకృష్ణ కవి పలుకుదనముగల పలుకులు పలుకు కవితల్లజుడు. పాండురంగ మాహాత్మ్యము రచించి; ఘటికాచల మాహాత్మ్యము కూర్చి యింక నింకనూ కూర్చి అంతటా కవితా మాహాత్మ్యమును నిరూపించిన కవి. తీర్థక్షేత్రదేవతలకు ఏకస్థలముచూపి కావ్యమును మహిమాన్వితముగా నొనరించిన కవి. పాపపరిహారకమైన కావ్యముగ, పుణ్యసంపాదకమైన కావ్యముగ, రసమహత్తరమైన కావ్యముగ, పురుషార్థ ప్రతిపాదక కావ్యముగ పాండురంగ మాహాత్మ్యమును చెప్పుచు కవితా మహత్త్వను నిరూపించినాడు. నానావిధములగు కథలకు ఏకవిధ సమన్వయమును చూపి విప్రకీర్ణ కేశములకు కేశబంధమును కూర్చినాడు. గార్హస్థ్య ధర్మప్రశస్తి తన గ్రంథమున ముఖ్యముగా నుండునట్లు నిరూపించియు రస్యరసరమణీయత యుండునట్లు కూర్చిన రామకృష్ణకవీ! దయచేయుంగదవయ్యా!

అదుగో మా పింగళి సూరనార్యకవి ! వైతాళికా ! నీవు అందుకో ! ఊ ! ఊ ! !

వైతాళిక :

దయసేయంగదవయ్య ! సూరనకవీంద్రా ! నీకళాపూర్ణతన్
జయపెట్టన్ జగమెల్ల నీ కవితా శాలీనతన్, మాధురీ
ప్రియయుల్, నీకళభాషిణీ నవనవశ్రీరేఖ వాగీశ్వరీ
నయనాహ్లాదకరమ్ము లయ్యెను గదన్నా ! కీర్తిపూర్తితో.

మా సూరన వయసులో చిన్నవాడు, గడుసులో గొప్పవాడు. వ్యర్థముకాని పదసంధానముతో ద్వ్యర్థికావ్యమును రచించినాడు. సర్వకళాపూర్ణమగు కళాపూర్ణోదయ కావ్యమును రచించినాడు. ప్రబంధ పరిపాకముగల ప్రభావతీ ప్రబంధము రచించినాడు. కాశ్మీరమునుండి కేరళమునరకుకల విశిష్ట సంస్కృతులను తన విశిష్టకావ్యములో నిరూపించినాడు. సరస్వతీ చతుర్ముఖుల దివ్యభవ్యశృంగారమును వాగర్థ సామరస్య సంభవముగా సంభావించి, లోకశృంగారముగా నిరూపించినాడు. వాగర్థములలో నిగూహితమైయున్న శృంగారము సరస్వతీ చతుర్ముఖములో కొంతగా విస్తృతమై భూలోక శృంగారమున అంతటా పరిస్తృతమగుట పింగళి గుర్తించినాడు. అంకురితమై ద్విపత్రితమై, పల్లవితమై, కోరకితమై, పుష్పితమై ఫలితమగు శృంగారము, పింగళి కావ్యములో శృంగారదర్శనమైనది. దివాభోగములు, వనీభోగములు, సరోభోగములు, విమానభోగములు, స్థలీభోగములు, ఇట్లెన్ని భోగములున్నను, వానిలో భోగపరమార్థత లేకుండుటను సూచించి, భోగమన్న భోగము మధుర లాలసాత్మకమని, కళాపరిపూర్ణమని తన కావ్యములో సూచించినాడు. సర్వవిశేషములు దేవీసన్నిధి విహారములు అని పింగళి సూచించినాడు. సర్వదేశకవీ ! సర్వకాలకవీ ! నీవలె విశిష్టులు కళాపరిపూర్ణులగుదురు. కళాపూర్ణులేని అగుదురు. నీవిటు విచ్చేయుము. నీవు సుగాత్రుడవు. నీవు శాలీనుడవు నీవిటు విచ్చేయుము. కన్యకలూ ! పూజింపుడు.

అదిగో (శ్రీ) సౌభాగ్యవతి, కుంకుమ శోభిత మొల్ల కవయిత్రి ! వైతాళికా ! ఆ కవయిత్రికి స్వాగతమందించుము.

వైతాళిక :

నియసంపన్న ! మనోజ్ఞరామకథలో నవ్యప్రథా వైభవో
దయమున్ సల్పిన చామకావ్య రచనాతత్త్వమ్ము బోధింపగన్
దయచేయంగదవమ్మ ! మొల్ల ! కవితాధర్మ ప్రఫుల్లా ! జితేం
ద్రియ తేజోబలపూర్ణ ! ఆంధ్రకవయిత్రీ లోకమాణిక్యమా!

తాను రామాయణ పారాయణ పరాయణ హృదయముతో రామాయణము వ్రాసినది, తనపేరిట అది మొల్లరామాయణమైనది. ఓయమ్మా! నీవెంత ధన్యవమ్మా! ఆరామాయణము జీవనాయనము. అది లోకాయనము. సర్వప్రాణులకు అది పరాయణము. రామాయణమనుటేకాని అది సీతాయాశ్చరితంమహత్. సీతాదేవీ విశిష్ట నిరూపణమునకై యోగ్యమైన సీతాచిత్ర పవిత్రచరిత్రను ఈ మొల్లమ్మ – పిల్లలను కన్నమ్మ బాగా భావించి పూజించి అందరికీ అందించినది. మహాకవయిత్రీ! కవితా సావిత్రీ! రావమ్మా! అమ్మాయిలూ! మొల్లకవయిత్రికి పూజలుచేయండి.

అవిగో వాద్యఘోషలు, తూర్యారావములు, జయజయ ధ్వానములు వినిపిస్తున్నాయి. మంగళవాయిద్యములు మారుమ్రోగుతున్నాయి. వైతాళికా! ఇక ఇప్పుడు అందరి హృదయాలలోకూడ మహాప్రభువులైన శ్రీకృష్ణదేవరాయలవారి శుభాగమనకాంక్ష కనిపిస్తున్నది. ఏదీ! నీకైవారాలు వినిపించు.

వైతాళిక

జయ! జయ! దేశమూర్ధకవి సంఘసమర్చిత దివ్యభావుకా!
జయ! జయ! నాగమాంబికరసాధవ! వీరనృసింహపుత్రకా!
జయ! జయ! వేంకటేశ్వరల సచ్చరణాబ్జమరంద బంభరా!
జయము జయమ్మగున్ శతవసంత చిరాయువగున్ మహోదయా!

దొరలుంబ్రెగ్గడలష్టదిగ్గజ కవీంద్రుల్, బంధుమిత్రుల్, సురల్
స్థిరచిత్తుల్ దయచేసినారలుగదా! శ్రీమజ్జయాఖ్యా మహా
పరిషత్ సీమకుమీదు, దర్శన మహాభాగ్యమ్ముకై వేడ్కతో
అరుదేరంగదె, కృష్ణరాయ ధరణీశా! రాజకంఠీరవా!!

శ్రీకృష్ణదేవరాయప్రభువులు విచ్చేస్తున్నారు. నేడు వారు రాజబంధువుతో గూడ దయచేస్తున్నారు. శ్రీకృష్ణదేవరాయలు రాజకంఠీరవుడు, ప్రజ్ఞా విక్రమభక్తి సామరస్యము కలవారు. ఆముక్తమాల్యదా ప్రబంధమును రచించి, దివ్యప్రబంధయుగాస్యలను దర్శింపజేసినారు. దాస్యభక్తి, రాజసభక్తి, కర్మభక్తి, జ్ఞానభక్తి, పామరభక్తి మధురభక్తితో రంగరించి నిరూపించినారు. వైష్ణవ ధర్మతత్త్వమునకు ప్రభువులు వ్యాఖ్యాతలు. ద్రావిడదేశంలోగల ఆళ్వారుల భక్తిసంప్రదాయాన్ని భాగవతభక్తి సంప్రదాయాన్ని సమన్వయించిన వ్యక్తి – శ్రీమాన్ శ్రీకృష్ణదేవరాయలువారు. ఆయన ఆంధ్రభోజ ప్రతిభుడు. ధారాభోజుడు రచించిన శృంగార ప్రకాశ గ్రంథమును

బాగా భావనంచేసి తల్లక్షణ సమన్వయమునకై మాకు సూచనలిచ్చినారు. ప్రబంధాఙ్గ చతుష్షష్టితో ప్రబంధ సమన్వయ మొనరింపవలెనని శ్రీవారి సూచనము. ఆకార్యము అస్మదాయత్తమైయున్నది. ఈ మహాకవుల కావ్యములలో శృంగార పరీశాశలక్షణ సంబంధ మెంతగనున్నదో ! నిరూపింపవలెనని ప్రభువుల సంకల్పము. మా సంకల్పము కూడా !

అదిగో జనకోలాహలము. రాయలవారు విచ్చేస్తున్నారు. మహాకవులందరూ రాయలవారికి స్వాగతమీయవలెను. అమ్మాయిలూ ! పుష్పార్చనం, గంధం, మాల, మీరంతా సిద్ధంగా ఉండండి.

(రాయలవారు సభాస్థలము సలంకరిస్తారు. అందరూ సవినయంగాలేచి స్వాగత మర్యాదలు అర్పిస్తారు. రాజబంధువులతోసహా రాయలవారు మణిమయ సింహాసనాన్ని అధిష్ఠిస్తారు.)

మహామంత్రి -: కృష్ణరాయప్రభూ ! తామీనాడు రాజకీయాన్ని జాగ్రత్తగా సర్దుకొని సారస్వత సుధామధురమైన యీ భువనవిజయ స భా స్థా న ము న కు విచ్చేశారు.

ప్రభూ ! మనకవీశ్వరులందరూ అ సా ధా ర ణ ప్రతిభా వైశిష్ట్యముగలవారు. సోత్సాహకరమైన వృత్తరచనతో ప్రబంధాలను సంతరించినవారు. నానావిధ కవితా రహస్య సంపాదనము బాగా చేసినవారు. వారంతా నేడు సారస్వత గోష్ఠికి సమూహూతులై దయచేశారు.

ఈ శుభసందర్భాన్ని పురస్కరించుకొని ప్రభూ ! తామేదో ! పలుకదలచినట్లున్నారు. చాలా బాగుంది. మీఅభిభాషణము సెలవివ్వండి.

శ్రీకృష్ణదేవరాయలు:- పం పా వి రూ పా క్ష స్వా మి వా రి దయవలనను, సంకల్ప సిద్ధులు, తపోధనులు అయిన విద్యారణ్యులవారి దీక్షవలనను, హరిహరరాయ బుక్కరాయల శౌర్యసాహస విశేషములవలనను, ప్రౌఢదేవరాయల సర్వజన రంజక పరిపాలనా దక్షతవలనను, ప్రత్యేకించి అప్పాజీ వారి కరుణాకటాక్షమువలనను, విద్యానగర సామ్రాజ్య వైభవము - యింతగా విశిష్టతను సంతరించుకొన్నది.

వీరగజపతులను గెల్చినా, భామినీసుల్తానులను, కొండపల్లి, కొండవీడు, ఉమ్మత్తూరు, రాజులనోడించినా, అందుకు అప్పాజీ మేధాబలం, ప్రజలందరి ప్రభుభక్తి పరాయణత మాభుజ బలానికి తోడ్పడినాయి.

పైగా మాప్రజలు రసజ్ఞులు. సంస్కృతీపరులు. సరస సారస్వత ప్రియులు గావడం మాకెంతో గర్వకారణం. అల్లసాని పెద్దనవంటి అష్టదిగ్గజకవులు మాసభ నలంక రించియుండటం మాకు మహాభాగ్యము.

అప్పాజీ! యిక్కడికిచేరిన యీమహాకవీంద్రులచే సారస్వతగోష్ఠి జరిపించి, మాప్రజలకానందము కలిగింపగోరుచున్నాము. రసజ్ఞ సదస్యులందరికీ మా అభివాదములు

(రాయల ప్రసంగానంతరము)

మహామంత్రి:- బాగున్నది. చాలసంతోషము. సహృదయంతో, సారస్వతహృదయంతో సరసహృదయంతో మాప్రభువులు అభిభాషించారు. కవిబ్రహ్మలందరికీ ఒకవిన్నపము. రాజనారాయణుడిచ్చటనున్నాడు. వారికాంక్షాపూరణము ప్రస్తుతము ఆచరణీయము, మేము పరమేశ్వరభావులము. ఈవిధముగా సూచింతుము. ఈకృష్ణదేవుడు రాజనీతిని, లోకనీతిని, కావ్యనీతిని సర్వరీతిని గుర్తించిన రసికప్రభువు. మీకావ్యములలో యీ అంశము నిగూఢముగా సూచితమైనది. ఈతడు సాహిత్య సర్వస్వ రహస్యవేత్త. ఈ సభలో సర్వము స్వయముగా గుర్తింపగలడు. ఇతరుల సభలలోవలె ఇచట అర్థవివర ణము అవసరముకాదు. రస్వరసభరిత హృదయకుంభులైన మీరు శబ్దార్థదాంపత్య పరి స్పంద సుందరముగ రాజచూడామణి వైభవాన్ని ముందు మీరంతా అభినందించగోరు చున్నాను. కవితా పితామహులైన పెద్దన్నగారు ఏదీ మీ అభినందన.

పెద్దన్న :- కర్ణాటాంధ్ర మహాప్రపుణ్య పరిపాకస్ఫోరకాకార ! దు
ర్ధర్షోరాశి సుతాధినాథ పదపద్మారాధనాప్రాప్త వి
స్తీర్ణప్రాభవ ! సాహితీ సమరధాత్రీ సార్వభౌమా ! యశ
స్స్వర్ణద్యుప్లుతవిశ్వ ! రాజపరమేశా ! కృష్ణరాయాధిపా !

మహామంత్రి:- కవితా పితామహుల అభివాదనం విన్నతరువాత రాజాస్థానమునందలి నర్తకీ మణుల పూజానర్తనం, స్వాగతనర్తనం, దర్శించడం మా అభిమతం. రాజ నర్తకీ! ఇది నీకు సమయం. ఆరంభింపవచ్చును.

(రాజనర్తకుల నృత్యప్రారంభం)

వి నా య క ప్రా ర్థ న

(ఆదితాళం)

తాధిగిధిగితా, ధిత్తిత్తై, ధిత్తై ధత్తరి, ధత్తత్తాహం.
ధత్తానుతకిణ, కిణతోం గడికుతోం, తధిగిణత, తధిగిణత, తధిగిణత.

తాండవనృత్యకారి గజానన
ధిమికిట, ధిమికిట తాళమృదంగ
బ్రహ్మతాళ ధరిగజానన ॥తాం॥
తేజ సత్కోటి సురగణధాటి
వందేశివగౌరీ గజానన ॥తాం॥

పూ జా నృ త్య ము

అభినయం:-

శ్లో॥ ఆంగికం భువనం యస్య
వాచికం సర్వవాఙ్మయమ్ ।
ఆహార్యం చన్ద్రతారాఽది
తన్నమస్సాత్వికం శివమ్ ॥

నృత్యగీతము:- నాహృదయపీఠిపై నాట్యమాడే దేవ
(ఖండగతి) నాగభూషణవేగ నన్నేలుకోరా!
ప్రకృతిలోపల పరంజ్యోతివై విలసిల్లు
ప్రళయతాండవమూర్తి ఫాలనేత్రా! ॥నా॥
నీనాట్యజ్యోతియే నిఖిల లోకాలలో...
నిండుపూర్ణిమవోలె నిండియుండె! ॥నా॥
పరమేశ్వరా! నీకు ప్రణతులివిగోవయ్య
దీవింపుమా! మమ్ము దివ్యప్రభావా! ॥నా॥

స మా ప్తి.

(నృత్య ప్రదర్శనానంతరం)

మహామంత్రి:- ఇక తదితరకవుల అభినందన పరంపర ప్రారంభం కావాలి. తిమ్మనకవిగారూ! యిప్పుడు మీరు ప్రభువులను అభినందించండి.

తిమ్మనకవి:- జయ జయాంధ్రభోజ! జయ జయాంధ్ర బిడౌజ!
జయ జయార్థి సార్థసార భూజ!
విజయమాంధ్ర మంత్రివిష్ణు తిమ్మరుసుకు,
విజయమగుత భువనవిజయ సభకు.

ఇచ్చెదుదాతవంచు స్తుతియింతురు; నిక్కము దాతవైన + ఆ
మ్మిచ్చితివా? పరాంగనకి కేమిటి దాతవు! వీరుడంచు వా
క్రుచ్చెదురట్టి; పాపమునకున్ భయమందుదు; వీరభావ మిం
కెచ్చట! కృష్ణరాయ జగదీశ్వర! విశ్వగిరామధీశ్వరా!

+ పాఠాంతరము:- వెన్నిచ్చితివా విరోధులకు?

("సెభాష్"- రాయలవారి ప్రశంస సభాముఖంగానే వినిపించింది)

మహామంత్రి:- ప్రభువులచిత్తాన్ని మా తిమ్మన్నగారి అభినందన సర్వదా సంతృప్తి పరుస్తూనేయుంటుంది. రామభద్రకవీ! యిప్పుడు మీరు అవకాశాన్ని వినియోగించుకోవాలి.

రామభద్రకవి:- కదనక్షోణిని కృష్ణరాయ ధరణీకాంతా! భవద్బాహు సం
పదకున్ విస్మితు; లాంధ్ర సంస్కృతకవిత్వ ప్రౌఢినాముక్త మా
ల్యదకున్ సస్మితు; లాహవోన్మదులు, కావ్యస్నేహ సందీప్త సా
హ్యాదులన్; నీకెదురేదయా! సమరసాహిత్యాబ్ధి పత్యంబులన్.

మహామంత్రి:- ధూర్జటి మహాకవీ! మీరు .. ..

ధూర్జటి: దయయనిలేదు, శాత్రవ విదారణకేళుల- కృష్ణరాయ! లో
భయపడెదీవు భామినుల ప్రౌఢకటాక్షము తప్పెనేని- అ
వ్యయమగు నీగుణద్వితయ మా నెఱజాణను గీర్కామినిన్
బ్రియమొనరించి నిల్చెగుణపేశల! త్వద్భుజ పంజరమ్మునన్.

మహామంత్రి:- రామరాజ భూషణకవీ! ... ... ఇప్పుడు మీరు కానివ్వండి!

రామరాజ భూషణకవి:- ప్రోస్సెన్నివిజయాంకగేయములు మారోశ్రిసెన్ సదభ్యాసవి
ద్యా సంస్థాభి నివేశ శిష్యగళబద్ధధ్యానముల్ దిక్కులన్
రాసక్రీడ లొనర్చె నీయశము-లాంధ్రన్ నవ్యకావ్య ప్రశం
సా సౌగంధ్యము లావదించెను రసజ్ఞా! కృష్ణభూమీశ్వరా!

మహామంత్రి:- ఇప్పుడు మా మల్లన్న అభినందనరీతి వినవలచాము.

మల్లన్న:- వేయి వెల్గులవాడు వేయిక్రుంకునుగాన
తేజంబునను మీకు దీటుగాడు,
వేయిపేరులవాడు వేడబోయెనుగాన
సంపత్తిలో మీకు సాటిరాడు,
వేయినాల్కలవాడు విషధరుండగుగాన
పాండిత్యమున మీకు పాటిగాడు,
వేయికన్నులవాడు విగతశీలుడుగాన
భోగమందున మీకు పోలబోడు;

ఆదినేశుడు లక్ష్మీశుడాదిశేషు
డనిమిషేశుడు మీకు జోడనగలేక
మీకుమీరె లేదీటంచు మిన్నకుంటి
ధీజన విధేయ! శ్రీకృష్ణదేవరాయ!

మహామంత్రి:- రామకృష్ణకవీ! ఏదీ! నీప్రభు ప్రశంస.

రామకృష్ణకవి:- ఒకనాడు రాయలవారు "రామకృష్ణకవీ! నీవు గొప్పవాడివా? నేను గొప్పవాడినా?" అని ప్రశ్నించారు. నేను - ఏమాత్రం సంకోచించ కుండా 'నేనే గొప్పవాడిని!' అన్నాను. ఎందుకని? వారు ప్రశ్నించారు రాయలవారు - వేఱుగా చెప్పాలా! ప్రభూ! మీరు కృష్ణులేకదా! నేను రామకృష్ణుణ్ణిగదా! అన్నాను.

రాయలవారు నవ్వుకొని "అవునవును నీవేగొప్పవాడివి" అన్నారు. ఆ వినయం సౌజన్యం నన్ను విస్మయచకితుణ్ణి చేశాయి కాని! రాయలవారు రామతత్త్వం, కృష్ణతత్త్వం చిత్రంగా మేళవించిన లౌకికాలౌకిక మూర్తి. ఆ విషయాన్నే యీ సభాముఖంగా-ఈనాడు ప్రభువుల ప్రశంసజేసి వారి అవతారానికి ప్రణమిల్లాలని ఆశిస్తున్నాను.

రాముడవీవు ధర్మపరిరక్షణ దీక్షవహించు పట్టులన్
ప్రేమరసైకజీవన పవిత్రచరిత్రనుబట్టి కృష్ణుడన్
నామము నీకె సార్థకము నాకవి రెండును సంజ్ఞలౌటచే
నీమహనీయ వైష్ణవ మనీషతకున్ ప్రణమిల్లెదన్ ప్రభూ !

మహామంత్రి:— పింగళి కవీంద్రా ! మీరు ప్రభువుల అభినందన పద్యము వినిపించండి.

విజయనగరరాజ్య విభవమ్మునకు – క్రొత్త
సత్తువగూర్చిన సార్వభౌమ !
పసిడిదోసిళ్ళపంచి సంస్కృతికి – ర
క్షణయిచ్చి మెచ్చిన సరసహృదయ !
అష్టదిగ్గజకవీంద్రాశీస్సుమాల సౌ
రభము లాఘ్రాణించు రాజరాజ !
ఆంధ్రపౌరుష లక్ష్మికనుపమ ప్రభ వెల
యింపజాలిన జగదీశ్వరుండ !

నీ వినిర్మల చరితమ్ము నిస్తులమ్ము
పేశల మనోజ్ఞకావ్య ధారాశుభోద
యాన్వితమ్మును శౌర్యరసాశ్రయమ్ము
నగుచు వర్ధిల్లుగాక ! ! నిరంతరమ్ము.

మహామంత్రి:— మా మొల్ల కవయిత్రి- రాయలవారిని ప్రశంసించే విధానమును వినదలచాము.

మొల్ల:— సంగీత సాహిత్య సరసకళాలక్ష్మి
కాలియందెలు ఘలుఘల్లుమనగ
చటులార్భటీ నటత్పటుశౌర్య ఘనలక్ష్మి
పూర్ణ విక్రమమునపొంగి యడర
ఆంధ్రవాఙ్మయ ధుర్యులష్టదిగ్గజముల
లాలితాంధ్ర కవితాలహరి పర్వ
వైదేశికాగత నగరాయ గారులు
ఆంధ్రవైభవశ్రీల నలరిపొగడ

ఆంధ్ర సామ్రాజ్యలక్ష్మికి నఖిల దిశల
ప్రాభవోన్నతి సెలగంగ ప్రభుత నెఱపి
తెలుగుదీప్తి వెలయు కృష్ణ దేవరాయ !
అమర సంస్తుత్యచరిత ! నీకంజలింతు !

మహామంత్రి:- మా ప్రభువులపట్లగల అపారమైన అభిమానంతో- అష్టదిగ్గజకవులు గావించిన అభినందన పరంపర మాకు మిక్కిలి ఆనందాన్ని క లి గిం చిం ది. ఇప్పుడు మేము మా కవులకందరికి ఒక సమస్య యివ్వాలని అనుకుంటున్నాము. చిత్రమైన ధోరణిలో వారివారి భావనలకు - అనుగుణంగా యీ సమస్యాపూరణంగావించి- మాకూ; మా విజయనగర రసజ్ఞ సదస్యలోకానికీ, సంతృప్తిని కలిగిస్తారని ఆశిస్తున్నాము.

"కారాగారమునన్ ధ్వనించెనపురా! గంధర్వ సంగీతముల్"

ఇదీ ! సమస్య- పెద్దన్నగారూ ! మీరు పూరించాలి.

పెద్దన్న:-

క్షీరాంభోనిధి కన్యకాప్రణయి, రాజీవాక్షః డిద్ధక్రియా
పారీణుం, డిలధర్మరక్షణమొనర్పన్ గంసుమేనల్లుడై
నారీరత్నము దేవకీతనయుడై నారాకృతింజెందగా
గారాగారమునన్ ధ్వనించెనపురా! గంధర్వ సంగీతముల్.

మహామంత్రి:- బాగున్నది. తిమ్మనగారూ! మీరు కానివ్వండి.

నందితిమ్మన:-

"క్షీరాబ్ధిన్ శయనించు స్వామిశయనించెన్ దేవకీకుక్షిలో
కారాగారమునం" దటంచు సురలున్ గంధర్వులున్ గిన్నరుల్
జేరన్ వచ్చి ప్రదక్షిణించి బహుధాసేవించి కీర్తింపగా
కారాగారమునన్ ధ్వనించెనపురా ! గంధర్వ సంగీతముల్.

మహామాత్యులవారి అనుమతితో-మరొక విధముగగూడ-ఈ సమస్యను మనవి జేస్తాను.

నారీరత్నము పెండ్లికూతురదిగాన శ్రీ కళాపూర్ణుడే
చారుప్రాభవుడైన పెండ్లికొడుకౌనుడున్ సంగీతమర్మజ్ఞుడున్ -
వారారాతిరి శయ్యలన్ మరచి వీణల్ మేళవింపంగ శృం
గారాగారమునన్ ధ్వనించెనపురా! గంధర్వ సంగీతముల్.

మహామంత్రి:- రామభద్రకవీ ! మీ పూరణం వినాలి

రామభద్రకవి:-

మేరుద్వారవిహారధీర గృహలక్ష్మియుక్త గంధర్వులన్
వీరావేశముబూని రావణుడు దోర్వీర్యంబపారంబుగా
రారండంచును పట్టితెచ్చి చెఱసాలన్ బెట్టి బంధించినన్
కారాగారమునన్ ధ్వనించెనపురా! గంధర్వ సంగీతముల్

మహామంత్రి:- ధూర్జటికవీంద్రా! ఈ సమస్యను మీరేవిధంగా భావిస్తున్నారు?

ధూర్జటి:- [రాక్షసులు శత్రువిజయమొసర్చి గంధర్వులను రావణునకు మ్రొక్కింప గొనివచ్చిన సందర్భమున.]

మీరేకప్పము తీయదెచ్చితిరి స్వామిన్ పంక్తికంఠ ప్రభున్
జేరన్వచ్చినవారు తెల్పుడన ఏస్కారమ్ములోవారు వీ
ణారావమ్ము లొనర్ప వింతలగు విన్నాణాల-నేవచ్చిన
ట్కారాగారమునన్ ధ్వనించెనపురా! గంధర్వ సంగీతముల్

[రావణుడు హ్రీంకారాదేవికి బ్రహ్మర్షుల శిరములతో శక్తిపూజయొనర్చు నపుడు గంధర్వులచే బాడించు సందర్భమును పురస్కరించుకొని]

మరియొక పూరణమునుగూడ వినిపింప గోరుచున్నాను.

హేరంబాంబను పంక్తికంఠుడు పరేశా! మిముల్ గొల్వగా
ప్రారంభించిన శక్తితత్త్వమునకై బ్రహ్మర్షి శీర్షాళిచే
పారన్ ప్రేల్చెడి వేళ పాడుడని నిర్బంధింప ఘోరమ్ము హ్రీం
కారాగారమునన్ ధ్వనించెనపురా! గంధర్వ సంగీతముల్

మహామంత్రి:- రామరాజభూషణకవీ! మీరు ... ...

రామరాజ భూషణకవి:-

ఘోరాచారులతోడి సోదరుల కెగ్గున్ గూర్చుచున్ బాల్యహుం
కారప్రేరితులై సమాజమున సజ్జానమ్ము సంధించగా
పారాచారులు దీని మాన్పప్రతిజ్ఞంబూని నిర్బంధపు
స్కారాగారమునన్ ధ్వనించెనపురా! గంధర్వ సంగీతముల్

మహామంత్రి:- మా మల్లన్న తన సమస్యా పూరణం వినిపిస్తారు.

మల్లన్న:-

పారావారులు, సామవేదము: [illegible]
[illegible]
[illegible]
[illegible] గంధర్వ సంగీతముల్

మహామంత్రి:- మా రామకృష్ణ కవీంద్రుని-మాటలలో యీ పూరణం ఎంత చమత్కారంగా -ఉంటుందో! యిప్పుడు వినదలచాము.

"కాసేపు ఈ భువనవిజయ మహాసభ స్వర్గంలో జరుగుతున్నదిగా భావిద్దాం"

పెద్దన:- అవును! మీరు వికట కవులుగదా! ఏమైనా భావిస్తారు.

రామ:- వికటత్వం లేనిది కవి ఎట్లా అవుతాడు? జై ఆంధ్ర, జై జై ఆంధ్ర అనే నినాదాలు గంధర్వసంగీతంలాగా భూలోక కారాగారాల్లో మారుమ్రోగుతున్నాయి రాయలవారు "రామకృష్ణకవీ!! ఏమా నినాదాలు? గంధర్వ సంగీతంలాగా వినిపిస్తున్నాయి!" అని ప్రశ్నించారు.

"మహాప్రభూ!! ఆంధ్రులు, ప్రత్యేకాంధ్ర రాష్ట్రంకోసం మహోజ్జ్వలమైన ఉద్యమాన్ని సాగించారు. ఎన్నో త్యాగాలు చేసి, ప్రాణాలొడ్డి కారలకుపోయి ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సంసిద్ధివార్త వినగానే ఇంకా కారాగార విముక్తి పొందక కారల్లోమగ్గుతున్న ప్రజానీకం, ఆనందోత్సాహంతో "జై ఆంధ్ర, జై జై ఆంధ్ర నినాదాలు చేస్తున్నారు".

హరా [illegible] ప్రబల ప్రత్యేకరాష్ట్రార్థమై
పోరా[illegible] [illegible] మూర్ఖుమ్మ్రగా మోదుచున్
కారాగా[illegible] పరి[illegible]ఖండించి రాష్ట్రమ్ము [illegible]
[illegible] ధ్వనించెనప్పుడా గంధర్వ సంగీతముల్.

మహామంత్రి:- సూరనకవీ! ఈ సమస్యకు నీ పూరణమేవిధంగా ఉన్నదో! వినాలి.

[illegible]:-

[illegible] రాష్ట్ర[illegible]
ప్రాంత[illegible] రాయల [illegible] ఆంధ్రోద్యమ
[illegible] పరి[illegible]గా[illegible], సత్యాగ్రహా
కారాగారములందు ధ్వనించెనప్పుడా గంధర్వ సంగీతముల్.

మహామంత్రి:- మొల్ల కవయిత్రీ! నీ పూరణం వినిపించవమ్మా!

[illegible] ప్రజారా[illegible] [illegible]
[illegible] పరిస్థా[illegible]
[illegible]
[illegible]
కారాగారములందు ధ్వనించెనప్పుడా గాంధర్వ సంగీతముల్.

మహామంత్రి:- చిత్ర విచిత్ర వాక్చమత్కృతులతో ఆస్థానకవులు గావించిన సమస్యా పూరణలు విన్నాము. చాలా సంతోషము. అష్టదిగ్గజ కవీంద్రులారా!

ఆంధ్రవాఙ్మయరంగములో అసాధారణ స్థానాన్ని మీరంతా అలంకరించియున్నారు. కవితాశైలీ విశేషాలలో మీరందరు ప్రత్యేకముగా ఒక్కొక్క రీతిని సృష్టించి అందించారు. మీ మీ కవితాస్వరూప నిరూపకములైన కవితాలక్షణ వరపద్యములను వినాలని ప్రభువులు కాంక్షిస్తున్నారు.

కవితా పితామహా! మీ కవితా లక్షణాన్ని వివరించుదురుగాక.

పెద్దనకవి:-

పలుకులపొందుతెమ్మెరలు పై పయి మెల్లన [illegible]
వలితెరలేత వెన్నెలలు వాకలుకట్టిన [illegible]
గరిక [illegible] చిత్తరువుగ [illegible] దిగ్గ [illegible]
తెలుపని [illegible] [illegible]

మహామంత్రి:- నందితిమ్మనగారూ! మీ కవితాలక్షణ వివరణకు ఇది సమయము.

నందితిమ్మన:-

దోసిట పారిజాతములతో హృదయేశ్వరి మెల్లమెల్లగా
దాసినభంగి మేలిమి కడానివరాల కరాలు వచ్చికన్
మూసినభంగి కన్నెనగు మోమువయిజాయసునిగ్గు మొగ్గనై,
నేసినభంగి అందములుచిందెడి నందనవాటివెన్నెలల్
కాసినభంగి, జానపదకాంతలు రాట్నముమీద దారముల్
తీసినభంగి, క్రొవ్వంపు తేఖతలోదరి కాసురాపపై
వ్రాసినభంగి పెండ్లి తలంబ్రాల్ [illegible] పై
బోసినభంగి, [illegible]
ప్రోసినభంగి [illegible], [illegible]
[illegible] మనోజ్ఞతలు [illegible]
[illegible]
[illegible]
[illegible]
హాసవిలాస విభ్రమ [illegible]
[illegible] మధురిమమ్ములు వ్యక్తము కావలెన్, [illegible]
న్మాన [illegible] ప్రసన్నయయినాలట [illegible]
రాసక [illegible] ప్రమ [illegible]

శ్రీ [illegible] ప్రస్ఫుట [illegible] సారసంపదల్
రా[illegible] రా[illegible] పొంగిరిపోవఁగ, నవో
[illegible] విశాలవల్లవ
[illegible] కలీ ధ్వనుల్

మహామంత్రి:- రామభద్ర మహాకవీ! మీ కవితాలక్షణాన్ని వినిపించండి.

రామభద్రు:-

[illegible] లోకోత్తరం
[illegible] స్ఫూర్తియుగాగ్ని సం
[illegible] గల్గు సద్భావము
[illegible] సంధింపవే

మహామంత్రి:- సంగీత సాహిత్య ధర్మమర్మజ్ఞులు మా రామరాజ భూషణకవీంద్రులు, తమ కవితా లక్షణాన్ని వినిపిస్తారు.

రామరాజ భూషణు :-

[illegible]
[illegible]
[illegible] త్రిశంక వ
[illegible]

మహామంత్రి:- మల్లన్నా నీకవితాలక్షణాన్ని వినిపించవయ్యా.

[illegible]

[illegible] పలికించినది. నా
[illegible]
కవితా ప్రపంచమే కదలించినది నా
కమనీయ కవితా విలాసమునకు
[illegible] ఉప్పొంగినది నా
ప్రతిభా [illegible] సంపదలకు
తెలుగు బాగా గా పులకరించినది నా
స్వచ్ఛ [illegible] కల్పనా [illegible]
[illegible] లోక మే నాట్యము రాజ్యమందు
వెల్లివిరిసిన నా కళా విభవమునకు
మల్లనా! నీదు గంటమ్ము మల్లెపూల
తావులను జిమ్మనన్నది [illegible] ఇంద్ర!

మహామంత్రి:- రామకృష్ణకవీంద్రా! మీకవితాలక్షణ మెట్టిదో వివరించండి.

రామకృష్ణ:-

మాటు పులిహోరలో దాగిగిరిపినట్లు,
చక్రపొంగలిఁ జేయు సాజ్యంబుపగిది,
మోదకములందు కలకండముక్కలట్లు
నాకవిత్వంబునవ్యాప్తిన వ్వమెప్పు::

మహామంత్రి:- సూరనకవీంద్రా! మీరిప్పుడు మీకవితాకళాపూర్ణోదయశ్రీని గూర్చి మాకు వివరించాలి.

సూరన:-

నాప్రబంధాల కలంకారములుగా
మంజులస్వప్నములు మసలగాల్ప,
సులలిత సుకుమారమధుర శబ్ద సం
పద సదానవరసాస్వదముగాగ
పూలమాలల లీల పొసగుభావాల వా
సన పోలె భావాలు నాట్యమాడ
రమణీయకల్పనా లావణ్యమున నితి
వృత్తమ్ము రమణీయవృత్తిగలుగ

శారదాపాదమంజీరస్వనములు
నాదమై-సత్కళాపూర్ణు నాదమై-ప
నోదమై-మోదముఘటించు సూత్నరీతి
రచనసాగించుచే మనోరంజనాను

మహామంత్రి:- అమ్మా! మొల్లమ్మా! భక్తిరసభరితమైన మీకవితాశైలిని వినాలని మేమంతా కాంక్షిస్తున్నాము.

మొల్ల:- ధర్మవిగ్రహు శ్రీరాము దయ పాలు
దివ్యచరితము నేనొక తెలుగుదారి
కీర్తనముచేసి తరియించు స్ఫూర్తిగాను
సాధ్వీసీతమ్మ త్యాగసుస్వరము చేసి

తెలుగు[illegible] పుణ్యనిరతిని [illegible]గురికొలుప
మహిని మానవ కౌటుంబ మహితవిధుల
తీరుతెన్నులు రూపొందు దీప్తికొలుప
ఎంతబలము కలిగియున్న [illegible]
[illegible] పుట్టలు తూలిపడెడ
[illegible] హృదయ [illegible]
స్థాపితమయి [illegible] పర్వునై [illegible]
[illegible]
[illegible]
[illegible] తెలుగు [illegible] పాడి
[illegible]

మహామంత్రి:- బాగున్నది. భిన్నవిభిన్న శైలీ విశేషాలతో మా ఆస్థానకవులు సాగిస్తున్న కవితా స్వనసాయనము- మాకు నిండుమోదాన్ని సర్వదా కలిగిస్తుంటుంది. ఎవరక్కడ? అంతఃపుర పరిచారిక! ఓలమ్మా! ఏలవచ్చితివి? సువర్ణ సూత్రములు - రత్నములు పొదిగిన ఈ శాలువాను - నేడు మహామంత్రి ధరింపవలసినదిగా కాంక్షించుచు- అంతఃపురమువారు చెప్పి పంపినారా! సంతోషము. అట్లే వారికోరికను మన్నించినారమని చెప్పుము. నీవు - వెళ్ళవచ్చును.

ఎవరయ్యా! అక్కడ రాజభటులు? కవులకందరకును కషాయితమైన గళము కావలసియున్నది. కిసలయాస్వాదన మొనరింపని కోకిలము మధుర కూజితె మొనరింపదుగదా! కనుష్ణకషాయిత రసమును కంఠమునకూర్చిన కాని! కవులును కలకంఠకలనముకల కావ్యకవితలను కలస్వనములతో పలుకరు.

కన్యలూ! మీరిటురండు. కవులకందరకు మీరిప్పుడు కషాయము నందింపుడు.

(కన్యలు కషాయమును స్వీకరించిన పిమ్మట.)

మా ఆస్థానకవులందరు - వారివారి కావ్యాంతర్గతములైన రసవత్సన్ని వేశములను గురించి - వారివారి కవితా పాండిత్యమును వ్యక్తీకరించుచు - ప్రసంగములు జరుపవలసిన అవసరమున్నది. ఇది ప్రభువుల అభిమతము- కవితా పితామహులైన పెద్దనగారూ! మీ మనుచరిత్ర మహాప్రబంధము- అందు మీ విద్వద్వైశిష్ట్యము సర్వదా గోచరిస్తుంది.

మీరు స్వారోచిషమనుసంభవనామౌచిత్యాన్ని గూర్చి విశదీకరించి రసజ్ఞుల నలరించాలని కోరుతున్నాను.

మహామంత్రి:- పెద్దనకవీంద్రా! మీరు మనుచరిత్రను మహాప్రబంధముగ తీర్చి దిద్దిన సుకవులు. అత్యద్భుతమైన మీ వైదుష్యాన్ని తిలకించి రసజ్ఞలోకము మురిసి పోయింది. సంప్రదాయకోవిదులు మీ వైదిక ధర్మతత్పరతను స్తుతించారు. మనుచరిత్రగా వ్యవహరింపబడే మీ ప్రబంధమునకు స్వారోచిషమను సంభవమని నామకరణము చేయుటలో గల - ఔచిత్యాన్ని దయతో వివరింపవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

మహాకవి పెద్దన:- సాహితీ సమరాంగణ సార్వభౌముఁడయిన కృష్ణదేవరాయలవారు 'భువనవిజయ' మను సభాభవనమునఁగొలువుచేసి, నాతో -

కం. మనువులలో స్వారోచిషు
మనుసంభవమరయ విన సమంచిత కథలన్
విను నిపుడు, కలిధ్వంసక
మనఘ! భవద్విరచన కనురూపంబున్

అని యనెను. "కావున మార్కండేయ పురాణోక్త ప్రకారంబునం జెప్పుమని కర్పూర తాంబూలంబు" పెట్టెను. కాఁబట్టి శ్రీకృష్ణదేవ రాయలు రచింపుమని కోరినది స్వారోచిషమను సంభవమునే - కావుననే నా కావ్యమునకా పేరుఁబెట్టితిని.

" అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నా యొనర్పంబూనిన స్వారోచిష మను సంభవం బను మహాప్రబంధంబునకుఁ గథా క్రమం బెట్టిదనిన..." అని కథా ప్రారంభమునఁజెప్పితిని. మఱియు ఆశ్వాసాంతిగద్యమున "స్వారోచిషమను సంభవంబను మహాప్రబంధంబునందు..." అని పలికితిని. కావ్యాంతమున-

కం. కోరిక నీ స్వారోచిషు
చారిత్రము వినిన వ్రాయఁజదివిన ధనధా
న్యారోగ్య పుత్రవంతులు
నై రూఢిగఁ గాంత్రు విపుల సంపత్సుఖముల్

అని వక్కాణించితిని. ఇన్ని కారణములచేత నీ మహాప్రబంధము "స్వారోచిషమను సంభవము" అయినది.

కాని "స్వారోచిషమను సంభవము" అను పేరునకు మాఱుగా "మనుచరిత్రము" అనుపేరే లోకమున వాడుక కెక్కినది.

శ్రీకృష్ణదేవరాయలు మరణించిన తరువాత నేను రచించిన పద్యములలో నొక పద్యమున-

> "మనుచరిత్ర మందుకొనువేళఁ బురమేఁగఁ
>
> పల్లకి తనకేలఁబట్టియెత్తె"

అని యే యంటిని. కాఁబట్టి "స్వారోచిషమను సంభవము "మను చరిత్రము" అను రెండు పేర్లును వాడుకలో నున్నవి. మనుచరిత్రమను పేరు లోకమున గాఢికెక్కుటకు నుచ్చారణ సౌలభ్యమొక కారణము.

స్వారోచిషమనుసంభవము, మనుచరిత్రమునను రెండుపేర్లును అర్థ సంతము లే. మొదటిది "కుమారసంభవము" నంటిది. రెండవది "దశ కుమార చరిత్రము" నంటిది. మొదటి పేరునకు స్వారోచిస్సు కుమారుఁ డయిన యనఁగా స్వారోచిషుఁడయిన మనువుయొక్క పుట్టువని యర్థము. రెండవదానికి మనువుయొక్క — స్వారోచిస్సు కుమారుఁడయిన మనువు గయొక్క — చరిత్రమని యర్థము.

స్వారోచిస్సు కుమారుఁడు స్వారోచిషుఁడుగదా! అతఁడు మనువయ్యెను. మనువన నెవ్వఁడు? ప్రాచీన భారతీయులు అనంతమయిన కాలమును వింగడించుచు 43,20,000 సంవత్సరముల సముదాయమునకు మన్వంతర మను పేరు పెట్టిరి. మనువుగయొక్క యుగమే మన్వంతరము. ఒక్కొక్క మన్వంతరమునకు నొక్కొక్క మనువు శాస్త. అతని మాటయే యా మన్వంతరమునఁ జెల్లును. అతని శాసనమునే మానవులెల్లరు తలదాల్ప వలయును. ఇట్టి మనువులు పదునలుగురు ఆర్షవాఙ్మయమునఁ గనఁబడు చున్నారు. ఆ పదునలువురు మనువులలో మొదటివాఁడు స్వాయంభువ మనువు. రెండవవాఁడు స్వారోచిషమనువు. మనమిప్పుడు ఏడవవాఁడగు వైవస్వతుని పేరుమీఁదనున్న మన్వంతరమున నున్నాము. ఈ స్వారోచిష మనువు వృత్తాంతమునే యాఱాశ్వాసములలో యాఱువందల యఱునది రెండు గద్యపద్యములతో మహాప్రబంధముగాఁ దీర్చిదిద్దితిని.

స్వారోచిషమనుసంభవములో కేవలము స్వరోచి కుమారుని వృత్తాంతము మాత్రమే వర్ణింపఁబడియుండలేదు. ఆ మహాప్రబంధమున ప్రవరుని కథ, వరూథినీ వృత్తాంతము, స్వరోచిర్వృత్తాంతము, మనోరమాది

మహిళాన్వృత్తాంతము, ఇందీవరాక్షుని వృత్తాంతము, స్వారోచిష మను వృత్తాంతమునసునవి కలవు. ఆఱునందల యఱువదిరెండు గద్యపద్యము లలో స్వారోచిషమనుసంభవము ముప్పదియేడు గద్యపద్యములందు వర్ణింపఁబడినది. అందు పది పద్యములు దశావతారస్తుతి. మొత్తము మీఁద కావ్యములో స్వారోచిషమనువృత్తాంతము ఇఱువదఏనంతు మాత్రమే. అయినప్పటికి నేను " స్వారోచిషమనుసంభవము "అను పేరునే పెట్టితిని.

నాయికానాయకులనుబట్టిగాని, కథయందత్యధిక ప్రాధాన్యముగల వస్తువును బట్టిగాని, కథాభాగమును బట్టిగాని కావ్యనామకరణము చేయుట సామాన్యవిధి. ఈ చూపుతోఁ జూచినపుడు "స్వారోచిషమనుసంభవము" అని వ్యపదేశము చేయుట సమంజసముగానుండదు. ఈ ప్రబంధములో ప్రవరుఁడు, స్వరోచిస్సు, స్వారోచిషుఁడు అను మువ్వురును ముఖ్య నాయకులు. వరూధిని, మనోరమ ప్రధాన నాయికలు. అప్పుడు కేవలము స్వారోచిషునే ప్రధాన పాత్రముగా నెంచిన కావ్యవ్యపదేశము చేసినట్లగును గదా! ఎందఱి కథలో! కావ్యమునందుండఁగా, ఏకనాయకాశ్రయమయిన ప్రబంధమునకుఁ బేరుపెట్టినట్లుగా ఏకదేశ కథానాయకుఁడయిన స్వారో చిషుని ముఖ్యపాత్రముగా భావించి. "స్వారోచిషమనుసంభవము" అని యనుట తగునా? యనెడి శంక యేర్పడును.

నేను స్వారోచిషమనుసంభవమని యే పేరేల పెట్టితినో! స్వారోచిషుని వృత్తాంతము నేచూపుతోఁ జూచితినో, ఏ హేతువుచే నేకదేశ కథానాయ కునిబట్టి కావ్యనామకరణ మొనర్చితినో! వివరింతును. ఈ వివరణకు స్వారోచిషుని కథ తెలిసికొనుట యవశ్యము.

స్వరోచి మనోరమాదులయందుఁ గలిగిన మువ్వురు బిడ్డలకు వేఱువేఱు రాజ్యములు నిర్మించి, వారిని బట్టాభిషిక్తుల నొనర్చెను. అతఁడొకనాఁడు వేటయందలి తమిచే నడవికేఁగి, యట నొక వరాహము గన్పట్టఁగా, దానిని జంపుటకు వింటబాణమును దొడుగునంతలో నొక యాఁడులేడి యతని యెదుట నిలిచెను. అది మనుష్యవచనములతో " ఓ రాజా! అపంది నీకే యపకారము చేసినదని చంపుచున్నావు దానిని వదలి నన్నుఁజంపు" మని స్వరోచితో ననెను. ఆమాటలువిని యతఁడు " నీ శరీరమాధి వ్యాధులకు

నిలయమై కృశింపలేదు. నీకీదేహముపై రోఁత యేల పుట్టినది ? " అని ప్రశ్నించెను దానికి లేడి "అన్యకాంతలమీఁద మోహముగలవానిని వలచి కూడఁదలఁచుటకంటె మరణము మేలుగదా?" యని యనెను. స్వరోచి "నీహృదయ మెవ్వనిపై నిలిచెనో చెప్పు" మనఁగా హరిణి "నామనస్సు నీయందే తగుల్కొని మన్మథబాణముల పాలయినది. నా మదనోద్రేకము నడఁగింపు" మనెను. అంతట స్వరోచి "నీవు హరిణాంగనవు. నేను మానవుఁడను. నీకు నాకు దాంపత్యము పొసఁగునా?" యని యనెను. అందు లేడి "నీవు నన్నుఁ గౌఁగిలింపుము. అంతేచాలు" నని యనఁగా స్వరోచి దానిని గౌఁగిలించెను. హరిణి స్త్రీరూపమును బొందెను. ఆస్త్రీ యెవ్వరో కాదు. వనదేవతయే.

వనదేవతనుజూచి స్వరోచి యాశ్చర్యపడి, "నీవు హరిణివై చరించుచు మఱియంగనవైతివి. ఇది చిత్రముగానున్నది" యనఁగా నామె "నేను వనదేవతను. భూలోకమును సంరక్షింప దక్షుఁడగు మనువును నీవలనఁ గనుమని దేవతలు ప్రార్థింప నీకడకువచ్చితిని. అనురాగవతినయిన నాయందు నీవు సంతానమును గనుము. దీనిచేనీకుఁ బుణ్యలోకములు కలుగు" నని చెప్పెను. స్వరోచి యట్లగుఁగాకయని యామెను "ఏకచిత్తంబుతోడ నంగీకరించె." వనదేవతగర్భముదాల్చి కుమారుని గనెను. అతఁడు స్వారోచిషుఁడను పేరితో హరినిగూర్చి తపస్సు చేసెను. హరి ప్రత్యక్షమై "వత్సా! వరము వేఁడు" మనెను. స్వారోచిషుఁడు-

కం. దేవ! భవద్దాస్య సుఖం
బే వేఁడెద. దయను దగుదునే సాలోక్యం
బీవే. యుత్తరము లేల"

నని పలికెను. దానికి శ్రీమన్నారాయణుఁడు-

కం. సాలోక్యమందది యిచ్చెద
నేల మఱి ద్వితీయమనువవు నీవై నయధ
ర్మాలోలబుద్ధిఁ జిరముగ
నేలుపులకుఁ బదములపను విధికిఁ బ్రియముగాన్

అని పలికి "మనుత్వమున కాతనిఁ బట్టముగట్టి" యదృశ్యుఁడయ్యెను. స్వారోచిషుఁడును "శాస్త్ర వినిశ్చయ యుక్తి, దండపాలనములఁ"

గృహామణిన్ – "బ్రిజలం బ్రిజలప్లిరసె". అతని చల్లని యేలుబడిలో రాజ్యము నిత్యకల్యాణము పచ్చతోరణముగా వర్ధిల్లెను.

"భూభువనరక్షాదక్షు మనువక్ష్య" ని స్వారోచియందుఁ గను మని దేవతలు వనదేవతను ప్రార్థించిరి. కాఁబట్టి స్వారోచిషుఁడు కారణజన్ముఁడు. భూలోక పరిపాలనమునకు రెండంగములు గలవు. అందొకటి ధర్మనిర్ణయము చేయుట. రెండవది నిర్ణయించిన ధర్మమును ప్రతిష్ఠాపించుట. ప్రాచీన భారతీయ సాంఘిక వ్యవస్థనుబట్టి ధర్మనిర్ణయము చేయువాఁడు బ్రాహ్మణుఁడు కాఁగా ధర్మపాలనము గావించు వాఁడు క్షత్రియుఁడు. ద్వితీయ మనువై యఖండభూమండలమును రక్షింప దక్షుఁడగు వ్యక్తియందు బ్రాహ్మణ క్షత్రియ లక్షణములు పాదుకొనవలయును. కారణజన్ముఁడగు స్వారోచిషునిలో ఆ రెండు లక్షణములు మేళవించినవి.

వనదేవత గర్భమును ధరించి కుమారుని గనెను. ఆ కుమారుని నేనిట్లు వర్ణించితిని.

శా॥ కాంచెం బుత్త్రి, విశాలనేత్రుఁ, బృథువక్షఃపీఠ విభ్రాజితుం
బంచాస్యోద్భట శౌర్యధుర్యు, ఘనకుంభద్బాహుఁ, దేజోనిధిం
బంచాస్త్ర ప్రతిమాను, మానఘను, సామ్రాజ్యైక హేతుప్రభూ
తాంచల్లక్షణలక్షితున్, సుగుణరత్నానీకరత్నాకరున్

ఇది యంతయు క్షత్రియోచితవర్ణనమే. ఆకార సౌందర్యములు, తేజః పరాక్రమములు, చిత్తౌన్నత్యము, చక్రవర్తి చిహ్నములు, తదితర సుగుణములు– ఈపద్యమున వర్ణింపఁబడినట్టివి – క్షత్రియునకుఁ జెందినట్టివే.

తే॥ గీ॥ అట్లు జనియించి స్వారోచిషాఖ్య సతఁడు
శాంతి దాంతి దయా సత్య శౌచనిరతుఁ
డై యకాముఁడు జితమనం బాచరించె
నచ్యుతుని గూర్చి, యంతఁ గృపార్ద్రుఁడగుచు

స్వారోచిషుఁడు శాంతి, దాంతి, దయ, సత్యము, శౌచము మున్నగు వానియందు నానక్తికలవాఁడై నిష్కామముగా విష్ణువునుగూర్చి చిర కాలము తపముచేసెను. పై లక్షణములు బ్రాహ్మణునివే కాని యితరునివి కావు.

ఈ విధముగ స్వారోచిషమనువు బ్రాహ్మణ క్షత్రియ లక్షణములు కలవాఁడయ్యెను. కాఁబట్టియే యతఁడు "శాస్త్ర వినిశ్చయయుక్తి"తో, "దండపాలనముల"తో ప్రజలను కన్నబిడ్డలవలె కృపామతితోఁ జూచెను. శాస్త్ర వినిశ్చయయుక్తి చేయువాఁడు బ్రాహ్మణుఁడు. దండపాలనములను గావించువాఁడు రాజు. వీరిరువురు రాష్ట్రశకటమునకు చక్రద్వయము వంటివారు.

నారాయణుని మాటలనుబట్టి స్వారోచిషుఁడు ద్వితీయమనువయ్యెను. భగవంతుఁడే "నయధర్మాలోలబుద్ధి"తో వేల్పులకు, తపసులకు, బ్రహ్మకు ప్రియముగా భూమండలము నేలుమని యతని నాజ్ఞాపించెను. మన్వంతరమునందు మనువే యేకైక శాసకుఁడని మొదటనే మనవిచేసితిని. ఈ మహాకార్యము నిర్వహించువాఁడు ద్వివిధ లక్షణలక్షితుఁడుగావలెను. వర్ణాశ్రమాచార ధర్మరక్షణముగావించుట రాజువిధి. ఆవిధిని నిర్దోషముగా నిర్వహింపవలయునన్న నతఁడు ధర్మాధర్మ విచారదక్షుఁడై రాజనీతి ప్రయోగచతురుఁడై యుండవలయును. అనఁగా భూపతి యేకకాలముననే బ్రాహ్మణుఁడు గావలయును. క్షత్రియుఁడునుగావలయును. ఆయిరువుర లక్షణములు స్వారోచిషమనువునకున్నవి. అవి యాతనికి అజానజముగా వచ్చినవన్నమాట మనము మఱువరాదు.

స్వారోచిషమనువునకు బ్రాహ్మణ క్షత్రియ లక్షణములు వంశానుగతముగాఁ బ్రాప్తించినవి. ప్రవరుని వ్యక్తిత్వమంతయు స్వారోచిషమనువులోఁ గూడు గట్టినది. ప్రవరుఁడు "మకరాంక శశాంక మనోజ్ఞమూర్తి". "ఆలేఖ్యతనూ విలాసుఁడు", "భాషాపరశేషభోగి", "వివిధాధ్వర నిర్మల ధర్మకర్మ దీక్షావరతంత్రుఁడు", "అంబురుహగర్భకులాభరణంబు", "అనారతాధ్యాపన తత్పరుండు." అతఁడు గృహస్థుఁడైనను విరాగి. అపరిగ్రహ మాతనిసొమ్ము. అగ్నిహోత్రి.

ప్రత్యక్షముగా ప్రవరుని గుణములు స్వారోచిషమనువంశమునఁ బ్రతిష్ఠితములుగా లేదు. వరూధినికి, మాయాప్రవరరూపము ధరించిన కలియనుగంధర్వునకు జన్మించినవాఁడు స్వరోచి. ఆ స్వరోచికి, వనదేవతకు సంభవించినవాఁడు మనువు. ఇప్పట్ల ప్రవరుని లక్షణములు స్వరోచికిఁగాని, యతనినుండి మనువునకుఁగాని సంక్రమించుటకు వీలు లేదు. వరూధిని

మాయాప్రవరుని గూడినప్పటికి నామె మనసున నిలిచినది సత్యప్రవరుడే. ఆ సన్నివేశమును గనుడు.

సీ॥ మున్ను విప్రాకారమునఁ గూడుచో శంకఁ
గనుమూయఁ బనిచె నా ఖచరభర్త
యవ్వరారోహయు నాసక్తగావున
విచ్చలో నటుసేయ నియ్యకొనియె
నా ప్రతిజ్ఞాపూర్తియయ్యెఁ దనంత న
వ్వనితయు రతిపారవశ్యపటిమ
నప్పుడు తత్ప్రవరు దేహసమిద్ధ దీధితి
శాంబరీమాయచే సంగ్రహించి

నట్టి గంధర్వమూర్తి సాక్షాద్విభూతిఁ
జననమేదిని మానసాబ్జమున నిలువ
వెలసెఁ దేజోమయంబైన వృద్ధినట్టి
పేటిగర్భంబు నెలలు తొమ్మిదియునిండె.

గంధర్వుఁడు రతివేళఁ గన్నులుమూసికొనవలెనని వరూధినితోఁ జెప్పెను. ఆనియమము ప్రకారముగా మూసికొన నక్కఱలేకయే రతిపారవశ్యముచేత వరూధినికిఁ గన్నులు తమంత మూఁతపడియెను. ప్రవరుని దేహమునందుఁగల యగ్నికాంతివంటి కాంతిని మాయచే సంగ్రహించిన గంధర్వుని రూపమే రతిసమయమున నిశ్చలమగు వరూధిని హృదయమునందు నిలిచెను. ఆమె యాప్రవర తేజస్సుగల గర్భమునుదాల్చినది. గంధర్వుఁడు కేవలము ప్రవర లక్షణములు సంక్రమించుటకు నిమిత్తమాత్రుఁడయ్యెను. నవమాసములు క్రమముగానిండి వరూధినికి స్వరోచి జన్మించెను. గర్భధారణ సమయమున స్త్రీయొక్క మనస్సు ఏ ప్రాణిని బొందునో యాప్రాణితో సమమగు బిడ్డ నామె కనును.

కాని స్వరోచియందు ప్రవరుని వ్యక్తిత్వముగాక మాతృమూర్తియగు వరూధిని లక్షణములే మూర్తీభవించినవి. ఈనంశమున ప్రవరునిలక్షణములు రూపొందుటకు నింకఁగొంత కాలము గడవవలయును. వరూధిని గంధ్వాగంధ గజయాన. సుందరి, విలాసవతి, భోగలాలస.

వరూధిని "సుమనోరాజన్యమాన్యుఁ" డగు కుమారుని గాంచెను సుమనోరాజన్య మాన్యుఁడనఁగా దేవతానాయకుఁడగు నింద్రునిచే

సమ్మాననింప యోగ్యుఁడని యర్థము. ఈ యర్థమేకాక దేవతలచేతను, క్షత్రియవంశజులచేతను గౌరవింపఁదగినవాఁడను నర్థమును జెప్పవచ్చును. "అత్యనుపమబలుఁడై" యొప్పిన స్వారోచిలో రాజలక్షణములే పాదుకొన్నవి. దేవతాధిపతియగు నింద్రునిచే గౌరవింపఁబడుట కర్హుఁడు కాన స్వారోచి దేవతాత్మకుఁడయ్యె నని చెప్పవలయును. దండపాలనములఁగావించు రాజలక్షణము స్వారోచియందుఁ గలదు. అతఁడు మహాపరాక్రమ సంపన్నుఁడు. మృగయానిపుణుఁడు. "దుర్బలస్య బలంరాజా" అను లోకోక్తికిఁ దార్కాణముగా నకార్యకరుఁడగు నిందీవరాక్షుని నిర్జించి, మనోరమను గాపాడి, యార్తత్రాణ పరాయణుఁడయ్యెను. అట్టి స్వారోచికిఁ గుమారుఁడే స్వారోచిషుఁడు. అతఁడే మనువుగా నుండఁదగినవాఁడు. భగవంతుఁడయిన విష్ణుమూర్తి యభిప్రాయము నిదియే. కాఁబట్టియే శ్రీమన్నారాయణుఁడు సకల దేవతల సమ్ముఖమున స్వారోచిషుని మనుత్వమునకుఁబట్టము గట్టెను.

పూర్వుల సద్గుణము లన్నియుఁబంటకు వచ్చినది స్వారోచిషుని యందే - అతఁడు బ్రహ్మక్షత్రముల సంగమమునకుఁ గూడలి యయ్యెను. ఈ ద్వివిధలక్షణములుగలవాఁడు భూభువన రక్షాదక్షుఁడగును. అట్టివాని పాలనము విశ్వశ్రేయమునకు నిదానమగును.

"నయ ధర్మాలోల బుద్ధిఁ దిరముగ వేలుపులకు, దపసులకును, విధికిఁ బ్రియముగాన్" రెండవమనువవై యిలయేలుమని శ్రీహరి స్వారోచిషుని నాజ్ఞాపించెననుట గుర్తుపెట్టుకొనవలయును.

కృతిపతి కోరినది స్వారోచిషమనుసంభవ వర్ణనము. నేను జేసినది యాపనియే. ద్వితీయమనువుగా లోకపాలకుఁడు కాఁదగినవానిలో బ్రాహ్మణ క్షత్రియ ధర్మములు నిలఁద్రొక్కుకోవలయును. ఆద్వివిధలక్షణములుగల వారి వృత్తాంతములను గావ్య ధర్మమును బట్టి విపులముగా వర్ణించితిని. నదులు సముద్రమును గలయు నట్లుగా నారెండు లక్షణములు స్వారోచిషమనువును గూడినవి. కావుననే వరూధినీ ప్రవర వృత్తాంతము, స్వారోచిర్వృత్తాంతము, మనోరమావృత్తాంతము, ఇందీవరాక్షవృత్తాంతము దేనికవి వేరైపోయిన కథలుగాఁ బైకిఁగనఁబడినను, అవి యన్నియు స్వారోచిషమను సంభవముతో విడరాని పొత్తుగలిగి

యున్నవి. "స్వారోచిషమను సంభవ" మను నామధేయము స్వీకరించుటయందే నా ప్రబంధమందలి మహార్ఘ్యమును వ్యంగ్యముగా వెల్లడించిన వాఁడనైతిని. ఇప్పుడా ప్రబంధములో నస్వీకార్యమున్నదనియు, ఆనామధేయము సముచితమనియుఁ దెలియుచున్నదిగదా!

మహామంత్రి:— నందితిమ్మనగారూ! మీ పారిజాతాపహరణము హృద్యమైన ప్రబంధ పారిజాతము.

అందు మీరు సత్యపాత్రను లోకోత్తరముగ చిత్రణజేసినారు. సత్యా సౌందర్య వైభవాన్ని గురించి తాము గావించిన వర్ణనను తామే వ్యాఖ్యానిస్తే వినాలని మా అభిలాష.

నందితిమ్మన:— వీరంతా రాజుగారి కవులు. మేము రాణిగారి కవులం. నా పేరు తిమ్మన. నా కవిత్వం కమ్మన అని రసజ్ఞులంటారు. రసజ్ఞులకు ఆఘ్రాణయోగ్యమైన భావసౌరభం వెదజల్లే పారిజాతం సృష్టించినందువల్ల నన్ను ముక్కుతిమ్మన అనికూడా పిలుస్తారు. ముక్కుతిమ్మనార్యు ముద్దుపలుకు అన్న ప్రశస్తి ఆబాల గోపాలానికి తెలిసినదే.

మేము రాణిగారి అరణపు కవులం. పారిజాతాపహరణపు కవులం. శ్రీమదుమామాహేశ్వరచరణ శరణపు కవులం.

మేము కౌశికసగోత్రులం. ఆపస్తంబసూత్రులం. ఆఱువేలనాగం. అమ్మ తిమ్మాంబ. అయ్య సింగయ్య. సకలవిద్యావివేకచతురులైన మలయమారుతకవీంద్రులు మా మేనమామగారు. మా గురువులు పరమమాహేశ్వరులు. అఘోరశివదేవులు. మేము 'పారిజాతాపహరణ' 'మనే రసవత్ప్రబంధం రచించి రాయలవారికి అంకితం చేశాము. చిరంజీవి శ్రీకృష్ణదేవరాయలంటే మాకు ఎక్కడలేని అభిమానం. మహామాత్యులు తిమ్మరుసు వారంటే మాకెంతో గౌరవం.

మా కావ్యంపేరు పారిజాతాపహరణము. అసలు మాకు పువ్వులన్నా పసిపాపల నవ్వులన్నా చాలాప్రేమ. అందులో పారిజాతాలంటే ప్రాణం. అందుకనే మా కవిత్వంలో పారిజాతం దివినుండి భువికి దిగివచ్చింది.

మీరు మా సత్యాసౌందర్యాన్ని సందర్శించాలని కుతూహలపడుతున్నారు కదూ! సత్యాసౌందర్యం వాస్తవంగా సత్యాసౌందర్యం. సత్య

సౌభాగ్యం ముమ్మాటికి సత్యసౌభాగ్యం. మా సత్య ఒక్కమాటు కిలకిల నవ్విందంటే జలజల పారిజాతాలు కురుస్తాయి.

నారదమహర్షి నందనవనంలోనుంచి ఒక పారిజాతప్రసూనాన్ని తీసికొని వచ్చి ద్వారకలో ఉన్న శ్రీకృష్ణుని కిస్తాడు. శ్రీకృష్ణుడు దానిని ప్రక్కనున్న పట్టపురాణి రుక్మిణికి బహూకరిస్తాడు. ఈసంగతి చెలికత్తెద్వారా తెలిసికొన్న సత్యభామ అత్యంతకుపితురాలౌతుంది. కృష్ణుడు సత్యను ప్రార్థించి బ్రతిమాలి ఆమె సంతోషంకోసం ఆమెతో కలిసి స్వర్గలోకానికి వెళ్ళి దేవేంద్రుని నందనోద్యానంలోని పారిజాతవృక్షాన్నే తీసికొనివచ్చి సత్య ఇంటిముందు నాటించాడు. ఇది మా కావ్యంలోని సంక్షిప్తకథ.

మా కావ్యనాయకుడు రసికాగ్రేసరుడైన శ్రీకృష్ణుడు. నాయిక రమణీలలామ సత్యభామ. ఇందలి ప్రధానరసం వీరం, శృంగారం అంగరసంగా ప్రతిపాదించాము. ఈ విధంగా శ్రీకృష్ణునిలో వీరము, సత్యలో శృంగారము, దేవేంద్రునిలో రౌద్రము, రణరంగములో బీభత్సము, పసవెత్తే దిక్పాలకులలో కరుణ భయానకములు, కృష్ణునిచే పనులుగొనే నారదుని పలుకులలో హాస్యము, పారిజాతమహిమాభివర్ణనలో అద్భుతము, అదితిస్తుతిలో శాంతము నిరూపించాము. నవరసభరితమైన నవనవోన్మేష పారిజాతం మా కావ్యం.

ఈ ప్రబంధంలో నేము సత్యపాత్రను అత్యంతమనోహరంగా చిత్రించాము. కనుకనే మేము సత్యకవులము. మా ప్రబంధం సత్యప్రబంధం. మా సత్యభామ సాధ్వీలలామ! మా సత్రాజితి అభిమానవతి! సౌందర్యవతి! సౌజన్యవతి! మహనీయ సౌభాగ్యవతి!

సౌందర్యవతియైన సాత్రాజితిని సందర్శిస్తారా? అదిగో! ఒక్కమాటు అటుచూడండి—

> [illegible]లోన గిరిప్రాంతమున జక్కగా దిద్ది తీ
> ర్చిన పూదేనియ [illegible]కాలువదరిని చెంగల్వపూపొన్పు నిం
> చిన చంద్రోపలవేదిపై సఖీగోష్ఠిన్ బోటియుం దాను స
> ప్పసజాతాయతనేత్ర [illegible] వాఁ[illegible] వర్తించుచున్.

ఒక అందాలపూతోట. ఆ తోటలో ఒక క్రీడాశైలం. ఆ గిరి ప్రక్కగా చక్కగా ప్రవహించే పూదేనెకాలువ. ఆ కాలువ ఒడ్డున చెంగల్వపువ్వుల

కప్పిన చంద్రకాంత శిలావేదిక. వేదికమీద ఒయ్యారంగా ఒరిగి కూర్చొంది తన నెచ్చెలితో ముచ్చటిస్తున్నది సత్యభామ. ఎంతబాగున్నది ఆ లలితలావణ్యసీమ!

ఇంతలో ఇంకో చెలికత్తె పరుగెత్తుకొని వచ్చింది. నారదుడు పారిజాత పుష్పం తేవటం-శ్రీకృష్ణునకు ఈయటం - ఆయన దాన్ని రుక్మిణీదేవికి సమర్పించటం - ఆమె ఆ పారిజాతాన్ని తన కొప్పులో అలంకరించుకొని కులకటం గుక్కతిప్పుకోకుండా వర్ణించి వర్ణించి చెప్పింది. ఇంకేముంది? ఆ మాటలు వినగానే సత్యకు బాగా కోపం వచ్చింది-

అన విని వ్రేటుపడ్డ యురగాంగనయుంబలె, నేయివోయ భ
గ్గన దరికొన్న భీషణహుతాశనకీలయనంగ లేచి హు
మ్మని కనుదోయి కెంపు తన చెక్కుల సంపమవ్రత్తభంగసం
జనితనవీనకాంతి వెదజల్లఁగ గద్గదకిన్నకంఠియై

కోపగృహం ప్రవేశించింది. మాసినచీర కట్టింది. భూషణాలు తీసివైచింది. అయినా ఆ చీకటిలో ఆమె "జలదాంతచంద్రరేఖాసదృశాంగి" ఐనది. అక్కడికి తయారైనాడు శ్రీకృష్ణుడు. బతిమాలాడు ప్రార్థించాడు. పాదాలమీద శిరస్సుపెట్టి ప్రణామంచేశాడు. అప్పుడు-

జలజాతాసనవాసవాది సురపూజాభాజనంబై తన
ర్చు లతాంతాయుధు కన్నతండ్రి శిర మచ్చోవామపాదంబునన్
దొలఁగం ద్రోసె లతాంగి; యట్లయగు నాథుల్ నేరముల్ సేయఁ బే
రలుకం జెందినయట్టి కాంత లుచితవ్యాపారముల్ నేర్తురే;

ఈమె లతాంగి. ఆయన లతాంతాయుధు కన్నతండ్రి. అందుకనే అంతమెత్తగా తన్నింది. వామపాదంతో లెండి! అంతగా దెబ్బతగిలి ఉండదు. "కోమలీ! నీపాదం నొచ్చిందేమో" అన్నాడు కుహనాగోపాలుడు. అప్పటి సాత్రాజితిని మేమిట్లా వర్ణించాము-

అనవిని మానినీతిలక మప్పుడు మేయువపోఁప నిక్కివీ
డిన కచపంక్తిఁ జల్త్రుఖుసుడిన్ పెదవోపుచుఁ బై చెఱుంగు గ్ర
న్ననఁ జనుదోయిఁ జేర్చుచు మొగంబున లేఁజెమరంకురింప జం
కెన నెఱిచూపు చూచి పలికెం జలితాధర పల్లవాగ్రయై.

ఈ పద్యంలో మా సత్యాదేవి సహజసౌందర్యం మీాకు సాక్షాత్క-
రించుతుంది. మంచి చిత్రకారుడుంటే వెంటనే బొమ్మ గీచుకుంటాడు.
గీచుకున్నారుకూడా చాలామంది.

మా సత్య ఒయ్యారంగా లేచి కృష్ణుని తియ్యతియ్యగా చీవాట్లుపెట్టింది-

"పెఱుంగనినే పటలకాపరి ధ్వజ మప్ప్రకర్పములో" అన్నది.

"బాలుబాలు సడికింపను; నింపనులేని మాయలుల్" అన్నది.

"కల్లలు నీవుపుట్టగా పుట్టినవి" అన్నది.

"మాయలు నీవు వెన్నతో పెట్టినవి" అన్నది.

పాపం! కృష్ణుడు నోరెత్తలేదు. ఒక్క-మాటుగా సత్యహృదయం
అభిమానంతో పొంగిపోయింది. ఆమె పెద్దగాఏడ్చింది. ఆకలకంఠి కంఠంలో
"బాలపల్లవగ్రాస కషాయకంఠ కలకంఠ వధూ క ల కా క లీ ధ్వ ని"
ప్రతిధ్వనించింది.

ఈసునఁబుట్టి దెందమున హెచ్చిన శోకదవానలంబుచే
గాసిలి నేడ్చెఁ బ్రాణపతి కట్టెదుటన్ లలితాంగి పంకజ
శ్రీసఖమైన మోమువయిఁ జేలచెఱంగిడి బాలపల్లవ
గ్రాసకషాయ కంఠకలకంఠ వధూకలకాకలీధ్వనిన్.

అవును. మాసత్య ఏడ్చినా నవ్వినట్లే ఉంటుంది. కొంతమంది
కాన్వనాయికలుంటారు. వాళ్లు నవ్వినా - - నట్లే ఉంటుంది.
కుమానాగోపాలుడు సత్యను కౌగిలించుకున్నాడు. బుజ్జగించి
"ననుజక్కులు బాలు కన్నీరు తుడిచినాడు. "నెయ్యము తియ్యముందోఁప"
[illegible]న్నాడు-

ఓ లలితే ప్ర [illegible] ; యింతవంత నీ
[illegible]
[illegible]
[illegible]

సత్యాకృష్ణులు గరుత్మంతునెక్కి అధిష్ఠించి స్వర్గానికి వెళ్ళారు.
సమయంచూచి శ్రీకృష్ణుడు పారిజాత వృక్షాన్ని వేళ్లతో పెళ్లగించాడు.
వనపాలకులువచ్చి నిరోధించారు. అప్పుడు చూడాలి మాసత్యా స్వరూపం-

నా విని సత్యభామ వదనంబున వేసట వెంపరింప, నే
మే వచియింపఁబూను హృదయేశ్వరునిం గనుసంజ్ఞఁజూచ్చి, చన్
గ్రేవల జాఱుకొంగు సవరించుచు, వీడినకొప్పుఁ బిల్కఁబుం
జేవెడ దోఁపుచుం, బలికెఁ జెందొవచూపులు గ్రేళ్లుదాటఁగన్.

పైటచెఱగు సరిచేసికొని వీడినకొప్పు ముడివేసికొని "మీరుండండి నేను మాటాడుతాను" అని తన నాథుణ్ణి కనుసన్నతో ఆపి వీరసాత్రాజితి పలుకుతున్నది–

వినుఁడు సురేంద్రు వనపాలకులు! వృద్ధిఁ
బొదలిన యీ దివ్యభూరుహమును
కింద్రాణి యెవ్వతె? యింద్రుండు నెవ్వఁడు?
లోఢించియుండిరి గౌస్తుభము నెవ్వఁ
డధిపుఁడై ధరియించె నతఁడె చేకొనఁగాక
తెకతేర యిదియేమి యొకరిసొమ్మె!

సత్యలో ఎంత శృంగారమున్నదో అంతగా వీరంకూడా ఉన్నది. అందుకనే–

"పూనుకొని మేలుకీళ్లకు
లోనై వర్తించువారి లోక మెఱుఁగదో
ఆ నరకాసురదమనుఁడు
తానెఱుఁగఁడో"

అనుకున్నది అలనాడు సత్య. కనుకనే శ్రీకృష్ణుడు నరకుని సంహారించి రత్నకుండలములు అమరమాత అదితికి సమర్పించినప్పుడు ఆమె కృష్ణుని అనేకభంగుల స్తోత్రం చేస్తుంది. దండకములో "మాధవా! సత్యభామాధవా!" అని అందంగా సంబోధిస్తుంది.

ఇక పుణ్యకవ్రతంలో ఒక్క సన్నివేశం చెప్పి నా ప్రసంగం ముగిస్తాను. సత్య నారదోపదేశం ప్రకారం పుణ్యకవ్రతం చేస్తుంది. వ్రతదీక్షవహించింది. మంగళస్నానంచేసి పట్టుచీర కట్టుకొని అనర్ఘరత్నభూషణములు పెట్టుకొని సుముహూర్త సమయమున తన నాథుడైన జగన్నాథుని కల్పవృక్షంతో పాటు దేవమునికి దానంచేసింది. ధారపోస్తూ సత్య "తుభ్యమహం సంప్రదదేన మోనమ" అని శాస్త్రోక్తంగా మంత్రం పఠించింది. అయితే ఇందులో ఒక చమత్కారం ఉంది. ఏవస్తువునైనా దానంచేసేటప్పుడు "తుభ్యమహం సంప్రదదే నమమ" అని చెప్పాలి. అంటే "దీన్ని నీకు ఇస్తూ ఉన్నాను. ఇక ఇది నీదే. నాదికాదు." అని అర్థం.

చతురురాలైన సత్య "నమమ" (నాదికాదు) అని ఎట్లా అంటుంది? ఎప్పటికీ కృష్ణుణ్ణి ఎట్లా దానమిస్తుంది? అందుకనే "నమమ" అనకుండా "నమోనమ" అన్నది. అందులోనే ఉంది. సత్య బుద్ధికౌశల్యమంతా.

చివరకు సత్య తనసొమ్ములు, తనయింటిలోని బంగారం, రత్నాలుఅన్నీ ఎత్తుకెత్తు తులదూచి యిచ్చి శ్రీకృష్ణుణ్ణి తిరిగి పుచ్చుకొన్నది. దేవతలు పుష్పవర్షం కురిపించారు. సత్య పారిజాతపుష్పాలు బంగారు పాత్రిలనిండా నింపి రుక్మిణి మొదలైన సపత్నులకు పదియారువేలమందికి వాయనములు ఇచ్చింది. ఎంత ఔదార్యవతి మా సాత్రాజితి!

ఈ విధంగా ప్రతిపదంలో మాసత్య స్వరూపం గోచరించేటట్లు మేము పారిజాత ప్రబంధం నిబంధించాము.

"ప్రతివర్ష వసంతోత్సవ
ఘటికాగత సుకవినికర సంధిత కావ్య
స్మృతిరోమాంచ విశంకిత
చతురాంతఃపుర వధూప్రసాదసరసిజ'' లైన

శ్రీకృష్ణరాయ మహీకాంతులకు తెలియనిదేమున్నది? ఈవిద్యానగరంలోని విద్వత్కవులు, రసజ్ఞులు మా కావ్యాన్ని ఎంతో అభిమానించారు, అభినందించారు. ఒక రమణీ రమణీయ రహస్యమైన సారస్వతలాస్యంగా సంభావించారు. రసనత్ప్రభువులకు ప్రత్యేకంగా చెప్పవలసినదేమున్నది?

విన్నారో! లేదో! ఒకవింత వార్త. కిందటి సంవత్సరం ఈ భువనవిజయ మహాసభాభవనంలో కృతిసమర్పణ సమయంలో మా పారిజాతాపహరణం విన్నప్పటినుంచి ఈపట్టణంలోని భామలంతా రాత్రిళ్లు శయనమందిరములలో సత్యభామ [illegible]న్నారట. వారి భర్తలు శ్రీకృష్ణులై వారిని బతిమాలుకుంటున్నారట. విశేషమేమంటే వారు తమ భార్యల పాదాల [illegible] తాకకుండా [illegible] [illegible]న్నారట.

[illegible]

మహామంత్రి:- రామభద్రకవీ! ఇప్పుడు మీ కవితాభ్యుదయాన్ని గురించి వివరించాలి.

రామభద్రకవి:- సమిద్ధరామానుజసిద్ధాంతమర్మముమ్మడి వరదాచార్య కటాక్ష వీక్షాపాత్రహృదయపద్మాధిష్ఠిత శ్రీరామభద్రుడనైన రామభద్రకవిని నేను. రామాభ్యుదయ మహాప్రబంధ నిర్మాణమునకు పూనుకొనుటలోని నా భావ చమత్కారము సహృదయ విదితమగు విషయమగుటవలన వేరుగ వివరింప నవసరములేదు. 'దాశరథీద్ధ కథా సుధా చమత్కృతి కృతీ!' ఇది. 'రామభద్ర! చెవికిండువిగొల్పు భవత్కవిత్వముల్!' అని ప్రశంసల నందుకొనిన కవిని నేను! సహృదయ హృదయ చమత్కార జనకమగు రచనయే కవిత్వమని నా మతము. శబ్దమునకు అర్థాంతరము విశేషముగ సూచనప్రాయముగనైన భాసించినచో, ఆ శబ్దమును సర్వతోముఖముగ నుపయోగించుకొననిదే నాకు మనస్సంతృప్తి కలుగదు. అక్షరగత, శబ్దగత, వాక్యగత సర్వసారమును సుష్టుగా, తుష్టిగా, పుష్టిగా నాస్వాదించి, అదేవిధముగ నాస్వాదించునని నా రామాభ్యుదయ ప్రబంధమును మన ఆంధ్ర సారస్వత సహృదయులకు అందించిన అమృత హృదయుడను నేనని చెప్పుకొనుట ఆత్మస్తుతి పరాయణతకు పరాకాష్ఠ అని కొందరు భావించినను భావింపవచ్చును. కాని! నా కావ్యము సమీక్ష చేసిన సహృదయులకు నా మాటలు సత్య నిరూపితములుగాక తప్పదు.

మహాకవి వాల్మీకి మహర్షి రచించిన 'శ్రీమద్రామాయణము' నాధారముగ కొన్ని మార్పులు కూర్పులు చేర్చుకొని, 'కల్ల, కొల్ల తెచ్చె' అనురీతిగా బహుకష్టముగా, సూక్ష్మంబుగా, మోక్షంబుగా, దాదాపుగ రెండువేల పద్యములతో ఎనిమిదాశ్వాసములుగ రచించిన ప్రబంధమిది.

ఇందు, మొదటి రెండాశ్వాసములందును, శ్రీరామజననమునకు పూర్వపీఠికయనదగు విషయములన్నియు ప్రస్తావింపబడినవి. ప్రధానమనదగు శ్రీరామ కథను తృతీయాశ్వాసమునుండి ప్రారంభించితిని. ప్రభువునకు నే విన్నవించినట్లు, నాకు చమత్కార జనకమగు రచనయందే మక్కువ. శ్లేషగత, లోకోక్త్యలంకారగత, వాక్యవక్రగత, వ్యంగ్యస్ఫూర్తి గత, శబ్దాలంకారగత చమత్కారములలో నేదేనొక విధమైన లక్షణములేని పద్యరచనము నా స్వభావ విరుద్ధ లక్షణము. నా

కావ్యమునందిట్టి రచనమే సహృదయులకు సన్ప్రీతి గోచరించును. ధారా శుద్ధికలిగిన పద్యము నాదొక్కటి.

ధారాశుద్ధిఁ బ్రసిద్ధిఁగాంచి ఘనశబ్దస్ఫూర్తి వర్తిల్లగా
దోరంబైన రసస్థితిన్ వరళ విద్యున్మాలికా లక్షణో
దారంబై కవిసేవ్యమౌ పనసమయూరారూఢిఁ గ్రాలించి, వ
స్తారంభంబు ప్రబంధమట్లయిన పద్యాక్రాంతమయ్యెన్ పసన్!

ఇది, నా కావ్యమందలి వర్షర్తు వర్ణనము. ఇందలి శ్లేషమూలమున నేను చెప్పిన ప్రబంధలక్షణము, ఇందలి ధారాశుద్ధియు సహృదయ విదిత మగు విషయమే గదా!

స్థాలీపులాకన్యాయము ననుసరించి, నా ప్రబంధమందలి చమత్కార విశేషములను సోదాహరణముగ క్వాచిత్కముగ వివరింతును. అనుమతింపుడు! అవధరింపుడు!

అయోధ్యానగర వారకాంతా వర్ణనము :-

పొలుపొందం బురి సింహ మధ్యలు-ధనుర్భ్రూ విభ్రమల్-మీన నే
త్రలు-కుంభస్తన పాళికల్-మకర చిత్రశ్రీల సద్గండ భా
గలునై మించిన వారకన్యలు త్రిలోకఖ్యాత సౌభాగ్య రా
శులు దానై యతులాకృతిన్ మెఱయుటల్ చోద్యంబుగాదే మహిన్!

అయోధ్యానగరమందలి వారవనితలు సింహము నడుమువంటి సన్నని నడుములుగలవారు. వంగినవిల్లువంటి కనుబొమలుగలవారు. కుంభస్తనులు. మకరరేఖలలంకరించుకొనిన అందమైన చెక్కిళ్ళుగలవారు. అట్టి వారకన్యలు మూడులోకములందును ప్రసిద్ధులైన అందముల ప్రోవులు. భూమియందు సౌభాగ్యరూపమున మెఱుగుట విచిత్రముగదా! ఇది నా పద్య తాత్పర్యము. ఇది, కవిసమయ సమ్మతమైన సౌందర్య వర్ణనము. ఇంతియేగాక ఇందు, సింహ, ధనుః, మీన, కుంభ, మకర, కన్యా, తులా శబ్ద సంయోజనము చేత నేను చేసిన ఒక చమత్కారముగలదు. అవధరింపుడు. ఇక్కడ నా మనస్సులో నేసిన విధమును వివరింతును. అచ్చటి వారవనితలు అందముల ప్రోవులు అని చెప్పదలచితిని. దానికి 'సౌభాగ్యరాసులు' అను శబ్దము నుపయోగించినది సౌభాగ్యరాసులు అను శ్లేషసంయోజనము చేత, అదృష్ట రాసులు అను అర్థాంతరముగూడ

తెళిక్కన మెరిసినది. అదృష్ట నిర్ణయ మొనరించునవి ద్వాదశశరాసులు. ఇక దానిపై ఊహసాగినది. శ్లేషాలంకారము నూతగొంటెని. ధారా శుద్ధికి భంగము రానీకుండగ, ఉభయతారకముగ, పద్యమల్లితిని.

అట్లే, ఆ పట్టణమందలి వీరభట వర్ణన మొనరింప నెంచితిని. భట శబ్ద యమకాలంకారసాహ్య మాత్రమున విట శబ్దముగూడ నేనున్నానని ముందునకు వచ్చినది. నా విషయముగూడ స్మరింపుమని బతిమాలినట్లుగ నాదిక్కు దీనముగ చూచినది. వాస్తవమునకు భట, విటులకు స్వరూప స్వభావములందు సామ్యమేమాత్రమును లేదని సర్వులెరిగిన విషయమే. పరదుఃఖ దుఃఖితాంతఃకరణుడనగు నేను మాత్రము కాదని ఎట్లు నిరాకరింపగలను? అపుడు, శ్లేషాలంకార మాధారముగ పొత్తుకుదిర్చి, వారిరువు రనేక పద్యనిబంధన మొనరించి, ఎట్లు చమత్కరించితినో ఆలోకింపుడు. ఆలకింపుడు!

> ఆకర్షింపుచు నారుల
> వా కుంచిత ధన్వులగుచు వసమ శర క్రీ
> డా కౌశలం బెలర్పగ
> ప్రాకటముగ వాటిమేటి భటులున్ విటులున్॥

ఇందు, ఆకర్షించుట, నారులు, ఆకుంచిత ధన్వులు, అసమ శరక్రీడా కౌశలము అనుశబ్ద సంయోజనమువలని శ్లేషమూలమున, భట, విటుల నెట్లొకే పద్యమున ధారాశుద్ధి భంగముగాకుండ, వారివారి వ్యక్తిత్వమునకు భంగము కలుగకుండ రసవత్తరముగ చమత్కరించితినో భావించి ఆనందింపుడు.

ఇదిగో మరియొక పద్యము. ఇది దశరథ మృగయావిహార వర్ణనము. నందలిది. దశరథుడు, వేటకై విపినమునకు వెడలినాడు. అల్పసత్వముల నిర్లక్ష్యమొనరించి, తాను నరపతియగుటవలన తనస్థాయికి భంగము కలుగకుండ మృగపతులనే వధించినాడు. ఈ విషయమును, శ్లేషాలంకార, ఉత్ప్రేక్షాలంకార గతిమైన చమత్కృతి ప్రదర్శించి, దశరథపాత్ర పోషణ మొనరించుచు, సహృదయ హృదయ రంజకముగ పద్యనిబంధన మెట్లొనరించితినో కనుడు !

పంచముఖ సంజ్ఞ పార్వతీ పతికిఁగాక
హరియను శుభాహ్వయంబు శ్రీ హరికిఁగాక
ఇట్టి తెలుఁగోరి మెకముల కేలయనుచుఁ
గసరి ఉగ్రములైన సింగములఁగెడపె !

పంచముఖుడనగా ఐదు ముఖములుగలవాడు. శివుడు. ముఖ పర్యాయ శబ్దము ఆస్యము. సింహమునకు పంచాస్యము అనగా భయంకరమైన ముఖముగలది అన్న పేరుగలదు. ఈ పేరు సింహమునకు తగదు. అట్లే హరి యనగా విష్ణువు. ఈ సింహము ఆ హరి శబ్దమునుగూడ తానే హరించినది. ఇదియు అనౌచిత్యదోషము. ధర్మవ్యతిక్రమము. సుక్షత్రియుడు ధర్మభంగము సహింపడు. అధర్మపరులను శిక్షించును. దశరథుడందులకే సింహముల వధించినాడు. సింహశబ్దము ప్రకృతి, సింగ శబ్దము వికృతి. ఆ సింహముల వికృతి నందినవి గనుకనే పద్యమందు సింహ శబ్దము నుపయోగింపక సింగ శబ్దము నుపయోగించితిని.

ఆ సందర్భమందలిదే మరియొక పద్యము చిత్తగింపుడు:-

ప్రమదమెలర్ప నుగ్ర మృగబాధ హరింపగ వేటమై నర
ణ్యమునసురా నపుండొదవె నక్కట! ధర్మము చాలుఁగుక్క బి
ట్టుమనుట యెంచి, పిల్లలు తటుక్కున దాయఁజేసెచి, సారమే
యముల మవల్పఁబంచె, మృగయాక్రియ మాని విభుండు, ఖిన్నుడై !

సంపన్నులగువారు సామాన్యముగ తమ ఇండ్లయందు, రక్షణమునకై భయంకరములైన కుక్కలను పెంచుకొనుచుందురు. బిచ్చగాడు వారి గృహములకు యాచనకై పోయినప్పుడు ముందుగా ఆ కుక్కలు వీరిపై బడి కరువనుంకించును. అపుడా యాచకుడు, 'స్వామీ! మీరు ధర్మము చేయకున్న మానె, ముందా కుక్కను నాపై బడకుండ కట్టివేయుడు!' అని గోలపెట్టుటయు సహజము. ఇది అందమైన లోకోక్తి. ఈ లోకోక్తినే శ్లేషాలంకారముఖమున, 'ధర్మము' అను పదమునుపయోగించి బహు చమత్కార మొనరించితిని.

మరియొక ఘట్టము. అయోధ్యాసగరమున దశరథు డొనరించిన పుత్రకామేష్టియాగ సందర్భమున జరిగిన బ్రాహ్మణ సంతర్పణ వర్ణన మందలి పద్యము.

'పాక విధానం చిత్రమే!'
'శాకరుచిం కింవదామి!' 'సమతా నాస్తి
స్తోక దధిఘృతానాం', 'నా
నా కల్పిత రసాయనానా' మనుచున్।

ఇందలి సంస్కృతోక్తి రసౌచిత్యమును, లోకోక్తి సౌందర్యమును, ధారా శుద్ధి వేరుగ వివరింపపని లేదు గదా!

హరిమధ్యయనుట పర మం
దర గామినులందు వర్ణనా మాత్రమగున్
బరమార్థము కౌసల్యాం
బరహాటికి విష్ణుగర్భయగుట జూడఁగఁ జేన్।

సౌందర్యవతులైన స్త్రీలను హరి మధ్యలుగా అనగా సింహము నడుము వంటి సన్నని నడుములుగలవారిగా వర్ణించుట కవి సామాన్య లక్షణము. ఇది సర్వస్త్రీ సామాన్య లక్షణము. కాని, కౌసల్యాదేవియందే హరిమధ్య యను శబ్దమునకు పరమార్థము (సర్వౌచిత్యము) సమకూడినది. ఏలన, ఆమె గర్భమునందు విష్ణువున్నాడుగనుక. ఇది యెంతో శ్లేషాలంకారగతిమెంప సరసోక్తి. ఇందు నేనుపయోగించిన పదసామాగ్ర శబ్ద పరమార్థములకు వ్యాఖ్యాలో కింపుడని సహృదయులకు మనవి. ఇట్టిదే మరియొక పద్యము. శ్రీరామ చంద్రుడు జన్మించినాడు. ఆతనిని ఊయెలయందుంచి దశరథ రాజపుర స్త్రీలు పలుకు మాటలు:-

పాలింపు మిజ్జగంబుల
జాలింపుగ(ద్రావి, చలము చాటింపకు। పా
పాలింటి వాడవై, రే
పాలింటికి వచ్చినప్పుడదరయుము మమ్మున్।

ఇందు, అనుప్రాసయుత సభంగశ్లేషోక్తి చమత్కృతిగల లోకజ్ఞత పొంగు పఱచితిని. నాయనా! బాజ్జనిందుగ పాలుత్రాగి, ఈ లోకము ల పాలింపుము! లోకమున నేపురుషుడుగాని వివాహితుడగు వఱకు నొక తీరు. వివాహమై భార్య కాపురమునకు వచ్చినపుడు వేరొకతీరగుట సహజము. ఇప్పుడున్న మంచితనమంత మంచితనము, భార్యామూలక ముగ నాతనిలో కనిపించుట అరుదు. భార్యమాట చెవికెక్కినట్లు మరి ఎవరిమాట ఎక్కదు. అందులకే రేపు, ఆలు ఇంటికివచ్చినప్పుడుగూడ మమ్ము నిర్లక్ష్యము నగింపక

సాకుము! అను విషయము చ మ త్కా ర ము గ సూచింపబడినదని ప్రత్యేకించి చెప్పుట అనవసరము.

అంతియేగాక, ఇందు మరియొక విశేషముగూడ ధ్వ ని ం ప చే సి తి ని. కేవల నారాయణునికన్న లక్ష్మీయుక్తుడైన శ్రీమన్నారాయణుడొకడే సర్వ ము క్తి ప్రదాతయగును. కావు నీవు లక్ష్మీయుక్తుడవై మమ్ము సంపూర్ణముగ ననుగ్రహింపుము! అను విషయమును ధ్వనితము.

శివధనుర్భంగ ఘట్టమందలి మరియొక పద్యము చిత్తగింపుడు:-

> చివ చివ దాని విల్లు రఘుశేఖరుఁడంత తగవల్చి పాతుగా
> ఘటనిడి, చూడలేని నృపపుత్త్రిల చర్మములెత్తు బాగుగన్
> గటనెన డీడ్చి, పాంశుపుననంచె, రజోగుణ దూరుదౌటచున్
> జవబలయుక్తి నెక్కిడియె సత్త్వమె చూపుచు శార్ఙ్గిగావునన్ ;

ఇందు, శ్రీరామచంద్రుడు ధనుస్సు నెక్కిడుట అను విషయమును, శ్లేషోత్ప్రేక్షార్థాంతర న్యాసాలంకార మూలమున శ్రీరాముని శ్రీమన్నారాయణతెను అలంకారధ్వనిగా చమత్కరించిన విషయము రసజ్ఞ వేద్యమేగదా !

వాక్య వక్రోక్తివలన గలుగు ధ్వని చమత్కారవంతమగు ఈ ఒక్క పద్యమును మాత్రము గమనింపుడు !

రావణుని సభలోని రాక్షస వీరులందరు, వానరులపై వారిధినివంచి సర్వ నాశన మొనరింతుమని ప్రగల్భములాడుచున్న సందర్భమున విభీషణుని మాటలుగా

> వారిధిఁ దాఁటి పంచిసిన ఫలి
> వారివాని తిరిగిపై చి చదివిన
> మిగిలివాఁడున్న మీ విగ్రహంబుల
> చిచ్చలారఁ జేయుఁ జలికికొనిన ;

ఇది ! నా కవితాభ్యుదయ విశిష్టత. ఇది కేవలము దిఙ్మాత్ర ప్రదర్శనము. మరియొకమాట ఒకటి వినుడు ! పూర్వకవుల ప్రభావము నాపైకొంత ప్రసరించినట్లే, ఈ నా రచనాశైలి వైశిష్ట్య ప్రభావమును, ముందురాబోవు కవుల కొందరిపైన ప్రసరించునని నా గాఢవిశ్వాసము. ముమ్ముందేనాడైన వసహృదయుడైన నా కావ్యమును సమగ్రముగ పరిశోధించి, నా ప్రబంధ

వైశిష్ట్యమును లోకమునకు అక్షరరూపమున అందచేయుననియు పూర్ణ విశ్వాసము. ఇది, అహంకార ప్రదర్శనముగగాక, ఆత్మ విశ్వాస సూచకముగ మాత్రమే భావింపవలెనని సహృదయ సారస్వతేయులకు సాంజలి బంధుడనై సవినయముగ ప్రార్థించుచు, ప్రస్తుతమునకు మీవద్ద సెలవు తీసికొనుచున్నాను.

మహామంత్రి:- ధూర్జటి కవీంద్రా! మీరు శ్రీ కాళహస్తి మాహాత్మ్యమునందలి నత్కీరాహంకారమును గురించి సవివరముగా మాకు తెలియజేయుగోరు చున్నాము.

ధూర్జటి. నేను అతులితమాధురీ మహిమకు అఖిలరసికలోకము హారతులెత్తిన స్తుతమతియైన ధూర్జటి కవీశ్వరుడను. అనుగ్రహబుద్ధితో శ్రీకృష్ణ రాయాస్థానాన్ని అలంకరిస్తున్నా శివైకతానుడనైన నేను శ్రీ కాళహస్తీశ్వరుని కళ్యాణాస్థాన కవిరాజును. నా మీద మనసుపడి ఆ పరమేశ్వరుడు మధుదిగ్ధ మహత్వానికి అజరామరమైన అమృత కావ్యాన్ని చెప్పించుకున్నారు. సాలీడి సన్నతంతుల సౌభాగ్యాన్ని సంతరించి, చక్కని కథాసౌధాన్ని నిర్మించి నేనా మహాప్రభుని కీర్తి ప్రతిష్ఠలకు విలాస భూమినిగా నా కావ్యాన్ని తీర్చి దిద్దుకున్నాను. లోచూసినవారికి నా కృతిరాజమొక శ్రీచక్రంగా గోచరిస్తుంది.

నా నత్కీరుడు ఒకవిశిష్టపాత్ర. పాండ్యరాజాస్థానమందలి శైవసవిద్వా సారమరాళ రత్నము. కవితాహంకారముగలవాడు. ఇతని అహంకారము గర్వము కాదు. విషయమందలి నిష్ణాతృత. కవితావిషయ సర్వస్వము నెఱిగినవాడగుటవల్ల ఎంతటివాని కావ్యమందైన తప్పు పట్టుటకు వెనుదీయని వాడు. కావ్యగత దోషములను సహింపలేకపోవుటయే ఇతని యిట్టి గుణానికి హేతువు. కాటకము వచ్చినప్పుడు ఇతను హారద్విజుడు భక్తికి పాండ్యరాజాస్థానమునకుగొని వచ్చిన శివుని కావ్యమున తప్పుపట్టినాడు "సింధురగమనాధమ్మిల్లబంధము సహజగంధము" అనుట తప్పుకదా! దోషస్పర్శను సహింపలేని నత్కీరుడంగీకరించునా? ఇది కవిసమయమా? శివుడు, అవమానితుడైన హారద్విజునిపై జాలిపడి వచ్చినప్పుడును, తొలుత

దైవముగ గోచరింపక పోవుటచే నత్కీరుడందు తప్పున్నదని గట్టిగఁ బల్కినాడు. త్రినయనుడు మూడవ కంటిని చూపినపుడు "తలచుట్టు వార కన్నులు గలిగిన తప్పు తప్పుకాదనవశమే" అని కవితాభిమానముతో పల్కినాడు. కాని యితడు సత్యము గ్రహించినపుడు– "అగజకున్నైనందగు నిల మగువలకుఁ దగను" అని అంగీకరించినాడు. శివుడాగ్రహించుటయో, అనుగ్రహించుటయో కుష్ఠువ్యాధిగ్రస్తుడవు కమ్మని శపించి, పిమ్మట నతని యార్తిని విని శాపాంతమును జెప్పినాడు. శివుని పద్యమందలి దోషము నత్కీరునకు ముక్తిమార్గముగ తోడ్పడినది. నత్కీరుడు నానా తీర్థయాత్ర లొనర్చి, బహుక్లేశములపాలై, తుదకు దక్షిణకైలాసమైన కాళహస్తినిచేరి మోక్షమొందినాడు. నత్కీరుడు కవి ధీ రు డు. సాహిత్యవిశారదుడు. కథాంతమున నితడు సాహిత్యానందముకంటె బ్రహ్మానందము ఘనమైనదని గ్రహించినాడు ప్రత్యగ్జ్యోతియైన శివరాజానితో–

"ఈ సంసారము దుఃఖా
వాసానందము, దీని వర్జింపంగా
నేసుఖము గలుగు, దయ న
న్నా సుఖమునఁ గూర్పవే! కృతార్థుఁడ నగుదున్"

అని ప్రార్థించి సాన్నిధ్యమును పొందినాడు. పాండ్యరాజాస్థాన కవియైన నత్కీరుడు "కుమార శైల తనయా జాంపత్య సంపన్ను"డైన కాళహస్తి పురదైవా స్థానమును జేరినాడు. సాహిత్యమునకు పరమప్రయోజనమిది కదా!

మహామంత్రి:– రామరాజ భూషణకవీ! మీ శ్లేషకవితా వైచిత్రిని వివరించి మమ్మానందింప జేయు గోరుచున్నాము.

రామరాజభూషణకవి:– విజయనగర పౌరరసిక శేఖరులారా!

నేఁడు సాహితీ సమరాంగణ సార్వభౌములగు శ్రీ శ్రీకృష్ణదేవరాయ మహాప్రభువులవారు తమసన్నిధానమున అష్టదిగ్గజ కవులతోఁ గొలువుదీర్చి నేను సాధించిన శ్లేషవైచిత్రిని గూర్చి మహామంత్రులగు అప్పాజీవారితో ముచ్చటింప వారు ఆజ్ఞాపించియున్నారు. సాహితీబంధువులగు తమకెల్లరకు మా యీ విషయమును మనవి చేసికొనుచున్నాను.

సంస్కృత వాఙ్మయమున శ్లేషను పెక్కుగు పెక్కువిధములుగా సాధించిరి. ఆలంకారికుల మతమున నూటయిరువది యలంకారములుగలవు. అందు శ్లేషాలంకార మొకటి. ఇది (1) ప్రకృతశ్లేష (2) అప్రకృత శ్లేష (3) ప్రకృతాఽప్రకృతశ్లేషలని మూడువిధములుగా విభజింపబడినది. నల, యాదవ, రాఘవ, పాండవీయాది చతురర్థక కావ్యముల లోని శేషణ, విశేష్యములు శ్లేషించి పై నాలుగర్థములు ప్రకృతోపయోగములై ప్రకృతశ్లేషయగుచున్నవి. ఇక అప్రకృతశ్లేషతో సంపూర్ణ కావ్యము లేవియు సంభవింపకపోయినను భ్రమర సందేశాదులు ఖండకావ్యములు స్వల్పపరిమాణ ప్రయోజనములుగలవి సంస్కృతాంధ్రములలోనుండు గుప్పతిప్పలుగానున్నవి. నీతిబోధయుగమున నీ శాఖ ప్రారంభమయి శృంగారయుగమున విస్తరిల్లినది. ఇది సర్వాత్మనా శ్లేషింప నవసరము లేక సూచనార్థ పర్యవసిత మాత్రమగును.

ఇక మూడవదియగు ప్రకృతాఽప్రకృతశ్లేష నానా హోత్తమమ్మై నదిగాఁ గన్పట్టుచున్నది. అలంకారరాజములగు వక్రోక్తి, సమాసోక్తి మొదలగునవి దీనియం దంతర్భాగములగుటకుఁ దగియున్నవి. వక్రోక్తిలో శ్లేషవక్రోక్తియను భేదముగలదు. ఈ మహామార్గము ననుసరించిన నన్నయాదులైన మహాకవులెల్లరు తమ కావ్యముల నెనెన ప్రయోగములు చూపించిరి. నాఁటికు దీనికి సంపూర్ణముగా జవము - జీవము గల్పించిన వారు లేరనవచ్చును. జాతిగత్వమునకు నానవాల్ప్రత్యక్షముగా నిరూపింపని స్వీకరణమందేకాక ఈ శ్లేషయందును నానైపుణ్యము ను వెలార్చి నిండు దనము ను జేకూర్చితినని సవినయముగా మనవి చేసికొనుచున్నాను.

శ్లేషకావ్యకర్తలు ముఖ్యముగా- 1. ఆంధ్రగీర్వాణశ్లేష 2. శబ్దశ్లేష 3. అర్థశ్లేష 4. గౌణవృత్తిశ్లేష 5. అర్థాన్వయశ్లేష 6. శబ్దాన్వయశ్లేష 7. ఉభయశ్లేషలని సప్తధా విభాగించిరి. ఈయేడు శ్లేషలు మాత్రమేకాక వీనికి భిన్నములగు పలుగిరముల శ్లేషలను నేను చూపించితిని. నానిధాన ముగా సరియు సంజలిబద్ధుండ నగుచున్నాను.

> స్వైరవిహారధీరలగు సారసలోచన లున్నచోటికిన్
> బోరసలాడిపాడి చొరఁబూనిన బోరసభంగివుండు నేఁ
> డేరక పూపుదీపియల చెంతనెనిల్చి లతాంగిరూపు ర
> మ్మారఁగఁ జూచిపచ్చిల నవాంబుజహాంబక ! వీటఁ దెల్పఁగన్. వ. - 2 ఆ. 54 ప.

ఇందు దాదాపు నేఁజూపింపఁదలఁచిన శ్లేషభేదములనెల్లఁ జూపించితిని. "స్వైరవిహారధీరలు" "సారసలోచనలు" అనునీరెండు పదములను ఒక్కొక్క యక్షరమును దీసివేసి చదివినను దుదినఱకు అర్థభంగము కలుగదు-

1. స్వైరవిహారధీరలు
2. రవిహార ధీరలు
3. విహారధీరలు
4. హారధీరలు
5. రధీరలు
6. ధీరలు.

1. సారసలోచనలు
2. రసలోచనలు
3. సలోచనలు
4. లోచనలు
5. చణలు.

స్వైరవిహారధీర, రవిహారధీర శబ్దముల రెంటింటియందు సారసలోచన శబ్దమొక్కటియే సమన్వయింప శక్తిసంపన్నమైయున్నది. ఇఁక విహారధీర- రసలోచన; హారధీర- సలోచన; రధీర-లోచన; ధీర-చణ శబ్దములు సాపేక్షములై యన్వయించుచున్నవి. లాతివారు చొరఁబూనిన రసభంగ మగుననిన- సారసలోచన శబ్దములో రసభంగమై సాలోచన లగుదురని నాయభిప్రాయము. లతాంగిరూపుచూచువారు పూఁదీవెల చెంతనుంట మేలని తలఁచితిని. కన్నారఁగ నసుట చే-కంటినిండ- లేదా-కన్నుమూఁత వడునట్లు అని అర్థద్వయ సంఘటన మొనర్చి యీ పద్యమున కీపదమును కన్నారుగా కన్నుగా వెలయించితిని. లతాంగిరూపు= గిరికాసౌందర్యమని చెప్పిన "అనిర్వర్ణ్యంపరకళత్రమ్" అను కాళిదాసు సూక్తిబుద్ధినిడుకొని రూపు=అవివాహితయగు కన్యకు మెడలోనుంచెడి యొక విధ మగు భూషణము. దీనినే సామాన్యజాతులవారు 'సమస్త చట్టు" అని బుఱుదోష నివారణమునకుంతురు. ఇది వడుగుజందెమునంటిది.

ముఖ్యముగా నాకావ్య నాయకుఁడగు వసురాజు సంబోధనమును మాత్రముదెల్పి నా యీ శైలివిడిని విరమించుకొందును. నవాంబుజహారంబక= నూతనమైన పద్మము లేబాణములుగాఁగలవాఁడు మన్మథుఁడు; క్రొంగ్రొత్త తామరలవంటి కన్నులుగలవాఁడు విష్ణువు; బడబాగ్నియే కన్నుగాఁ గలవాఁడు శివుడు; పద్మమే తల్లిగాఁగలవాఁడు

బ్రహ్మ – ఇట్టి నాలుగర్థముల సమన్వయమును కల్పించగువాడు మా

వసురాజు– ఈ పద్యమునందలి యర్థమును రసగ్రహణ పారీణులైన మీకు లవలేశము మాత్రమే తెల్పితినని– ఈ మాత్రపు నా తెలివిడిని మీరల ముట్టుగా మీరు గ్రహింప సమర్థులని పౌనఃపున్యముగా మనవి చేసికొనుచు సెలవు దీసికొనుచున్నాను.

మహామంత్రి:– మల్లన్నా ! రాజశేఖర చరిత్ర రచనలో నీవు ప్రకటించిన క్రొత్త సొగసులనుగూర్చి వివరింపవయ్యా !

మల్లన్న:– పూర్వకవుల రచనల మధించి నిగ్గునుదించి కుదించి రాజశేఖర చరిత్రమను మూడాశ్వాసముల గ్రంథమును రచించి ఆంధ్రీకరించితిని. మధురముగ్ధ మనోజ్ఞ మహతీవినాదములవంటి కలనాదములతో కవితావిపంచిని వీనుల విందుగ మీటితిని. అనుప్రాస రామణీయకము, మధురసంస్కృత సమాసకామనీయకము, అచ్చతెనుగు నుడి కారపుసొయగము ఈ మూడింటికి సహపాఠిగానున్న భావనాశిల్పము నాకృతిలో, పద్యాకృతిలో అడుగడుగునా కలవని నేను చెప్పుకొనగూడదుగాని పెద్దలొప్పుకొన్నారు. చెప్పదలచుకొన్న విషయాన్ని నీళ్ళు నమలకుండా కీళ్ళు సడలకుండా చెప్పగలనని రసికులంటున్నారు. రాజశేఖరుని వీరగుణశేఖరత్వాన్ని ఎంత అనవద్యంగా పోషించానో, కాంతిమతీశృంగార రసానన పరిష్వంగత్వాన్ని అంత హృద్యంగా భాషించానని విజ్ఞులంటున్నారు. నేనూ వింటున్నాను. మచ్చునకు కొన్ని చదివి వినిపిస్తాను

ఆదికవి నన్నయ్య– ప్రసిద్ధ పద్యము మీకు వినిపించి దానికి మిన్నగానున్న నా పద్యము వినిపిస్తాను.

శారద రాత్రులుజ్జ్వల లసత్తర తారక హారపంక్తులన్
చారుతరంబులయ్యె వికసన్నవ కైరవ గంధబంధురో
దార సమీర సౌరభ సుధాంశు వికీర్యమాణ క
ర్పూర పరాగ పాండురుచిపూరములంబర పూరితంబులై"

దానిని మించిన నా రచన:–

వారణవార కర్ణపుట వాతకిశోర విసారసార క
ర్పూర పరాగముల్ వెలయుడంబరవీధుల తారకాళము
స్ఫారమణీయ మంటప వితానవినిర్గత కాంతివాహినీ
పూరములోపలంగబడ దొల్చు వినిర్మల వాలుకాకృతిన్

తిక్కన ప్రసిద్ధమైన పద్యము:-

రక్కెస మాటలాడెదరు రాజును తమ్ములు వానిలో నవీ
వాక్కుటిలైనగావనక [illegible] యుండరంబె నే
లక్కట యిట్లు పడికొనన్నైనను దోయెదవో [illegible]
దెక్కడ భూమిలోన నగమిచ్చుట [illegible] దానవాంతకా!

తిక్కన పద్యమునకు మిక్కిలి దీటైన నా పద్యము-

రక్కెస మాటలేలనగరా తగువారలు నోటినొప్పగా
దక్కెనె యొద్ద సొమ్ములు పణంబుగ యింతయులంత నొందినన్
నిక్కము నీల్గుచుం బలుకనేర్చిన నీపిటముష్టి తీగపై
నిష్కళమంబు గోయుటకు నేటికి నేరకయుంటి చెప్పుమా!

పరిబంధ పరమేశ్వరుని రచనాక్రమము నతిక్రమించిన పద్యమిదిగో చూడుడు:-

కేశికాంచన సౌధవీధికల చక్కిందొట్లలో బెట్టినా
ప్రాలేయాచల కన్యకాధవ కృపాపారంగతా నిద్రపో
వే! లావణ్యపయోనిధీ! యనుచు నావిర్భూత మోదంబునన్
జోలల్పాడుదు రప్పురాంగనలు నా శుద్ధాంత కాంతామణుల్.

"ఆంధ్రకవితా పితామహుని పద్దెముల శుద్ధియైన పద్దెమిదిగో"

లతలప్పోటికిగోయి [illegible] ధూజానేక శాఖాశిఖా
న్వితమై [illegible] తటినీవేణీ కలాపాకృతిన్
సతతావర్తిత సత్తతంతుహృత శుష్కంధోహనీ రంధ్రని
ర్గత దూమోద్భటహృద్య గంధములు దిగ్భాగంబులన్ గ్రమ్మగన్.

ఇదిగో నేను వ్రాసిన ఈ క్రింది పద్యములవంటివి మున్నెవ్వరు వ్రాయలేదు. ఇప్పుడు వ్రాసినవారు లేరు. రాబోవువారు వ్రాయలేరని నా విశ్వాసము.

అరవిరిగాంచితో [illegible] లతాంగుల లేతనవ్వులన్
[illegible] పువ్వునిండుటచేసి చూపులన్
[illegible] బోయిచూచి యా
[illegible] గాపు [illegible] పర్తుచేయుచున్.

అనంచి కాపురమునన్న పూవులమ్మెడివారు తమ నవ్వులతో విచ్చీ విచ్చని పువ్వులమ్మెడివారు. ఆ నవ్వుల కారణముగ యువకులకు పూవులు

కొనువారికి- విచ్చనిపూలు విచ్చినట్లగుపించి, కొనిపోయి- ఇంటికి వెళ్ళిన వెనుక విచ్చనిపూలు తెచ్చుకొంటిమేయనియు పుష్పలావికలు మోసగించిరనియు తిరిగి వచ్చుచుండెడివారు - నవ్వులతో గలిపి పువ్వులమ్ముట గాదు, పువ్వులతో గలిపి నవ్వులమ్ముచున్నారని నా భావము. మాటి మాటికి అందగత్తెలను చూచుట విలాసపురుషులకు వినోదమేగదా! అందు వలన సారెసారెకు తిరిగి వచ్చుచుందురు యువకులు.
ఆనంచికాపుర వైశ్య శిఖామణుల వర్ణించిన నా తీరు తీయములు - వినుడు.

కాకరపండువంటి జిగిగల్గిన [illegible]లిపసింధి ప్రాంతికిన్
ప్రేకము ప్రవ్వపోసినను వేయియుగంబులు చెల్లువాన్యమున్
పోకను పుట్టెడమ్మినను పోనాక కల్పము పట్టుమాడ్కి పే
రేకటిదీర వైశ్యపతులింపుగ నుండగ నొప్పు నప్పురిన్.

భూమి యందు చందముల కాకరపండుతో పోల్చినకవిని నేనుదక్క నన్యులు లేరు. పోక చెక్కకు పుట్టెడు ధాన్యమిచ్చువారు నాటి వైశ్యులు- ముందెట్లుండగలరో!

శ్లేషకవిత్వమునకు మా రామరాజ భూషణుడే కాదు. మా నూర నార్యుడే కాదు. నేనును సమర్థుడనని చెప్పుటకు కథా గమనమునకు బలమిచ్చు సభంగ - అభంగ శ్లేషల నొనర్చినాను. ఇదిగో చూడుడు-

కని — కరము మెచ్చ నగరం
— గనికరమున - ద్రోచులేక కలహించెదనే
వని — లోనవలయు పూవిని
వనిలో — నిజగోపవహ్నికాహుతిచేయున్
లేమాపి — చిగురాకు - లే - మావిపై : యింక
లేమా - పిల్వంపింపలేవ నీవు.

ఈ రీతిగ నేను రచించిన హృద్యములగు పద్యముల గ్రహింపవలెనన్న నా రచనముల చదువవలెనని, చదివి తనియవలెనని, తనిసి మమ్ము తనుపవలెనని మిమ్ము అర్థించుచున్నాడను.

మహామంత్రి:- రామకృష్ణకవీ! మీ కవితాద్భుతపథము మిక్కిలి వినూతనము. అంతటి విశిష్టతను సోదాహరణముగా తెలిపి మమ్మానందింపచేయగోరుచున్నాను.

రామకృష్ణకవి:-

మ॥ ఉదయం బస్తనగంబు సేదువు
హిమవ్యూహంబునుం జుట్టిరా
విదితంబైన మహీన్ మహేంద్ర
కవితా విద్యాబల ప్రౌఢి నా
కెదురేరీ? సరసార్థ బోధఘటనా
హేలా పరిష్కార శా
రద నా రూపము, రామకృష్ణకవి
చంద్రాఖ్యుండనో భూ ॥

సీ॥ తగ సంస్కృతము తెనుంగుగఁ జేయఁదెనుఁగు సం
స్కృతముగఁ జేయంగఁ జతురమతివి

సాధారణంగా కవులు చెప్తే సంస్కృత పదభూయిష్ఠంగానో లేక తెనుఁగు నుడికారంతోనో కవిత్వం చెప్తారు. కాని, ప్రభూ! నా కవిత్వంలో అలా కాదు. సంస్కృతంలోఁ జెప్పవలసినదాన్ని తెనుఁగులో జెప్పి; తెనుఁగులోఁ జెప్పవలసినదాన్ని సంస్కృతంలో జెప్పి చమత్కారం పుట్టిస్తాను. దీనికో ఉదాహరణం:

ప్రారంభించిన వేదపాఠమునకున్
ప్రత్యూహమాసంబునో
మీరా తమ్ముఁడ! నన్నుఁజూడఁ జనుదె
న్నాళ్లనోయుండి, చ
క్షూరాజీవయుగంబు వాచెనినుఁ గన్గొంటిని
నీ రూపమున్
నీ రాకన్ మదిఁగోరుఁ జంద్రుపొడుపున్
నీరాకరంబుంబలెన్"

ఇందులో "కళ్ళు వాచాయి - ఎదురు చూడ లేక" అంటానికి "చక్షూరాజీవయుగంబు" అన్నాను. 'చక్షూ' అనే దీర్ఘంవల్ల దీర్ఘకాలంగా ఎదురు చూడటం ధ్వనిస్తుందికూడా.
'చంద్రోదయానికి' - అని సంస్కృతంలో అనవలసింది. చంద్రు 'పొడుపున్' అనటంలో తెనుఁగుదనం తెలుస్తునే ఉంది]

నలుదెఱంగుల నెన్నఁగల కావ్యధారల
ఘనుడ, నాలువునందు కరముమేటి
(ఆశు, మధుర, చిత్ర, విస్తరములను నవి నలుదెఱఁగులు)
నఖిల భూమిపాలకాస్థాన కమలాక
రోదయ తరుణ సూర్యోదయుండ
శైవ వైష్ణవ పురాణావళీ నానార్థ
రచనాపటిష్ఠైక రమ్యమతిని

తే॥ ఆంధ్ర భూమిసదాగ్రహారాభమైన
శ్రీ తెనాల్యగ్రహార నిక్షేత నగ్ర
శాఖికాకోకిలను నేను చతురమతిని
శిష్టగుణ సాంద్రః నే రామకృష్ణ కవిని॥

నేను వికట కవిగా లోకానికి సుప్రసిద్ధుడ్ని. కవులకు సామాన్యంగా ఒకే ప్రవృత్తి ఉంటుంది. వారు తమలోకప్రవృత్తినే కావ్యంలో కూడా నిరూపిస్తారు. నేనట్లాకాదు. లోక ప్రవృత్తిలో హాస్యం ప్రదర్శిస్తాను. సామాన్యులీ హాస్యానికే ఆనందించి 'వికటకవి' నని నవ్వుకొంటారు.

కావ్యసృష్టిలోనూ నేను 'వికటకవి' నే. ఇక్కడ 'వికటత్వం' ఆలంకారికమై అలౌకిక రచనా ప్రవృత్తికి సంబంధించింది.

"వికటాక్షర బంధత్వం
ఆర్యైః ఔదార్యమిష్యతే"

వికటాక్షర బంధబంధురమైన రచననే ఆలంకారికులు 'ఔదార్య'మన్నారు. పదాలలోని అక్షరాలు కదను త్రొక్కుతాయి. నర్తనం చేస్తాయి. "దివ్య భావపరీతం యచ్ఛృంగారాద్భుత యోజితం అనేక భావ సంయుక్తమ్ ఉదారత్వం ప్రకీర్తితమ్" అన్నారు.

నానార్థ విశేషోపేతమైన సూక్తులతో సుష్ఠుగా, అతివిచిత్రార్థములతో గూడిన రచనద్వారా క్షేత్రమహాత్మ్యాలను రచించి, వానియందు వినూత్నాకర్షణశక్తిని నిక్షేపం చేసాను. నిగమశర్మోపాఖ్యానంద్వారా 'సరసార్థబోధ' గావించాను. సుశీల కథలో అత్యద్భుతమైన 'ఘటన' సంఘటింప చేసాను. పుండరీకుని చరిత్ర, అయుతనియుతోపాఖ్యానాల మూలంగ 'హేలాపరిష్కారం' గావించాను. అందుకే నేను 'వికటకవి' నని సగర్వంగా చెప్పుకొంటాను:

“ లోకవృత్తియందు చేకూర్చి హాస్యంబు
వినుతికెక్కినాడ వికట కవిగ;
కాని వికటకవనె కావ్యప్రవృత్తిని
వికట వర్ణరాజి వృత్తిచేత॥

వికటమే సేర మెట్లు కవిత్వమొదవు ?
వికట భావ ప్రకటన కవిత్వమగునె ?
చతురవికటాక్షరాళి సంచలితశైలి
వికటకవినన్న సార్థకబిరుదమబ్బె ॥

నిగమ శర్మనిష్ఠ

నిగమ శర్మనిష్ఠాగరిష్ఠత లోకదృష్టి నాకర్షించడం నా అదృష్టంగా నే భావిస్తున్నాను. లోకంలో రసికతాజీవనం నీరసించి పోతున్నది. మహాప్రభూ! ఒక మహాకవి ‘ అంసద్వయమంటి ’ త్రోపుత్రోయించాడు- వలచివచ్చినదాన్ని వరింపజేయ లేకపోయాడు. ఇంకోమహాకవి ఆడదానిచేత తన్నించాడు. అప్పటినుండి పురుషులు భయపడి స్త్రీలకాళ్లవైపుకు పోవటం భయపడి, తలవైపే తారట్లాడుతున్నారట!!

మా నిగమశర్మ స్వేచ్ఛగా తార్తీయపురుషార్థపరుడైనాడు. అతని కామపారాయణత్వాన్ని శృంగారాభినివేశాన్ని ఈ రీతిగా విభజింపవచ్చు:

(i) వేశ్యాశృంగారం:–ఇందుకు ‘పొందుపట్ల అప్పులు పొడిచిపొడిచి’ సంపాదించిన ధనాన్ని వ్యయించాడు. ‘ అల్లసాని ’ వారు సానిగాథ రచించి, సానివాడలో అందరిచేత మొటికలు విరిపించుకొన్నారు. నిగమ శర్మను తీర్చిదిద్ది సానివాడలకు నూత్నకాంతి పరిసరింపచేసాను. మాశర్మ ఏవిధంగా భ్రష్టుడైనాడో పరిశీలించండి: రసికులే నిర్ణయించండి:

“ ఉష్ణాని హోమాగ్నులొనఁబొల్చుటగాని
వివాహజ్వరార్తితో వెచ్చనూర్చు
సంధ్యావంద్రాఘ్రాణాంజలి పట్టుటగాని
[illegible]
నాగమ [illegible] గాని
[illegible]
[illegible]
[illegible]

బుణ్యావిహ్వాంబు లనఘనంబున ఘటింప
సిగ్గుపడుఁగాని కరనఖ శిఖరలసిత
జాత నూత్నక్షతాంకముల్ సమ్మతింపు
నారజము మీరి యాదుర్విహార హారి॥

మాశర్మ ఏంచేస్తాడో చూడండి. ఎక్కడో ఒక్కచోట 'ఉష్మాన' ఊదుతున్నాడు, అంజలి ఘటిస్తున్నాడు. వివాదాలు తీరుస్తున్నాడు. తీర్థం పుచ్చుకొంటున్నాడు.

(ii) జానపద శృంగారం:— వేశ్యలు శర్మను వరించారు. జానపద కాంతకూడా తనంత తానే కామించింది. ఎటూ కాదంటాడు.

ఉ॥ తేలెడు కన్నుదోయి వడ
  దేఱెడు ముద్దుమొగంబు సారెఁగై
వ్రాలెడు గొప్ప కొప్పు వసి
  వాడెడు నవ్వుప కౌను కాఁకలం
దూలెడు లేఁతమేను నయి
  తొట్రిలు నమ్మగవారి వాలి దా
గా లముప ర్తసుందరసి
  యంగజ బాధితగాఁదలంచుచున్

మ॥ బళిరా! తేరకుఁదేర దక్కెనిటులీ
  బంగారు బొండంబుఁ జం
కలు దాటించుచుఁ గెంపుమోవి
  దొడుకంగా గుబ్బపాలిండ్లు చి
ట్టలమంగా ముఖగంధ పారణము
  సేయంగాఁ గటిసీమ ను
త్పల పత్రాళి ఘటింపగాఁదిప్పుడు
  మిత్రద్రోహి మోహాంధతన్॥

ఆగామిమం జాతర జరిగేటప్పుడా జానపద స్త్రీని లేవతీసుకుపోయినాడు మనశర్మ. త్వరలోనే ఆ 'కాపుంగొంజికుడు రాకుఁజో' కి 'పరలోకం' ప్రాపించింది.

(iii) ఆటవిక శృంగారం:— 'ఆ తరువాత శర్మ బిందుకడ గూహాశివ రాజాననం, తాపింఛచ్ఛదగుచ్ఛసచ్ఛవి నదాంధన్ బంధుర శ్రోణి వీణాపాణింధమవాణినొక్క స్ఫురకన్యంగూడి క్రీడింప' సాగాడు. ఈమె

సేతవ తానే చేబట్టాడు. ఆమెవల్ల పుత్రలాభంగూడా పొందాడు. కొంతకాలానికామె 'కుపితశమన చతుష్కరూర దుర్వార కీలాస్థపుటితమగు వహ్ని'లోపడి నశించింది. ఇంతకుముందు కన్నీరంటే ఏమిటో తెలీని నిగమశర్మ ఈ ప్రియా నిర్యాణానికి మూర్ఛ తేరుకోని రాళ్ళుకరిగేటట్లు విలపించాడు, ఈ రీతిగా—

చ॥ తనగృహమిల్లు వత్సపశు
        దార ధనాదులతోడ బ్రుగ్గగా
గని వెఱగంది కంది రసనాగ్రగంటల
        మింతలఁబోసినట్లు బో
రనఁగడుబాష్ప పూరములు
        గ్రమ్మగ నేడ్చుచు మూర్ఛపోయి య
ల్లనఁదెలివొందె నిందితకుల
        వ్యవహర్త మనోబలంబునన్॥

క॥ ఇలఁబడి కిలఁబడి పలుమఱు
తలదోర్చుచు వికృతమగు వదనమున లాలా
జలములు తీగెలు సాగఁగ
బలుకు సతండాలిగుఱిచి పరిచితరక్తిన్॥

ఉ॥ ఎల్లరు నెల్లచోఁ దనయులిచ్చి
        మృగాక్షులఁ గొంద్రుగాని యో
పల్లవపాణి! నేఁ బడసు
        పావనవంశయునిచ్చి కొంటి నీ
నల్లనిరూపు నిక్కమని
        నమ్మి ప్రియంబు; పదిగాక నేఁడు వి
డ్పల్లతిపాపకార్యనయ
        దూష్యమహాపాట యెఱుంగ నింతయున్॥

ఉ॥ సన్నపు నిట్టుబుల్ గలుగు
        పన్నులఁబట్టెడు కొంగువాలగా
గిన్నెర పీఠమోపి. శ్రుతి
        గీల్కొను పాటలు వక్కునొత్తి యు
ద్యన్నుతిని పర్విహాణములఁ
        వన్త్రములు పటుడు. నాలపించు నీ
తిన్నని వెర్గు నాదెప్పుడు
        చేసియలాడు వపుల్ దలంచెదన్॥

ఉ॥ ఓ కవజాతి నాతికి హహా!
మహాదేవుఁడు చిక్కెనంచునన్
రాకతుఁ బోకతున్ జన
పరంపర కెంపగు చూడ్కిఁ జూచి యం
బూకృత మాచరించుటను
బుద్ధిఁదలంకఁ గలంకముక్త చం
ద్రాకృతిఁ బొల్చు నీముఖము
నంచమృతస్థితిఁ గాంచిమించుటన్॥

ఉ॥ పుత్త్రులు లేరెయెవ్వరికి (సాంకల్పంవల్ల గల్గిన సంతానం చాలా గొప్పదంటారు)
భూమి మదస్వయ పర్థనుల్ భవ
త్పుత్త్రులవంటివారు మును
పుట్టరుగాక; తదాస్యకాంతి, త
ద్గాత్ర వివృద్ధి తద్భుజ బలోగ
స్ఫురణంబు తమూర్తిలక్ష్మి త
న్నేత్ర సరోజ వక్రరమ
తీయత చూపఁ దొక్కఁ జేయవే॥

ఈలా పరాకాష్ఠకెక్కింది నిగమశర్మ కామనిష్ఠ. ఈ దుఃఖంతో నిరాహారుడై చివరకు నృసింహస్వామి ఆలయంలో అసువులు కోల్పోయాడు.

ఉ॥ చేరువ చేసినై కమః
బచేళిమమై తనుగాయు పూర్వ సం
స్కార తపః ఫలంబున
భజద్వ్రజనావళి నాశకృన్నపృకం
శీరవదేవ నిత్యసద
నీకృత సంగమ తీర్థరాజ వా
ర్ధారలవాడి తత్పరమ
ధామ వతిన్ బిలువాయిఁ జూచుచున్"

ఇంతటి కామనిష్ఠాపరాయణుని అదృష్టం ఎలా పరిణమించిందో పరిశీలించండి!! ఇక్కడే, నా వికట కవితాపరిణమంకుండా గోచరిస్తుంది.

సీ॥ ఉత్తాల పటిమోగ్రపత్త్రాల పృంకాని
లాదాంత ఘర్మాంబువయ్యె మేను
ప్రిత్యగ్రముక్తాతపత్రీభవచ్ఛేష
వారి శాతపమయ్యెఁ బాడుమౌళి
సూత్రవతీశ ప్రోత్పత్ర దత్తావ
శాశాపురంబయ్యెఁ గటాక్షవిహృతి
భృగుభరద్వాజ ప్రిభృతి కృతస్వస్తి
వాగ్భర ముఖరములయ్యెఁ బార్శ్వతలము

తే॥ అరుణకిరణ సహస్రాళి మధ్యగంబు
నగు విమానంబుపైనెక్కి నిగమశర్మ
తీంద్ర పుండ్రేక్షు కోదండు తండ్రిఁబోలి
పరమ ధామంబునకుఁబోవు పథమునందు॥

వైష్ణవం స్వీకరించి, మోదకాలు సేవించు సేవించి అజీర్ణవ్యాధితో కృశించిపోతున్న అల్లసానివారివలె కానీ, నిరంతరోపవాసక్లేశాయాస ఖిన్నులైన ధూర్జటి కవులవలె కాక నాకవిత్వం పూర్తిగా వైష్ణవంవలె సారవంతమైంది.

"పూటు పులిహోరలో దధిగల్పినట్లు
చక్రపొంగలిఁజేరు నాజ్యంబు వగిది
మోదకములందు కలకండ ముక్కలట్లు
నా కవిత్వంబు నవ్యాతినవ్యమెపుడు."

మహామంత్రి:- సూరనకవీ ! మీ కళాపూర్ణోదయమునందలి సుగాత్రీశాలీనుల రమణీయ గాధామాధుర్యాన్ని మీరిప్పుడు మాకు చవిచూపించాలి.

పింగళిసూరన:- నా ప్రబంధము కళాపూర్ణోదయము. అష్టాశ్వాస సమన్వితము. రసవత్కథా సంభరితము. ఇందలి ప్రతికథ ప్రధానకథతో బలముగా అనుబంధితమై కళాపూర్ణసౌవర్ణశిఖరిపై మేలిమెఱుగులను ప్రసరిస్తుంటుంది.

ఇందలి సుగాత్రీ – శాలీనులకథ ఆకోవకు చెందినవానిలో తొలికిపూస. ఆడంబరాలంకారయుక్తమైన సౌందర్యమునకన్న – ప్రకృతిసిద్ధ లావణ్యము మిన్నయని భంగ్యంతరములో వ్యంగ్య మర్యాదతో వ్యక్తీకరించడం ఈ కథాభాగ వివరణలో పరమ లక్ష్యం.

ఒక పూజారి బ్రాహ్మణుని కుమార్తె – సుగాత్రి. తండ్రి దేశాంతరుడుకాగా, తల్లి శ్రద్ధవహించి కన్నకూతురిని కన్నులలోబెట్టి పెంచి శాలీనునకిచ్చి వివాహమొనర్చినది. శాలీనుడిల్లటపుటల్లుడైనాడు.

ఒకనాడు శోభనమొనర్చినారు. 'అలంకారకలిత'ను జేసి సుగాత్రిని భర్తకడకు చెలులంపినారు. అతడేమో! తద్విభూషణాదిమహిమ దలకి పట్టమదిని సంకోచించి మాటాడ కూరకొనినాడు.

తరుణి యుండియుండి విరిగిపోయె

రెండుమూడు రోజులునట్లే జరిగినవి. "పట్టెరా పోకలొనర్చె, వానిసతియు," సంగతిని పసికట్టి ప్రియవయస్యలిట్లనినారు.

పొలతి! ఆలుమగల పోరులేవియు
గలిగినట్టి చొప్పుగానరాదు,
మీ తెఱంగుచూడ మేల్మిలు వింతలు
లిట్టిపనుల నేమిచెప్పు?

కాంతుడు చితజ్ఞుడై నను
కాంతయు సిగ్గుపడవలెనుగాక, కటకటా!
కాంతుడు సిబ్బితికాడై
కాంతయు నట్లున్న నెట్లుకాపురమింక౯?

-ఊరక యుండెదగునె!

అతడేమియు ననడని ధైర్యము చెప్పిరి.

"మగవాడు భాగ్యవంతుడు
మగువకు నొప్పగునెయిట్లు మానపుబిగి గ
ట్టిగదాల్ప దనంతనయూడిగ
మటునిటు సేయవతని దెంచుమెకరగు౯"

"గారామున చోత్తోతన
రారమ్మనదనుచు మగిడిరానేటికి? గ
ర్వారంబులోడి దాగా
లిరాదో! యాకుమడిచి యీరాదో! చెలీ!
"పెంగలివిగాక నీవోయుంగన
భోగములపంటయామనియును నీ
బంగారుపంటి పాయుము
సంగతినే యకట రిత్తశయ్యను వాసగ౯"

ఆమె అంతావిన్నది.

అయినా! భర్తయనురాగం సిద్ధించడానికై సుగాత్రి - తనను తాను దిద్దుకోవడానికే యత్నించింది. చెలికత్తెల పరిబోధం ప్రకారం త్యాగపడ

లేదు. కాపురాన్ని కల్లోలాలపాలు చెయ్యలేదు. సంసారాన్ని పాడుచేసి కొని బజారుపాలు గావించుకొనలేదు. వాళ్ల తల్లి అంతా అర్థంచేసికొన్నది.

ఇట్టినిరర్థనెందుగన మేమనబోయిన నీవు మిక్కిలిన్
దిట్టవు. నాదు సంపదను దిక్కుగ నెంచుచున్ మొగమొల్క నీకికన్
బుట్టునె? యంటివే నితని పోడిమిగంటిమి; వట్టిగొడ్డు కా
కట్టిత డెంతయున్న నిసుగాలియు పెట్టుట వెళ్లగొట్టినన్!"

అని విసుక్కొంటూ పూలతోటపని పురమాయించింది అల్లుడికి- అతడా పురమాయింపును - శారదాపూజకుపకరించు కార్యముగా భావించి శిరసావహించాడు.

సమపిక మధుమదగరి మా
నమ చంచల చంచరీక సంచయ సంచా
ర మనోరమ సుమనోరమ
సమరగనాపూవుదోట నవిళము పెంచెన్.

ఆ ప్రయత్నం శాలీనుణ్ణి యేమీ కదలించలేకపోయింది. కసురుకొనక విసువుజూపక తోటను పెంచేపనిలో నిమగ్నుడయ్యాడు. నియమముగ పుష్పములుగోసి నేర్పుమీర బ్రహ్మాయిల్లాలికి సమర్పణము సేయుటయే మహాదృష్టమని ఎంచేవాడు. కాలంగడుస్తున్నది-
ఒకనాడు - కుంభవృష్టి పెనుతుఫానుతో గూడి ప్రారంభమైంది-

"మిగుల జగంబు బెగ్గడిలమించెదదుద్ధతవృష్టి యద్భుతం
బగుచు - ఘనాఘనౌఘ సముదగ్ర నిరర్గళ ఘర్ఘరార్భటీ
లగన ఘనోచ్చలజ్జల [illegible] జర్ఝ భవ
న్మగ [illegible] ఘణం ఘణాఘణ [illegible] భీషణంబుగన్"

ఇంటినిదగ్గరగల శాలీనుని ఇల్లాలు గడగడలాడిపోయింది. ప్రకృతి బాగా విజృంభించింది. వెంటనే మహాపతివ్రతయైన సుగాత్రి; భర్త క్షేమాన్ని కాంక్షించి యీ విధంగా సరస్వతిని ప్రార్థింప నారంభించింది-

"ఓ శారద! [illegible] ద
[illegible] శాలిని! [illegible] యాదిని పుత్రా
[illegible]
[illegible] వెయుగన్."

"శ్రీదేహంబున, పూర్వదేహములయందేనిన్ బ్రతఘ్నాన దా
నాది ప్రోద్భవ మేమిదేమిగలదా యాపుణ్యమేవర్ష పీ
డాదోషంబును మత్పతింబొరయకుండన్ మానుపున్ గాత నే
నాదుంగావు తపన్నిమిత్త పతిపాపాక్రాంతికిన్ పాత్రినై."

సుగాత్రి యోగ్యురాలైన యిల్లాలు. ఆమె విజ్ఞప్తిని విన్న శారద అనుగ్రహించింది. విచిత్రం - తోటచుట్టూ నక్షం క్షేకుండాపోయింది - అయినా మనసుపట్టలేక తోట్లవైపుకు పరిగెత్తి పోయింది సుగాత్రి. తోట చెక్కుచెదరలేదు. భర్తకెట్టి అపాయమును రాలేదు.

భర్త తోటపని విషయంలో కష్టపడుతుంటంగాచి సహించలేకపోయింది. సిగ్గువదలి భర్తకు సాయపడాలని తోటకు వెళ్ళి - తనసొమ్ములెల్ల మఱుగున నిడి పిరిచుట్టుచుట్టుకొని పతికి సాయపడింది; తోటకు పాదులుచేయడంలో-

ప్రకృతి సిద్ధమైన నైజసౌందర్యంతో, కళకళలాడే భార్యను జూచి మురిసి - నీవు తోటపనులకు తగనిదానవని భర్త మందలించి దాపునగల పూల పొదరింటికిజేర్చి - " మదన మహారాజ్యభోగ మహిమం దేల్చెన్."

తృప్తినందిన సుగాత్రి -, భర్తనెట్లో బ్రతిమాలి యింటికి వచ్చేసింది. ఈ నూతనానుభూతితో పులకరించిపోయిన సుగాత్రి భర్తనింటికి, ఆహ్వానించింది - ఆరాత్రి ఇంటివద్ద మరల - అలంకరించుకొని వచ్చిన భార్యను చూడగానే భర్త పలకలేదు. ఉలకలేదు. చాల సేపట్లేకయ్యకడనిల్చి - "కడు(దిమ్మటచే శ్రమమొందినారా గాబోలునుబోదునా! నిదురవోయెదరే! యని కప్పురంపు తాంబూలపు(దావి బుగ్గగానిముంచుకొనంజెవిదండ బల్కినన్ " - సమాధానములేదు.

"అకటా! నేమని దూరుదానమిముదాదా! నేసఱామఱ్మెం గొం
దికగా బదములొత్తరమ్మనుటగాదే! యొంటినే మోకదా!
వికటక్రీడకి నేగుదెమ్మనుటగాదే! కొంతనెయ్యంపు బూ
వికతో గమ్మలు విచ్చిచూచుటయగాదే! లేవయోక్కింతయున్"

చినగకు - ఏకోర్కతో వచ్చావనాన్నడు; - "లోకము వారలు పతికడకే కోర్కెని వత్తురన్నది."
" రాయైన కొంతమేల్ నారాయణ మీ మనసుకంటె " - అని అన్నది. అనేక విధాల ప్రార్థనచేసింది. మార్పులేదు -

"చిత్తము పేరెద త్తపయిఁజేర్చి మరల్పఁగ నేరరేము. ప్పు
రత్తరళాక్షిదెప్పుకొనుదాయక నావశమైనబంపు దే
రెత్తినపశ్యమున్ మరియుదేవరటం బలెసవ్వ ధూటికిన్
దొత్తగనటున్ పనుల్‌నలుపుదున్ నిజమాదెవ దైవసాక్షిగన్"

అయినా ఆమె వేషం ఆయనకు నచ్చలేదు. తొలినాటి రూపసైజ సౌందర్యం కనిపించలేదు. అందువలననే ఆయన మాట్లాడలేదు. మరునాడు మరల తోటకువెళ్లింది, నిరాడంబరమైయున్నపుడు భర్త అనురాగాన్ని చూరగొన్నది.

ఆ పరిస్థితిని గుర్తించి - తన్మతికినట్టి సొంపులేగాని భూషణాలింపుగాయి గ్రహించి నిత్యం ఆవిధంగానే వ్యవహరించ సాగింది.

తల్లి గుర్తించి - వారి అన్యోన్యతకు మురిసి - ఆనందించి - తిరిగి యింటివద్దనే యుండమని చెప్పదలచి -

పగటిరతి సుపుత్రోత్పత్తికి కారణభూతము కాజాలదని నిశ్చయించుకొని కూతురికి వివరించింది. అప్పుడు సుగాత్రి

"వరునకు నెద్దియింపది సువర్తనగాఁగదర ప్రియంబ స
చ్చరితముగాఁగనెన్నుదు - నిసర్గమునాకిది; మానరాద, యీ
శ్వపుచును వేదముఁ గొరుదు, సర్వము భర్తయపేదదాజ్ఞ ను
స్థిరమతఁజేయుదున్ విధినిషేధములెవ్వియునైకొనన్ మదిన్"

అన్నది. అట్లే చేసింది. సంసారాన్ని సరిదిద్దుకొన్నది. సహజసౌందర్య విజయానికి చక్కని సాక్ష్యంగా నిలిచింది. సుగాత్రీ శాలీనుల ప్రణయంలో ఈధర్మ సూక్ష్మాన్ని ఈ ఆదర్శాన్ని నేను నిర్వచించదలచాను.

మహామంత్రి:- మొల్లమాంబ! నీవు రామచరిత గానప్రశస్తిని గూర్చి మాకు తెలియజేయగాలి తల్లీ!

మొల్ల:- అఖిలాంధ్రభోజ, శ్రీకృష్ణదేవరాయ సార్వభౌమా, ఆంధ్రసాహిత్య పోషకులారా, నీవొనర్చు ఆంధ్రసాహిత్యసేవ, నిరుపమానము. ప్రస్తుతి పాత్రము! నీచే నిత్యము సమారాధింపబడుచు, అభినవ సరస్వతీ మూర్తులై, భువన విజయాస్థాన సభ నలంకరించిన ఈ యష్టదిగ్గజములు,

అఖండపండిత మండలాంతశ్చక్రవర్తులు, అసామాన్య ప్రతిభావంతులైన కవి సామ్రాట్టులు ! నేను శ్రీరామ పదకంజ యుగమును భక్తిమై సంస్మరించుకొనుటయే జీవితధ్యేయముగా భావించి జీవించు అబలను.

కలుషభారమున కృంగిపోయిన ధరణిమాతయొక్క విలాపమునాలించి, ధర్మోద్ధరణయొనర్చి ధారుణినుద్ధరించుటకుద్దేశింపబడినవి; పరమాత్ముని అవతారములు ! అందు శ్రీరామావతారము కుటుంబ విధులయందలి వక్రతను సవరించుటకును, స్త్రీ వ్యసనము సమాజమునకెంత ప్రమాద కారణమో తెల్పుటకును ఉద్దేశింపబడిన ఉత్తమావతారము ! కావుననే పరాశక్తి సీతాసాధ్విగా శ్రీరామునితో భువినవతరించినది.

సహనశీలయగు భూమాతకు పుత్రికగా జన్మించి, భూజాతగా పేరొందిన సీత, తన స్వార్థత్యాగబలమునను, ఆత్మాభిమానము కోల్పోని సహనశీల శక్తితోడను మదాంధుడగు రావణుని పరిమార్చు మహాకార్యమున ప్రేరకశక్తిగా శ్రీరామచంద్రునకు తోడ్పడినది.

అద్భుతమైన ఈ జానకీమహచ్చరిత్ర గాథయే పౌలస్త్యవధాకథనమైనది. కావుననే వేదవేద్యుడైన పరమపురుషుడు, దశరథాత్మజుడు కాగానే, వేదమే రామాయణముగా ప్రవర్తితమైనదని ఆదికవి శ్రీ వాల్మీకిమహర్షి వ్రాకుచ్చియున్నారు.

వేదము రామచరితమగుటకు శ్రీరాముడు బాధ్యతలెఱింగిన కుటుంబమున జన్మ స్వీకరించుటయు, కుటుంబ ప్రవృత్తికి మూలస్తంభమగు సాధ్వీమణిగా సీతామహాదేవి జన్మ స్వీకరించుటయు ప్రధానకారణములు !

ఇంత ప్రధానంతమైన చరిత్రకు కథానాయకురాలైన సీతాసాధ్వి యొక్క త్యాగ మహిమ ఎట్టిదో ఆంధ్రులందఱకు విశదపఱుపవలెనని నా రామాయణమున నెంతయో ప్రయత్నించితిని.

మిథిలానగరమున మైథిలీస్వయంవర మహోత్సవము జరుగుచున్నది. శివధనువును వంచుటకై వచ్చిన నానాదేశాగత రాజకుమారులను "విల్లా, యిది కొండాయని' తల్లడమంది తొలగిపోయిరి. వీరశేఖరుడైన శ్రీ రామచంద్రమూర్తి శివధనువును విఱచినాడు. అప్పుడు సీతమ్మ

వీరగంభీరలజ్జాసౌందర్యాభిమానములు ముప్పిరిగొన వరమాలతో సాక్షాత్కరించినది! పరమ శృంగార రసోద్రేకమూర్తియగు నా బాలికా శక్తి "ఇనవంశోద్భవుడైన రాఘవుడు,"ధనువు దునిమినంత,ధరణీశసూనులు, తలలువంచి సిగ్గుపడగ" సీత మేను వంచి మీాకనుల పొతగాంచినది - నా రామాయణమున ఆ జగజ్జనని యొక్క ఈ ఆత్మాభిమానగౌరవ ప్రవృత్తిని నేనేనాడును మొక్కవోనీయకుండ వర్ణించినాను.

తరువాత లంకేశ్వరుడా తల్లితో భాషింపవచ్చినప్పుడును ఆమె కడు చతురముగ భాషించి, యా కామాంధునావలకు పంపివైచినది. ఆ మూర్ఖుడు తన నాథుడైన శ్రీరామచంద్రుని శక్తిహీనునిగా వర్ణించుటయేకాక, తన పరాక్రమ స్ఫూర్తిని, తన గొప్పదనమును వేనోళ్ల చాటుకొనినాడు.

ఆ దుష్టుని అల్పత్వము, అజ్ఞానమును, ఆ మహాతల్లికి మిక్కిలి వెగటు బుట్టించుటయేకాక, ఆ దుర్భాషలామెకు దుస్సహములైనవి. ఆ దుష్టునితో మాట్లాడుటయే ఆమెకు అనుచితమనిపించినది. ఐనను వాని డంభాలాపములకు ప్రతివచనమీాయకున్నవాడు తన యాటోపాలాపములే సరియైనవని భ్రమించి యింకను మేరలు దప్పుటకు యత్నించువాడు. అందుచే నా మహాసాధ్వి లోకవిద్రావణుడైన రావణునకు కనువిప్పు గల్గుటకును గర్వభంగమగుటకు, ఉచితానుచిత వివేకము కల్గుటకు మాత్రమే తగినంతగా, అతిముక్తసరిగా ప్రత్యుత్తర మొసగినది.

పతిపై వముగా నెన్నుచు
మతిపలచుచుసుం..నట్టి మగవ..తెందున్
[illegible] ప్రతినగలయట్టి నీతో
ప్రతివచన..లా..[illegible] ..ముగలదే?

అనియు 'పరదారాపేక్షకులగు పురుషులకాయువు నశించు"ననియు, "తన సాహసంబు తానే పొగడుకొనుచుండు హీనగుణు"డనియు, చెప్పి రావణుని సంభాషణమంతయు ననవసరమని తేల్చివైచినది. తరువాత నేనే చాలా గొప్పబలశాలినని డంభములు పల్కిన వాని పరాక్రమాటోపము ఎంతమాత్రము సరియైనది కాదని తెల్పుటకై "సంగర రంగమందు నతి శౌర్యమునన్ రాఘవుతోడ నీవుపో రంగనునోపకిప్పుడు - - - దొంగలి

నన్ను తెచ్చితివి తుచ్ఛపుపల్కులు పల్కి భాషించియే నాని హీనసత్త్వమును బయటపెట్టినది. ఇక తరువాత తుదసారిగా శ్రీరామచంద్రుని మహాత్మ్యమును, బలవీర్య సంపదను గానము చేసి, యాతడు నేడో రేపో వచ్చి నీ పీచమడచి, నన్ను తీసికొనిపోవును సుమా! నీవు కూడా నీ ప్రగల్భములు కట్టిపెట్టుమని హెచ్చరించినది. ఈ విధముగా భగవత్సాంగత్యమైన, ధర్మోత్థాన రూపమైన పరమేశ్వరాజ్ఞా. [illegible] మాహాత్మ్యమైన. రావణవధకు సీతా మహాదేవి స్వార్థత్యాగ మొనర్చి తాను రావణునింట (బవాసమునకొప్పుకొనుటేకాక, ధర్మ సంరక్షకుడును, ధర్మ విగ్రహుడైన శ్రీరామచంద్రుని యవతార కార్యనిర్వహణమునకెంతేని తోడ్పడినది

అయినను అభిమాన ధనత్వము మాత్రము వీడలేదు. రావణ వధానంతరము శ్రీరాముడు "కులసతి చెఱగొనిపోయిన యలశాత్రవు గెలువనోపడను పలుకులకున్ గెలిచితిని, బగచంపితిని కనలి తానీయిచ్ఛ జనుము, నే నిన్నొల్లన్" అని యామెను తూలనాడినాడు. వెంటనే ఆమె ఎంతమాత్రమును నారసములవంటి యా పల్కులు వాడి సైపక "నా నాథ నాదు చిత్తము, మనంబును నీవయెఱిగియుండియున్ బాపములాడ నేమిటికి, పాపము నా యెడ లేదు, కానుపో సురలును తపనుడు సాక్షిగా చొచ్చెద. మెచ్చుండని సవాలుచేసి మాననీయ మహిళా మహితాత్మాభిమాన సౌభాగ్యగరిమను పరాకాష్ఠకు దెచ్చి, ధర్మ సంస్థాపనము సాధ్వీమతల్లుల స్వార్థత్యాగముచేతనే సాధింపబడును కాని, పురుషుల విక్రమాటోపముల చేత మాత్రమే కాదని నిరూపించినది.

ఇట్లు మేనువెంచి దర్శనమిచ్చిన సీతాసాధ్వి ఎచ్చటను మేనుపంచకయే సృష్టికార్యమున పరమాత్మునకు తోడ్పడి చక్కగా నిర్వహించినది. ధర్మ నిర్వహణకవసరమైనచో పరమసాధ్వియైన నా భార్యను విడుచుటకైన వెనుదీయననునంత ఉదారచరిత్రకల ఆది నారాయణుడు; శ్రీరామ చంద్రుడు!

ఆదిమదంపతులై, సతీపతి ధర్మములకు నిదర్శనభూతమైన త్యాగశీలము గడపిన ఈ దంపతుల చరిత్ర తెలుగువారికి తేటతెల్లముగా తెలియుటకై, తేనెసోకనోరు తీయనగు రీతి, కందువమాటలతో తెనుగున కావ్యముగా చెప్పి నేను ధన్యురాలనై, ఆంధ్రజాతిని ధన్యము సేయుటకు యత్నించితిని.

మహామంత్రి:- వైభవోపేతముగా కవిజనానందముగా సభ యింతవరకూ సాగింది. ఈ సంతోషసమయంలో మా ప్రభువువారికి అత్యంతప్రీతి పాత్రులు-విద్యానిధులు, విద్యాపోషకులు అయిన రాజబంధువులుగూడ ప్రసంగించాలని మా ఆకాంక్ష.

రాజబంధువు:- సాహితీసమరాంగణ సార్వభౌమా! అమాత్యశేఖరా! కవిపండితవరేణ్యులారా! రసికులు; సహృదయులు, రసజ్ఞులు-అయిన విజయనగర భువనవిజయ సదస్యులారా!

'సుకవితా యద్యస్తి రాజ్యేన కిం?' అనే సూక్తి అక్షరాక్షర సత్యం -

"శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణిః ।
కో వేత్తి కవితాసారం ఈశ్వరో వేత్తి వా న వా ।।"

ఆ మహోన్నతస్థాయి కవితాకళకు గలదు. ఆ ఉదాత్తతతోనే; యింతవరకు మనోజ్ఞశైలీ విలాసముగల ఈ సారస్వత సభ జరిగింది. అమందానందాన్ని కలిగించింది. ఈ మహాసభా కార్యక్రమానికి ప్రత్యేకించి నన్నాహ్వానించి, ఆదరించిన ప్రభువులవారికీ, మహామంత్రివారికీ, నా అభివందనములు.

రమణీయములైన శబ్దార్థములతో గూడిన కావ్యములు మోద ప్రమోదకరములు. ఇట్టి సభలు నిర్వహించుచున్న మా రాయలవారికీర్తి భారతదేశమున వ్యాపించి-సాటిలేని మన్ననలందగలదని మా విశ్వాసము.

మా మీదగల అభిమానముతో ప్రేమతో ప్రభువులవారికీ మాకును గల సంబంధమును పురస్కరించుకొని యీ విద్వత్సభలో కొలదికాలము ప్రసంగించెడి సదవకాశమును నాకు ప్రసాదించిన పూజ్య శ్రీ అప్పాజీ మహామాత్యుల వారికి కృతజ్ఞత తెల్పుకొనుచు సెలవుదీసికొనుచున్నాను. సెలవు.

మహామంత్రి:- ప్రభూ! ఇప్పుడు - సభ మీ పలుకులు వినాలని నిరీక్షిస్తున్నది.

శ్రీకృష్ణదేవరాయలు:- అప్పాజీ! మా మనస్సు నేడు నిండు మోదముతో పారవశ్యాన్ని పొందుచున్నది. ఈ మధుర సంక్రాంతి శుభసమయములో - విజయనగర సామ్రాజ్య చరిత్రకే గర్వకారణముగా భావితరముల వారిచే ప్రస్తుతించబడెడి - ఈ భువనవిజయసభ నిర్వహింపబడుట ముదావహము.

గౌరవనీయులు – అతిలోక ప్రతిభా సమన్వితులు – అయిన మన అష్టదిగ్గజ కవీంద్రులు మధుర మధురముగా – మనోజ్ఞముగా రసవత్తరముగా కావ్యగానము చేశారు. యుక్తియుక్తముగ సమస్యాపూరణములు గావించారు. మమ్మల్ని ఆనందడోలికలలో ముంచెత్తారు. అందరికీ మా హృదయ పూర్వకములైన అభినందనాలు.

మన భువనవిజయ సభాసక్షమున – వీరికందరికీ సకలవిధ రాజమర్యాదలతో సముచిత సత్కారాలు చేయింపవలసినదిగా కోరుచున్నాను.

ఇక మీరారు సన్మాన కార్యక్రమాన్ని ఆరంభింపవచ్చును.

మహామంత్రి:– ఇది భువనవిజయ సభ. ఇది కవితాభువన విజయసభ. రాయలవారి సూచనాను సారముగా నీ సభలు మేము జరుపునప్పుడు సారస్వతాదరము కలిగి రాయల రాజ్యమున, ఉద్యోగులు, అంతేవాసులు సారస్వతేయులు అందరూ, మరల మరల ఈ కవుల గ్రంథములను వ్యాసంగ మొనరించుచున్నారు. మా సంకల్పముకూడ అట్టిది. ఈ కవుల కావ్యములు సారస్వత ధర్మయుక్తితో భావించు వారలకందరకు, సాధారణ్య సంపాదనమున, అఖండ రసానుభూతిని సంపాదించు చున్నవి. దేశకాలవ్యక్తి పరిధుల నతిక్రమించిన రసాస్వాదరీతి సహృదయత్వమును సంధానించు చున్నది. ఇదియె కావ్యపరమార్థము. అది యీ భువనవిజయములోనున్నది.

(శ్రీ) రాయలవారు సంతుష్టులై ఈ కవులకందరకు సముచిత సత్కారములొనరింపవలెనని మాకు సూచనమిచ్చినారు. కార్యకర్తలు సావధానా: ! కోశాధ్యక్షులు వచ్చి – పుష్పఫల తాంబూలములను సదక్షిణముగా కవులకు సమర్పింపవలెనని మా సూచనము. అస్తు.

నతులు - నుతులు

ఈ కార్యక్రమములను వీక్షింప విచ్చేసి - అమందానంద కందళితాంతరంగులైన రసజ్ఞులగు పురజనులకు తదితరులకు మా ధన్యవాదములు. ఆంధ్ర కవితామతల్లికి సభక్తికముగా మేమొనర్చిన ఈపూజాకార్యక్రమములో సహకరించిన భావపురిరచయితల సంఘ సభ్యులకు - తదితర సారస్వతాభిలాషులకు కారంచేడు, చీరాల, పొన్నూరు, బాపట్ల లయందలి సాహిత్య సమారాధకులైన పలువురు జిజ్ఞాసువులకు వలసిన ద్రవ్యసహాయ మొనర్చిన దాతలకు మా కృతజ్ఞతాభివందనములు.

మా కోరిక మన్నించి తిమ్మరుసు అమాత్యులుగా భువనవిజయ సాహిత్య సామ్రాజ్యమునకు కర్ణధారిత్వము వహించిన ఆంధ్రగీర్వాణ భాషాకోవిదులు దర్శనాచార్యులు బహుముఖ ప్రజ్ఞామయులు అయిన బ్రహ్మశ్రీ జమ్ములమడక మాధవరామ శర్మగారికిని - సారస్వత యశోసంపన్నురాలు - ఆంధ్ర సరస్వతియని ఖ్యాతిగాంచిన శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మగారికిని - అపూర్వ కవితారసానుభూతి నందించిన - అష్టదిగ్గజ కవిశేఖరులకును - భువనవిజయ సభాధినాధుడుగ దివ్యశోభ వెలయించి శ్రీకృష్ణదేవరాయల పాత్రనిర్వహించిన చీరాల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. జగదీశ్వరరావు గారికిని రాజబంధువుగ రామణీయకత నందించిన పొన్నూరు భావనారాయణస్వామివారి సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. పి. యస్. కృష్ణభగవానుగారికిని మా కృతజ్ఞతాపూర్వకాభివందనములు.

సభాప్రారంభమున మనోహరముగ వైతాళిక గీతములనాలపించిన శ్రీ ఆర్. వి. సుబ్బారావు (ఆంధ్రాబ్యాంకి ఏజంటు) గారికి శ్రీ కె. వి. సత్యనారాయణాచార్యులు (హిందీ లెక్చరర్, బాపట్ల ఆర్ట్సు కళాశాల, బాపట్ల) గార్లకు మా నమస్కృతులు.

సహజసరస గంభీర వచోధోరణిలో కవిపరిచయ వాక్యములు పల్కిన - చీరాల కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ ప్రతాప వెంకట సుబ్రహ్మణ్యముగారికి మా కృతజ్ఞతలు.

రాజనర్తకులుగా నృత్యప్రదర్శన మిచ్చి ప్రేక్షకుల మన్ననలనందిన కుమారి గొడవర్తి సుధ; కుమారి పి. విమలకు - వరిష్ఠపుత్రులకు వారిగురువర్యులకు మా ఆశీస్సులు.

రసజ్ఞ వేద్యమై, మనోజ్ఞ కవితాసౌరభ్య సంవాసితమై, సర్వజనాహ్లాదకరమై, వాసికెక్కిన భువనవిజయ సభావేదికకు స్థానము కల్పించిన ఎ. బి. యం. ఉన్నత పాఠశాలాధికారులకు మా హృదయపూర్వక నమస్కారములు.

విశేష శ్రమకోర్చి - ద్విగుణీకృతోత్సాహముతో నిర్ణీతసమయమునకు ముందే భువనవిజయ సభాభవనమును సర్వాంగ సుందరముగ నిర్మించి - నాటి శ్రీకృష్ణదేవరాయల మణిమయాలంకృత దివ్యమందిరమును మరపించు భంగి విద్యుద్దీపములతో దేదీప్యమాన శోభల వెలయింపజేసిన మిత్రులు శ్రీ మల్లెల కోటేశ్వరరావు (ఈపూరిపాలెం గ్రామ మునసబు) గారికి శ్రీ రావిపాటి వెంకటేశ్వర్లుగారికి శ్రీ కోటేశ్వరరావు (భారతీ ప్రెస్, తెనాలి) గారికిని మా ప్రత్యేకాభివందనములు.

ఈ సాహిత్య కార్యక్రమముల నిర్వహణలో సంపూర్ణ సహకారము నందజేసిన- ఆహ్వాన సంఘాధ్యక్షులు-శ్రీ కంభంమెట్టు మధుసూదనరావు కార్యదర్శి - శ్రీ కోటంరాజు సత్యనారాయణశర్మ సంఘసభ్యులు - 'శ్రీరామ భక్త' శ్రీ చిలంకుర్తి శ్రీరాములునాయుడు శ్రీ మద్దాలి కృష్ణమూర్తి శ్రీ పి. ఎ. కొండలరావు శ్రీ ఐ. కోటేశ్వరగుప్త శ్రీ యు. రఘు రామయ్య శ్రీ కె. కృష్ణమూర్తిగార్లకు తదితర కళాభిమానులకు కృతజ్ఞతలు.

'భువనవిజయము' న 'సూరనకవి' పాత్ర నిర్వహించుటేగాక - 'కళాభారతి' సంచికకు రూపురేఖలుదిద్దుటలో సర్వతోముఖ సహకార మొసంగిన శ్రీమాన్ బృందావనం రంగాచార్యులుగారికి కృతజ్ఞతాపూర్వక ప్రణతులు. 'క ళా భా ర తి' ని - అందముగ ముద్రించి యిచ్చిన - శ్రీ లక్ష్మీప్రెస్ అధినేతలు శ్రీ గుంటుపల్లి వీరయ్యగారికి మా శుభాకాంక్షలు. మరెందరెందరో మహానుభావులు - అందరికి వందనములు.

ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతి

ఇట్లు

బాపట్ల
14-1-73

బుధజన విధేయుడు
ఊటుకూరు గోపాలరావు

Leading Poets Enact 'Bhuvana Vijayam'

FROM OUR CORRESPONDENT

CHIRALA.

It was a day of relaxation for the citizens of Bapatla as they could take a day off on Sunday from the day-to-day anti-mulki agitation to enjoy 'Bhuvana Vijayam' (Court of Sri Krishna Devaraya) arranged in the premises of the ABM Training School, Bapatla to Celebrate "Sankranthi". The programmes lasting almost a full day were successfully organised by Mr. V. Gopala Rao, Income-Tax Officer, assisted by Messrs. K. Madhusudanarao and K. Satyanarayana Sarma.

A poets forum was held in the morning with Mr. Tummala Seetharama Murthy presiding. The president as well as Mrs. U. Lakshmikanthamma and Mr. S. Bhagavanulu read their poems.

The Bhuvana Vijayamu was enacted in the evening. While Mr. P. Jagadeeswara Rao, Principal of VRS and YRN College, Chirala was excellent in his role as Sri Krishnadevarayalu. Jammulamadaka Madhavarama Sarma as Minister 'Thimmarasu', N. Guruprasadarao as 'Peddana', Jandhyala Papaiah Sastri as 'Timmana', Dr. Boddupalli Purushotham as 'Ramakrishna', Kondaveeti Venkatakavi as 'Rama Raja Bhushana' Vavilala Somayajulu as 'Dhurjati', B. Narayanarao as 'Mallana' Dhanakudaram Venkatacharyulu as 'Ramabhadrudu', Brindavanam Rangacharyulu as 'Suranna' and Smt. Utukuri Lakshmikanthamma as 'Molla' were excellent in their respective roles.

Besides answering the several problems posed to them the poets explained the significance of the works of eight poets that adorned the Royal Court. It was a rare treat to the literary lovers of Bapatla.

(With the Courtesy of The Hindu. Dt. 17-1-73)

'Bhuvana Vijayam'

Express News Service

BAPATLA, Jan. 16

"Bhuvana Vijayam", darbar of Srikrishnadevaraya, was held here on Sunday to mark the Sankranti.

Mr. P. Jagadeeswara Rao, Principal, Chirala College, played the role of Srikrishnadevaraya and Mr. Srikrishna Bhagavan, Principal, Sanskrit College, Nidubrole, the role of Rajabandhu.


Mr. J. Madhavaraya Sarma as Thimmarusu, Mr. N. Guruprasad, lecturer, J.K.C. College, Guntur. as Peddana. Mr. J. Papayya Sastry as Thimmanna, Dr. B. Purushottam of P.G. Centre, Guntur, as Ramakrishna Kavi, Kondaveeti Kavi as Ramaraja Bhushana. Mr. Vavilala Somayajulu, Lecturer Hindu College, Guntur, as Dhoorjati. Mr. B. Narayana Rao, Lecturer, Nidubrolu College, as Mallana, Mr. D. Venkatacharyulu as Ramabhadra Kavi, Mr. B. Rangacharyulu, as Soorana and Mrs. U. Lakshmikantamma as Molla praticipated in the darbar.

Mr. R. V. Subbarao, Agent of the Andhra Bank, acted as Vytalika.

Earlier, Mr. K. Madhusudhana Rao, President of the reception committee welcomed the gathering. The committee presented new clothes to the poets who took part in the darbar.

In the morning 'Kavi Sammelana' was held. Mr. T. Sitarama Murthy of Appikatla presided. About 20 poets from the town participated in the sammelan.

(From Indian Express. Dt. 16-1-73)



శ్లో॥ శ్రీ వేంకటాద్రి నిలయః కమలాకాముకః పుమాన్
అభంగుర విభూతిర్నః తరంగయతు మంగళమ్॥

